


PRAJA PRASHNA

# ప్రజాప్రశ్న

RNI : TELTEL/2021/80267

తెలుగు దినపత్రిక

సంపుటి: 5 సంచిక: 81, పేజీలు - 08

సోమవారం, ఆగష్టు 25, 2025 వెల: 5 రూ/.

హైదరాబాద్ | ప్రజల పక్షాన ప్రశ్నించే పత్రిక | HYDERABAD




## రాష్ట్రాలను మున్సిపాలిటీల స్థాయికి దిగజార్చుతున్నారు

**- రాజ్యాంగాన్ని కాపాడటమే నా బాధ్యత అన్న జస్టిస్ సుదర్శన్ రెడ్డి**



చెన్నై (ప్రశ్న న్యూస్) దేశంలో ప్రస్తుతం సమాఖ్య స్ఫూర్తికి తీవ్ర ముప్పు వాటిల్లుతోందని, రాష్ట్రాల అధికారాలను హరించి వాటిని కేవలం మున్సిపాలిటీల స్థాయికి తగ్గించే ప్రయత్నాలు జరుగుతున్నాయని ప్రతిపక్ష ఇండియా కూటమి ఉపరాష్ట్రపతి అభ్యర్థి, సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తి జస్టిస్ సుదర్శన్ రెడ్డి తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. ఉపరాష్ట్రపతిగా ఎన్నికైతే రాజ్యాంగాన్ని పరిరక్షించడమే తన ప్రథమ కర్తవ్యమని ఆయన స్పష్టం చేశారు. ఆదివారం చెన్నైలో జరిగిన ఓ సమావేశంలో ఆయన ప్రసంగిస్తూ ఈ కీలక వ్యాఖ్యలు చేశారు. ఈ సందర్భంగా జస్టిస్ సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ.. "దేశంలో అధికారాన్ని కేంద్రీకరించే ప్రయత్నాలు

2లో..

## అంతర్జాతీయ వేదికపై సత్తా చాటిన భారతీయ విస్కీలు

**- భారత స్పిరిట్స్ నాణ్యతకు ప్రపంచవ్యాప్తంగా ప్రశంసలు**



**న్యూఢిల్లీ (ప్రశ్న న్యూస్)** భారతీయ విస్కీ పరిశ్రమ అంతర్జాతీయ వేదికపై మరోసారి తన కీర్తి పతాకాన్ని ఎగురవేసింది. దేశీయంగా తయారైన రెండు సింగిల్ మాల్ట్ విస్కీలు అంతర్జాతీయంగా ప్రతిష్ఠాత్మకమైన పోటీలలో అగ్రస్థానంలో నిలిచి, భారత స్పిరిట్స్ నాణ్యతను ప్రపంచానికి చాటాయి. డివాన్స్ మోడరన్ బ్రూవరీస్‌కు చెందిన 'మన్షా', 'అడంబర' అనే విస్కీ బ్రాండ్లు 2025 సంవత్సరానికి గాను కీలక అవార్డులను కైవసం చేసుకున్నాయి. వివరాల్లోకి వెళితే, జర్మనీలో జరిగిన మైనింగర్స్ ఇంటర్నేషనల్ స్పిరిట్స్ అవార్డ్ (ఐఎస్డబ్ల్యూ) 2025 పోటీలో 'మన్షా' సింగిల్ మాల్ట్ విస్కీ ఏకంగా

2లో..

# లోకల్ వార్



## - రేవంత్ కు ముందుంది అసలైన సవాల్
## - అధిగమించడం కష్టమేనా.?

**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** తెలంగాణ కాంగ్రెస్ కు స్థానిక సంస్థల ఎన్నికలు సవాల్ గా మారాయి. నిజానికి ఇరవై నెలల కాంగ్రెస్ పాలనకు ఈ ఎన్నికలు ఒక రెఫరెండంగా చూడాలి. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత సంక్షేమ పథకాలను అమలు చేస్తూ వస్తుంది. అయితే అవి ఏ మేరకు ప్రజల్లో సంతృప్తి నిచ్చాయన్నది ఈ ఎన్నికల్లో తేలనుంది. ఎందుకంటే గ్రామ స్థాయిలోనూ, పట్టణ, నగర స్థాయిలో జరిగే ఎన్నికలు కావడంతో పాటు పార్టీ గుర్తు ఉన్న మున్సిపల్, కార్పొరేషన్ ఎన్నికలు కూడా జరగనుండటంతో ఇది ఖచ్చితంగా కాంగ్రెస్ ఇరవై నెలల పరిపాలనకు రెఫరెండంగానే భావించాలి. ఎవరు అవునన్నా, కాదన్నా రాష్ట్ర వ్యాప్తంగా జరగనున్న ఈ ఎన్నికలు ప్రజల మూడ్ ను తెలియజేయనున్నాయి.

### రైతుల్లోనూ అసంతృప్తి..

అందులోనూ ప్రస్తుతం రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి పరిస్థితులు అనుకూలంగా లేవు. యూరియా కొరతతో రైతులు ఇబ్బందులు పడుతున్నారు. తెల్లవారు జాము నుంచి క్యూ లైన్ లో నించుని యూరియా బస్తాల కోసం ఎదురు చూపులు చూస్తున్నారు. ఎవరు అవునన్నా కాదన్నా యూరియా కొరత త్వరలో జరగబోయే ఎన్నికల్లో ప్రభావం చూపడం ఖాయంగా కనిపిస్తుంది. మరొకవైపు పాలన విషయంలోనూ ప్రజల్లో కొంత అసంతృప్తి ఉందన్నది వాస్తవం. కాంగ్రెస్ ప్రభుత్వం కావడంతో ఏ నిర్ణయం తీసుకోవాలన్నా ఢిల్లీవైపు చూడాల్సి వస్తుంది. అందుకే రేవంత్ రెడ్డి స్వేచ్ఛగా ఎలాంటి నిర్ణయాలు తీసుకోలేకపోతున్నారు. అదే సమయంలో సంక్షేమ పథకాలను కూడా అర్హులైన వారందరికీ అందచేయడంలో ప్రభుత్వ వైఫల్యాన్ని సొంత పార్టీ నేతలే బయటపెడుతున్నారు. రైతు భరోసా వంటి పథకాలు చేపట్టినా దానిపై యూరియా వచ్చి ఇబ్బంది పెట్టినట్లయింది.

### పట్టణ ప్రాంతంలో..

ఇది ఖచ్చితంగా కాంగ్రెస్ ప్రభుత్వానికి అననుకూల మైన కాలమేనని చెప్పాలి. పల్లె ప్రాంతాల్లో ఇలా ఉంటే హైదరాబాద్ వంటి నగరాల్లో హైడ్రా కూల్చి వేతలు రేవంత్ సర్కార్ పై కొంత మంది ప్రజల్లో అసంతృప్తి ఉంది. అదే సమయంలో మూసీ అభివృద్ధి పథకం కూడా హైదరాబాద్ దాని చుట్టు పక్కల ప్రాంతాల ప్రజల ఎఫెక్ట్ ఎక్కువగా ఉండే అవకాశముంది. ఇక బీసీ రిజర్వేషన్లను చట్టపరంగా అమలు చేయకుండా పార్టీ పరంగా చేసి ముందుకు వెళ్లాలని కాంగ్రెస్ ప్రభుత్వం భావిస్తుంది. కానీ బీసీలు ఎంత

2లో..

## 'ఓట్ల చోరీ' తరువాత
# అధికార చోరీ



**న్యూఢిల్లీ (ప్రశ్న న్యూస్)** ఓట్ల చోరీ తరువాత అధికారాన్ని చోరీ చేసే పనిలో బీజేపీ నిమగ్నమైందని కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే ఆరోపించారు. విపక్షాల ప్రభుత్వాలను 30 రోజుల్లో కూల్చి వేసేందుకే కేంద్రం 130వ రాజ్యాంగ సవరణ బిల్లును తీసుకొచ్చిందని అన్నారు. అరెస్టులను ఆయుధంగా ఉపయోగించి ప్రజాస్వామ్యాన్ని అస్థిరపరిచడమే లక్ష్యంగా బీజేపీ ఈ బిల్లు తీసుకువచ్చిందని ఆయన పేర్కొన్నారు. ఏదైనా కేసులో ప్రధానమంత్రి, ముఖ్యమంత్రులు, మంత్రులు అరెస్టు అయ్యి వరుసగా 30 రోజులపాటు జైలులో ఉంటే, వారు పదవి కోల్పోయేలా కేంద్ర ప్రభుత్వం ఇటీవల లోక్‌సభలో మూడు బిల్లులు ప్రవేశపెట్టింది. వాటిని ఉద్దేశించి ఖర్గే మాట్లాడుతూ, 'ఈ బిల్లులు పౌరులు ఎన్నుకున్న ప్రభుత్వాన్ని కూల్చివేయడానికి ఈడీ, సీబీఐ లాంటి సంస్థలకు అవకాశం కల్పిస్తాయి. ఇది ప్రజాస్వామ్యంపై బుల్డోజర్ నడపడం లాంటిది' అని పేర్కొన్నారు. హరియాణా, మధ్యప్రదేశ్‌లో నూతనంగా నియమితులైన డీసీసీ అధ్యక్షులకు ఢిల్లీలోని ఇందిరా భవన్‌లో శిక్షణ కార్యక్రమాలు నిర్వహించారు.

2లో..

## ఆవిష్కరణలకు
# కేంద్రంగా తెలంగాణ

**సీఎం రేవంత్ రెడ్డి ఆసక్తికర వ్యాఖ్యలు**



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** ఏ ఆవిష్కరణ అయినా దాని ప్రయోజనం, పనితీరు, రూపం అనే మూడు అంశాలపై ఆధారపడుతుందని తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. "దేవుడు గొప్ప డిజైనర్, ప్రకృతి ఉత్తమ గురువు. మనం మంచి విద్యార్థులమా కాదా అన్నదే అసలు ప్రశ్న" అని సీఎం అన్నారు. హైదరాబాద్‌లోని ఏఐజీ హాస్పిటల్స్ వేదికగా జరిగిన బయోడిజైన్ ఇన్నోవేషన్ సమ్మిట్ 2025 సదస్సులో సీఎం రేవంత్ రెడ్డి పాల్గొని ప్రసంగించారు. వైద్య ఉత్పత్తుల ఆవిష్కరణలపై జరుగుతున్న ఈ సదస్సులో మాట్లాడుతూ బయోడిజైన్ ప్రాధాన్యతను వివరించారు. లైఫ్ సైన్సెస్‌లోనూ, వైద్యంలోనూ ప్రకృతి నుంచి నేర్చుకోవడం వల్ల తప్పులు చేయకుండా ముందుకు సాగవచ్చని సూచించారు.

### లైఫ్ సైన్సెస్‌కు కేంద్రంగా తెలంగాణ

కృత్రిమ మేధస్సు

2లో..

## అంతరిక్షం నుంచి భారత్ చాలా అందంగా కనిపించింది

**గగన్ యాత్రల అభినందన సభలో శుభాన్షు శుక్లా**



న్యూఢిల్లీ (ప్రశ్న న్యూస్) అంతరిక్షంలోకి అడుగుపెట్టిన రెండవ భారతీయ వ్యోమగామిగా చరిత్ర సృష్టించిన గ్రూప్ కెప్టెన్ శుభాన్షు శుక్లా ఇటీవల తన యాత్రను విజయవంతంగా ముగించుకుని తిరిగి ఇండియాకు వచ్చారు. నాసాకు చెందిన

2లో..

# ఎరువుల బ్లాక్ మార్కెట్‌పై సీఎం సీరియస్

- ఎరువుల సరఫరా, ధరలపై చంద్రబాబు ఉన్నతస్థాయి సమీక్ష
- ధరలు పెంచే డీలర్లపై కఠిన చర్యలు తీసుకోవాలని అధికారులకు ఆదేశం
- బ్లాక్ మార్కెట్‌ను అరికట్టి, యూరియా పక్కదారి పట్టకుండా చూడాలని సూచన
- క్షేత్రస్థాయిలో విజిలెన్స్ తనిఖీలు ముమ్మరం చేయాలని స్పష్టం
- ప్రైవేటుకు కోటా తగ్గించి, మార్క్‌ఫెడ్ ద్వారా సరఫరా పెంచాలని నిర్ణయం



అమరావతి (ప్రశ్న న్యూస్) ప్రస్తుతం రెండు తెలుగు రాష్ట్రాలను వేధిస్తున్న ప్రధాన సమస్య యూరియా కొరత . తెలంగాణకు సంబంధించి ఈ సమస్య మరింత ఎక్కువగా ఉంది. ఇటీవలి కాలంలో వర్షాలు సమృద్ధిగా కురవటంతో యూరియాకు డిమాండ్ ఏర్పడింది. అయితే ధరలు మాత్రం పెరిగిపోయాయి. కొంతమంది వ్యాపారులు యూరియాను బ్లాక్ మార్కెట్‌కు తరలించి కృత్రిమ కొరతను సృష్టిస్తున్నారనే ఆరోపణలు వస్తున్నాయి. ఈ నేపథ్యంలో ఏపీ సీఎం నారా చంద్రబాబు నాయుడు కీలక ఆదేశాలు జారీ చేశారు. ఎరువులను బ్లాక్ మార్కెట్‌కు తరలించే వారిని గుర్తించి అలాంటి వారిపై కేసులు నమోదు చేయాలని అధికారులను ఆదేశించారు. రాష్ట్రంలో ఎరువుల లభ్యత, సరఫరా మీద చంద్రబాబు ఆదివారం సమీక్షా సమావేశం నిర్వహించారు. ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి. డీజీపీ. వ్యవసాయ శాఖ అధికారులు, విజిలెన్స్ శాఖ అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా వ్యవసాయేతర అవసరాలకు యూరియా తరలిపోకుండా చర్యలు తీసుకోవాలని అధికారులను

2లో..

## విశాఖలో జనసేన
# విస్తృతస్థాయి సమావేశాలు

**'సేనతో సేనాని' పేరుతో కార్యక్రమాలు**



**విశాఖపట్నం (ప్రశ్న న్యూస్)** జనసేన పార్టీ అధ్యక్షులు, రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఈ నెల 30వ తేదీన విశాఖపట్నంలో జనసేన కార్యకర్తల విస్తృత స్థాయి సమావేశాన్ని నిర్వహించనున్నారు. ఈ సందర్భంగా పార్టీకి చెందిన వేలాది మంది కార్యకర్తలు హాజరుకానున్నారని సమాచారం. ఈ సమావేశం ద్వారా పార్టీ బలోపేతం, భవిష్యత్ కార్యాచరణపై పవన్ కళ్యాణ్ దిశానిర్దేశం చేయనున్నారు. పార్టీ బలోపేతం కోసం పవన్ ఎలాంటి సూచనలు చేయనున్నారు, కూటమి ప్రభుత్వ ఏర్పాటులో తమ పాత్రపై చెబుతారా అన్నది ఆసక్తి పెంచుతోంది. రాష్ట్ర వ్యాప్తంగా పార్టీ కేడర్ బలోపేతం కోసం పవన్ యాక్షన్ ప్లాన్ ఏంటన్నది

2లో..

## సుప్రీంకోర్టు తీర్పుతో
# వారిలో భయం మొదలైంది

- పార్టీ మారిన ఎమ్మెల్యేలకు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సవాల్
- పదవులకు రాజీనామా చేసి ఉపఎన్నికల్లో గెలవాలని డిమాండ్
- 20 నెలల పాలనపై రేవంత్ రెడ్డి ప్రజాతీర్పు కోరాలని వ్యాఖ్య
- కాంగ్రెస్ ప్రభుత్వ అప్పులు, హైడ్రా ఆగడాలపై తీవ్ర విమర్శలు



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** బీఆర్ఎస్ పార్టీ నుంచి కాంగ్రెస్‌లో చేరిన ఎమ్మెల్యేలపై ఆ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారకరామారావు (కేటీఆర్) తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. వారికి నిజంగా దమ్ము,

2లో..

## సినీ పరిశ్రమలో వివాదాలు వద్దు

**ప్రభుత్వం నుంచి పూర్తి సహకారం ఉంటుందన్న సీఎం రేవంత్**



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** తెలుగు సినీ పరిశ్రమను అంతర్జాతీయ స్థాయిలో నిలబెట్టడమే తమ ప్రభుత్వ ధ్యేయమని, టాలీవుడ్ అభివృద్ధికి తన వంత సహకారం ఎప్పటికీ ఉంటుందని తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. సినీ కార్మికుల సమ్మె పరిష్కారానికి సహకరించిన రేవంత్ రెడ్డికి టాలీవుడ్ నిర్మాతలు, దర్శకులు ధన్యవాదాలు తెలిపారు. జూబ్లీహిల్స్ లోని నివాసంలో తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో పలువురు సినీ నిర్మాతలు, దర్శకులతో భేటీ అయ్యారు.

2లో..

## క్రికెట్‌కు వీడ్కోలు పలికిన పుజారా

2లో..

**- సోషల్ మీడియాలో వెల్లడి**



## గణేష్ మండపాలకు
# ఉచిత విద్యుత్

**నిర్వాహకులు తప్పక పాటించాల్సిన నిబంధనలు**



హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) తెలంగాణ ప్రభుత్వం ఎల్లప్పుడూ భక్తుల సౌకర్యం కోసం ముందుంటోంది. రాష్ట్ర వ్యాప్తంగా గణేశ్, దుర్గామాత మండపాలకు ఉచిత

2లో..

## రాష్ట్రాలను మున్సిపాలిటీల స్థాయికి దిగజార్చుతున్నారు

నానాటికీ పెరుగుతున్నాయి. ఇది రాజ్యాంగ మౌలిక స్వరూపానికి గొడ్డలిపెట్టు లాంటిది. జీఎస్టీ విధానంలో మార్పులు తీసుకురావడం, రాష్ట్రాల స్వయంప్రతిపత్తిని దెబ్బతీసేలా విధానాలు రూపొందించడం వంటి చర్యలు సమాఖ్య వ్యవస్థను తీవ్రంగా బలహీనపరుస్తున్నాయి. ఈ ప్రయత్నాలు ఇలాగే కొనసాగితే, రాష్ట్రాలు తమ ప్రాముఖ్యతను కోల్పోయి కేవలం మున్సిపాలిటీలుగా మిగిలిపోయే ప్రమాదం ఉంది" అని హెచ్చరించారు. దేశమంటే రాష్ట్రాల సమాహారం అనే విషయాన్ని అందరూ గుర్తించాలని జస్టిస్ రెడ్డి నొక్కి చెప్పారు. "భారతదేశ బలం భిన్నత్వంలో ఏకత్వంలోనే ఉంది. మన రాజ్యాంగం కూడా రాష్ట్రాల ఐక్యతకే పెద్దపీట వేసింది. ఈ ప్రాథమిక సూత్రాన్ని కాపాడుకున్నప్పుడే ప్రజాస్వామ్యం మనుగడ సాగిస్తుంది" అని ఆయన అభిప్రాయపడ్డారు. సమాఖ్య హక్కుల కోసం తమిళనాడు ముఖ్యమంత్రి స్టాలిన్ ఎన్నో సవాళ్లను ఎదుర్కొంటూ గట్టిగా పోరాడుతున్నారని ప్రశంసించారు. తన న్యాయవాద వృత్తిని గుర్తుచేసుకుంటూ, "గత 52 ఏళ్లుగా న్యాయమూర్తిగా నేను రాజ్యాంగాన్ని నిలబెట్టాను. ప్రజలు నాకు అవకాశం ఇస్తే, భవిష్యత్తులో కూడా రాజ్యాంగాన్ని కాపాడటానికి, దాని విలువలను పరిరక్షించడానికి కట్టుబడి ఉంటాను. నాపై నమ్మకం ఉంచిన ప్రజలను గానీ, రాజ్యాంగాన్ని గానీ నేను ఎప్పటికీ నిరాశపరచను" అని హామీ ఇచ్చారు. అంతకుముందు, పాలనలో తమిళనాడు దేశానికే ఆదర్శంగా నిలుస్తోందని ఆయన కొనియాడారు. "ఆరోగ్యం, విద్య, సామాజిక-ఆర్థిక అభివృద్ధి వంటి రంగాల్లో తమిళనాడు అద్భుతమైన దార్శనికతతో ముందుకు సాగుతోంది. మానవాభివృద్ధిలో ఈ రాష్ట్రం దేశంలోనే అగ్రగామిగా ఉంది," అని పేర్కొన్నారు. తన అభ్యర్థిత్వానికి మద్దతు తెలిపిన ముఖ్యమంత్రి స్టాలిన్‌తో పాటు ఇండియా కూటమిలోని ఇతర నేతలందరికీ ఆయన హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. తనపై వారు ఉంచిన నమ్మకానికి ధన్యవాదాలు తెలుపుకుంటున్నానని, రాజ్యాంగ పరిరక్షణకు తన జీవితాన్ని అంకితం చేస్తానని ఆయన పునరుద్ఘాటించారు.

## అంతర్జాతీయ వేదికపై సత్తా చాటిన భారతీయ విస్కీలు

"ఇంటర్నేషనల్ విస్కీ ఆఫ్ ది ఇయర్"గా ఎంపికైంది. దీంతో పాటు గ్రాండ్ గోల్డ్ అవార్డును కూడా గెలుచుకుని చరిత్ర సృష్టించింది. ఈ విస్కీ రుచిని ప్రముఖ విమర్శకుడు జిమ్ మర్రే ప్రశంసలతో ముంచెత్తారు. "ఇది మాల్ట్ ప్రియుల కల" అని అభివర్ణించిన ఆయన, "ప్రపంచంలో ఎక్కడా లేని విధంగా అత్యున్నత స్థాయి స్కాటిష్ మాల్ట్‌కు చాలా దగ్గరగా ఉంది" అని కితాబిచ్చారు.మరోవైపు, 'అడంబర' అనే మరో భారతీయ విస్కీ కూడా అమెరికాలోని లాస్ వెగాస్‌లో జరిగిన ఇంటర్నేషనల్ విస్కీ కాంపిటీషన్ (ఐడబ్ల్యూసీ) 2025లో తన సత్తా చాటింది. ఈ పోటీలో 'అడంబర' ఏకంగా రెండు అవార్డులను గెలుచుకుంది. "బెస్ట్ సింగిల్ మాల్ట్ ఇండియన్ విస్కీ" మరియు "బెస్ట్ ఇండియన్ విస్కీ" పురస్కారాలను ఇది దక్కించుకుంది. జమ్మూలోని హిమాలయ ప్రాంతంలో తయారైన ఈ విస్కీ తన స్మోకీ ఫ్లేవర్‌కు ప్రసిద్ధి చెందింది. ఈ విజయాలు కేవలం ఈ రెండు బ్రాండ్లకే పరిమితం కాలేదు. హిమ్మలెహ్ స్పిరిట్స్‌కు చెందిన 'బందర్‌ఫుల్' అనే మరో భారతీయ లిక్కర్ కూడా యూఎస్ఏ స్పిరిట్స్ రేటింగ్స్ 2025లో గోల్డ్ మెడల్ సాధించింది. ఈ పరిణామాలు భారతీయ స్పిరిట్స్ పరిశ్రమ ఎదుగుదలను, నాణ్యతను స్పష్టం చేస్తున్నాయి. ఒకప్పుడు స్కాట్లాండ్, జపాన్ వంటి దేశాల ఆధిపత్యం ఉన్న విస్కీ మార్కెట్‌లో ఇప్పుడు భారతీయ బ్రాండ్లు గట్టిపోటీ ఇస్తున్నాయని నిపుణులు విశ్లేషిస్తున్నారు. పెరుగుతున్న డిమాండ్, తయారీలో అంతర్జాతీయ ప్రమాణాలు భారత విస్కీకి ప్రపంచవ్యాప్తంగా ప్రత్యేక గుర్తింపును తెచ్చిపెడుతున్నాయి.

# లోకల్ వార్

మేరకు కాంగ్రెస్ కు అండగా నిలబడతారన్నది మాత్రం సందేహమే. ఇక అనేక నియోజకవర్గాల్లో కాంగ్రెస్ నేతల మధ్య వైరుధ్యాలు, గ్రూపులు కూడా ఈ ఎన్నికల ఫలితాలపై ప్రతిబింబించే అవకాశముంది. అందుకే రేవంత్ రెడ్డికి మాత్రం స్థానిక సంస్థల ఎన్నికలు అంత సులువు కాదన్నది వాస్తవం. మరి గెలిచి పరువు నిలబెట్టుకుంటారా.? ఓడి తమ పనితీరును ఇది అని చెప్పదలచుకున్నారా.? అన్నది త్వరలోనే తెలియనుంది.

# 'ఓట్ల చోరీ' తరువాత అధికార చోరీ

ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఖర్గే బీజేపీపై తీవ్ర విమర్శలు గుప్పించారు. ఓటు జాబితా ప్రత్యేక సవరణ (ఎస్ఐఆర్) ద్వారా ఓట్లను తొలగించే ప్రక్రియను బీజేపీ మున్ముందు కొనసాగిస్తుందని, వాటి పట్ల జిల్లా అధ్యక్షులు అప్రమత్తంగా ఉండాలని ఖర్గే సూచించారు. రాహుల్ గాంధీ చేపడుతున్న 'ఓటు అధికార్ యాత్ర' నుంచి ప్రజలను పక్కదోవ పట్టించేందుకు ప్రధాని మోదీ చొరబాటుదారుల అంశాన్ని లేవనెత్తారని మండిపడ్డారు. అవినీతి గురించి మాట్లాడుతున్న ప్రధాని అక్రమాలు చేసిన వారందరినీ పార్టీలో చేర్చుకొని మంత్రులు చేశారని ఖర్గే ఆరోపించారు.

### కాంగ్రెస్ను బలోపేతం చేయాలి

ఈ సందర్భంగా, సంస్థాగతంగా కాంగ్రెస్ను బలోపేతం చేయాలని ఖర్గే డీసీసీ అధ్యక్షులకు సూచించారు. బూత్, మండల్ కమిటీలను ఏర్పాటు చేయడంలో ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. ఈ ప్యానెల్లోని వ్యక్తులు పార్టీకి విధేయులుగా ఉండేలా, కాంగ్రెస్ సిద్ధాంతం నుంచి చలించకుండా చూసుకోవాలని ఖర్గే సూచించారు. ఎవరు ప్రలోభపెట్టినా, కాంగ్రెస్కు విధేయలుగా ఉండే వ్యక్తులు పార్టీకి అవసరం అని నొక్కి చెప్పారు. అంతేకాదు, 'జిల్లా అధ్యక్షులకు ప్రాధాన్యం ఇవ్వకుండా పార్టీని తిరిగి అధికారంలోకి తేలేమని నేను, రాహుల్ గాంధీ గ్రహించాము. అందుకే డీసీసీలకు ప్రాధాన్యం కల్పిస్తున్నాం' అని ఖర్గే తెలిపారు.

### ఓట్ల చోరీని 6నెలల తర్వాత గుర్తించాం

"కర్ణాటకలోని మహాదేవపురలో ఓట్ల చోరీ గురించి మాకు ఆరు నెలల పరిశోధన తర్వాత తెలిసింది. దీని గురించే రాహుల్ గాంధీ వివరణాత్మకంగా ప్రజెంటేషన్ ఇచ్చారు. ఇప్పుడు బిహార్లో బీజేపీ, ఈసీ కలిసి ఎస్ఐఆర్ అనే కొత్త ఎత్తుగడను వేశాయి. అయితే దీనికి సుప్రీంకోర్టులో ఎదురుదెబ్బ తగిలింది. పార్లమెంట్లో ఈ అంశంపై చర్చించాలని మేము కోరాం. కానీ ఓటు చోరీ చర్చ జరగకుండా బీజేపీ జాగ్రత్తపడింది.

ఇకపై ఎస్ఐఆర్ వంటి స్కీమ్లతో బీజేపీ మన ప్రజల ఓట్లను తొలగించే ప్రయత్నం చేస్తూనే ఉంటుంది. కనుక కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు దీనిపై చాలా అప్రమత్తంగా ఉండాలి. బీజేపీ వ్యక్తులు, బీఎల్ఓలు మన ప్రజల పేర్లను ఓటరు జాబితా నుంచి తొలగిస్తే, వెంటనే వారిని పట్టుకోవాలి. ఈ దేశంలో ప్రతి ఒక్కరికీ ఓటు హక్కు కాంగ్రెస్ ఇచ్చిన గిఫ్ట్ అని చెప్పాలి. ఎందుకంటే రాజీవ్ గాంధీ ఓటు హక్కు వయస్సును 21 ఏళ్ల నుంచి 18 ఏళ్లకు తగ్గించారు. దీని ద్వారా ప్రజాస్వామ్యంలో యువత పాల్గొనేలా చేశారు" అని మల్లికార్జున ఖర్గే చెప్పారు.

### ప్రతిపక్ష నేతలను తొలగించే కుట్ర

"మన దేశంలో ప్రతిపక్ష నేతలపై ఈడీ, సీబీఐలు 193 కేసులు పెట్టాయి. కానీ వాటిలో కేవలం రెండు కేసుల్లో మాత్రమే నిందితులు దోషులుగా తేలారు. సీబీఐ చాలా మంది ముఖ్యంత్రులు, మంత్రులను అరెస్ట్ చేసి నెల తరబడి జైలులో ఉంచింది. కానీ ఇప్పుడు తన వద్ద ఎలాంటి ఆధారాలు లేవని చెబుతోంది. ఒక వేళ కేంద్రం తెచ్చిన బిల్లులు పార్లమెంట్లో పాస్ అయితే, విపక్ష నేతలను అరెస్టులు అనే ఆయుధంతో బీజేపీ తొలగించే ప్రయత్నం చేస్తుంది" అని ఖర్గే ఆరోపించారు. కేంద్రం తెచ్చిన బిల్లుల ప్రకారం, కనీసం ఐదు సంవత్సరాల జైలు శిక్ష విధించదగిన నేరాలపై ప్రధానమంత్రి, కేంద్ర మంత్రులు, ముఖ్యమంత్రులు, మంత్రులు అరెస్ట్ అయితే, వారు వరుసగా 30 రోజులు కస్టడీలో ఉంటే, వారు 31వ రోజున తమ పదవులు కోల్పోతారు.

## ఎరువుల బ్లాక్ మార్కెట్‌పై
# సీఎం సీరియస్

చంద్రబాబు ఆదేశించారు. ఎరువుల లభ్యత, సరఫరాపై జిల్లాల వారీగా లెక్కలపై ఆరా తీశారు. అలాగే విజిలెన్స్ అధికారులు తనిఖీలు ముమ్మరంగా చేపట్టాలని చంద్రబాబు ఆదేశించారు. యూరియాతో పాటుగా ఎరువుల స్టాక్ చెకింగ్ చేపట్టాలని సూచించారు.

అలాగే ఎరువుల రేట్లు పెంచి అమ్మేవారిపై చర్యలు తీసుకోవాలని బ్లాక్ మార్కెట్‌కు తరలిస్తే కేసులు నమోదు చేయాలని ఆదేశించారు. మార్క్‌ఫెడ్ ద్వారా ఎరువుల సరఫరా ఎంతమేరకు జరుగుతోందనే వివరాలను ఆరా తీసిన సీఎం మార్క్‌ఫెడ్ ద్వారానే ఎక్కువగా సరఫరా జరిగేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రైవేటు డీలర్లకు ఎరువులు కేటాయింపు తగ్గించాలని యూరియా విషయంలో రాష్ట్రంలోని రైతులు ఇబ్బంది పడకుండా చూడాలని చంద్రబాబు అధికారులను ఆదేశించారు.మరోవైపు డీఏపీ, యూరియా ధరలు ఈ మధ్యకాలంలో భారీగా పెరిగాయి. బస్తా యూరియాను రూ.266 వరకూ అమ్మాల్సి ఉంటుంది. అయితే ఓపెన్ మార్కెట్లో మాత్రం రూ.350 నుంచి రూ.375 వరకూ విక్రయిస్తున్నారు. ఇక డీఏపీ విషయానికి వస్తే రూ.1350లుగా ఉండాల్సిన డీఏపీ రేటు రూ.1550కి పైగానే ఉంది. కొన్నిచోట్ల రైతులకు యూరియా, డీఏపీ అస్సలు దొరకని పరిస్థితి. ఈ నేపథ్యంలో ఎరువుల లభ్యత, వాటి సరఫరాపై సమీక్షించారు చంద్రబాబు. ఎరువులు పక్కదారి పట్టకుండా చర్యలు తీసుకోవాలని ఎవరైనా బ్లాక్ మార్కెట్‌కు తరలిస్తే కేసులు పెట్టాలని అధికారులను ఆదేశించారు.

## అంతరిక్షం నుంచి భారత్
# చాలా అందంగా కనిపించింది

ఆక్సియమ్-4 మిషన్‌లో భాగంగా అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రానికి వెళ్లిన ఆయన.. తన అసాధారణమైన అనుభవాలను తాజాగా భారత ప్రజలతో పంచుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంతరిక్షం నుంచి భారతదేశాన్ని చూసినప్పుడు 'నిజంగా చాలా అందంగా' కనిపించిందని చెప్పారు. ఢిల్లీలో జరిగిన 'గగన్ యాత్రల అభినందన సభ'లో పాల్గొన్న శుభాన్షు శుక్లా తన అంతరిక్ష ప్రయాణ అనుభవాలను వివరించారు. అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రం నుంచి భారత దేశాన్ని వీడియో తీశానని ఆ దృశ్యం తనకు ఎప్పటికీ గుర్తుండిపోతుందని అన్నారు. ముఖ్యంగా రాత్రిపూట హిందూ మహాసముద్రం మీదుగా వెళ్తున్నప్పుడు భారత దేశం ప్రత్యేకమైన ఆకారం, రాత్రిపూట వెలిగే నగరాల కాంతులు ఒక అద్భుతమైన దృశ్యాన్ని ఆవిష్కరించాయని తెలిపారు. ఆ దృశ్యం ఏ వ్యోమగామి అయినా చూడగలిగే అత్యంత అందమైన దృశ్యాలలో ఒకటిగా తాను భావిస్తున్నానని చెప్పారు.ఆయన తన ప్రసంగంలో గురుత్వాకర్షణ లేని అంతరిక్ష వాతావరణంలో జీవితం ఎలా ఉంటుందో వివరించారు. 'అంతరిక్షం నుంచి మన భూమిని చూడడం ఒక విలక్షణమైన అనుభూతినిస్తుంది. భూమిని తలక్రిందులుగా చూసినప్పుడు, ఆక్సిజన్ కారణంగా అది పచ్చని కాంతితో మెరిసిపోతూ కనిపించింది' అని ఆయన వివరించారు. ఈ ప్రెజెంటేషన్‌లో ఆయన బెంగళూరు, హైదరాబాద్ వంటి నగరాలు ఎలా స్పష్టంగా కనిపించాయో చిత్రాలతో సహా చూపించారు. అంతరిక్షంలో ప్రతిరోజూ 16 సార్లు సూర్యోదయాన్ని చూసే అవకాశం లభిస్తుందని ఆ దృశ్యం చూసి తాను ఎప్పుడూ అలసిపోలేదని తెలిపారు. శుభాన్షు శుక్లా అంతరిక్షయానం భారత దేశానికి అంతరిక్ష పరిశోధన రంగంలో ఒక మైలురాయిగా నిలిచింది. ఈ మిషన్‌లో ఆయన పైలట్‌గా కీలక పాత్ర పోషించారు. క్రూ డ్రాగన్ సిస్టమ్స్‌తో సమన్వయం చేసుకుంటూ భారతీయ పరిశోధకులు రూపొందించిన శాస్త్రీయ ప్రయోగాలను విజయవంతంగా నిర్వహించారు. ఈ ప్రయోగాలు గగన్‌యాన్ మిషన్ వంటి భవిష్యత్ అంతరిక్ష కార్యక్రమాలకు ఎంతో ఉపయోగపడతాయని ఇస్రో శాస్త్రవేత్తలు భావిస్తున్నారు.గ్రూప్ కెప్టెన్ శుభాన్షు శుక్లా తన యాత్రను 'మొత్తం దేశం యొక్క మిషన్'గా అభివర్ణించారు. భారతదేశ ప్రజల కలలు, ఆశలు తనతో పాటు అంతరిక్షంలోకి వెళ్లాయని ఆయన అన్నారు. ఈ ప్రయాణం యువతలో సైన్స్, టెక్నాలజీ పట్ల ఆసక్తిని పెంచుతుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. అంతరిక్ష రంగంలో భారతదేశం వేగంగా పురోగమిస్తున్న తరుణంలో శుభాన్షు శుక్లా వంటి వ్యోమగాముల అనుభవాలు దేశ భవిష్యత్ అంతరిక్ష ప్రయాణాలకు మార్గదర్శకంగా నిలుస్తాయని నిపుణులు చెబుతున్నారు.

# సినీ పరిశ్రమలో వివాదాలు వద్దు

ఈ సందర్భంగా రేవంత్ రెడ్డి మాట్లాడుతూ సినిమా పరిశ్రమ ప్రాధాన్యత, అభివృద్ధి కోసం ప్రభుత్వం తీసుకోబోయే చర్యలను వివరించారు.

### త్వరలోనే సినీ కార్మికులతో రేవంత్ భేటీ

సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ, "సినిమా పరిశ్రమలో పని వాతావరణం సానుకూలంగా ఉండాలి. త్వరలోనే సినిమా కార్మికులను కూడా పిలిచి మాట్లాడతాను. ప్రభుత్వం నుంచి పరిశ్రమకు పూర్తి సహకారం ఉంటుంది. కొత్తగా పరిశ్రమలోకి వచ్చే వారికి నైపుణ్యాలు పెంచే దిశగా చర్యలు తీసుకోవాలి. ఈ క్రమంలో నైపుణ్యాల అభివృద్ధి కోసం ప్రత్యేక కార్పస్ ఫండ్‌ను ఏర్పాటు చేయడం మంచిదని భావిస్తున్నాను" అని చెప్పారు. అంతేకాకుండా, స్కిల్ యూనివర్సిటీలో సినిమా పరిశ్రమ అవసరాలకు అనుగుణంగా ఏర్పాట్లు చేస్తామని తెలిపారు. తెలుగు సినిమా పరిశ్రమ ఇప్పటికే అంతర్జాతీయ స్థాయికి చేరిందని, తెలంగాణలో ఇది అత్యంత ముఖ్యమైన పరిశ్రమగా నిలిచిందని గుర్తు చేశారు. ఇటీవల కార్మికుల సమ్మె విరమణలో ప్రభుత్వం చొరవ చూపిందని, భవిష్యత్తులో నిర్మాతలు%-%కార్మికుల అంశంలో సంస్కరణలు తీసుకురావాల్సిన అవసరం ఉందని చెప్పారు.

### సినిమా పరిశ్రమకు మానిటరింగ్ అవసరం

సినిమా కార్మికుల పట్ల నిర్మాతలు మానవత్వంతో వ్యవహరించాలని, నిర్మాతలు, కార్మికులు, రాష్ట్ర ప్రభుత్వం కలిసి ఒక సమగ్ర విధానాన్ని రూపొందిస్తే పరిశ్రమకు మేలు జరుగుతుందని సీఎం అభిప్రాయపడ్డారు. "సినిమా పరిశ్రమకు మానిటరింగ్ అవసరం ఉంది. పరిశ్రమకు కావలసిన అంశాలను సమగ్రంగా లిఖించుకునే కొత్త పుస్తకాన్ని సిద్ధం చేద్దాం. ఎవ్వరైనా వ్యవస్థలను నియంత్రించడానికి ప్రయత్నిస్తే ప్రభుత్వం సహించదు. అందరూ చట్ట పరిధిలోనే పని చేయాలి. హైదరాబాద్‌లో అంతర్జాతీయ సినిమాల చిత్రీకరణలు జరుగుతున్నాయని, తెలుగు సినిమాల షూటింగ్ ఎక్కువగా తెలంగాణలోనే జరిగేలా చూడండి. అంతర్జాతీయ స్థాయిలో తెలుగు సినిమా పరిశ్రమను నిలబెట్టడమే తమ ధ్యేయం" అని రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. జూబ్లీ హిల్స్‌లోని నివాసంలో తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డిని తెలుగు సినిమా ప్రముఖులు కలిశారు. ఈ సమావేశానికి సీఎం సలహాదారు వేం నరేందర్ రెడ్డి, తెలంగాణ ఫిల్మ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ దిల్ రాజు హాజరయ్యారు. సీఎం రేవంత్ రెడ్డిని కలిసిన సినీ నిర్మాతలలో అల్లు అరవింద్, డి. సురేష్ బాబు, జెమిని కిరణ్, స్రవంతి రవికిశోర్, నవీన్ ఎర్నేని, వంశీ, బాపినీడు, డివివి దానయ్య, గోపి, చెరుకూరి సుధాకర్, సాహు, అభిషేక్ అగర్వాల్, విశ్వ ప్రసాద్, అనిల్ సుంకర, శరత్ మరార్, ఎస్వీ ప్రసాద్, ఎస్కేన్, రాధామోహన్, దాము తదితరులు పాల్గొన్నారు. దర్శకులలో త్రివిక్రమ్ శ్రీనివాస్, బోయపాటి శ్రీనివాస్, కొరటాల శివ, సందీప్ రెడ్డి వంగా, వంశీ పైడిపల్లి, అనిల్ రావిపూడి, వెంకీ కుడుముల ఉన్నారు.

# ఆవిష్కరణలకు కేంద్రంగా తెలంగాణ

బయోడిజైన్‌కు మంచి ఉదాహరణ అని, మానవుల మెదడును ఆధారంగా చేసుకొని కృత్రిమ మేధస్సును సృష్టించారని రేవంత్ రెడ్డి అన్నారు. తెలంగాణ అభివృద్ధి దిశగా ప్రభుత్వం చేపడుతున్న "తెలంగాణ రైజింగ్ 2047" ప్రస్థానాన్ని ఆయన ప్రస్తావించారు. 2034 నాటికి తెలంగాణను ఒక ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా, 2047 నాటికి మూడు ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా తీర్చిదిద్దడమే తమ లక్ష్యమని రేవంత్ రెడ్డి తెలిపారు. తెలంగాణ లైఫ్ సైన్సెస్‌కు కేంద్రంగా నిలుస్తుందని, ఈ ప్రయాణంలో మెడ్‌టెక్, వైద్య పరికరాలు కీలక పాత్ర పోషిస్తాయని చెప్పారు. హైదరాబాద్‌లో ఫార్మా, బయోటెక్, లైఫ్ సైన్సెస్, మెడ్‌టెక్ రంగాలు అత్యంత ప్రాధాన్యం కలవని సీఎం గుర్తు చేశారు. తయారీ రంగం నుంచి ఆవిష్కరణల కేంద్రంగా తెలంగాణను తీర్చిదిద్దుతున్నామని అన్నారు.సుల్తాన్‌పూర్‌లో 302 ఎకరాల్లో దేశంలోనే అతిపెద్ద మెడికల్ డివైసెస్ పార్క్‌ను ఏర్పాటు చేశామని సీఎం రేవంత్ రెడ్డి వివరించారు. పరిశోధన, పరీక్షలు, తయారీకి అవసరమైన అత్యాధునిక మౌలిక సదుపాయాలు అందిస్తున్నామని తెలిపారు. ఇప్పటికే 60కి పైగా దేశీయ, అంతర్జాతీయ కంపెనీలు ఇక్కడ కార్యకలాపాలు కొనసాగిస్తున్నాయని చెప్పారు. డయాగ్నస్టిక్ పరికరాలు, ఇమేజింగ్ టెక్నాలజీలు, ఇంప్లాంట్లు, శస్త్రచికిత్స పరికరాలు, డిజిటల్ హెల్త్ సొల్యూషన్స్‌లో పెట్టుబడులు వస్తున్నాయని పేర్కొన్నారు.

### మన దేశం కోసం మన మేధస్సు ఉపయోగించాలి

స్థానిక స్టార్టప్‌లు, ఎంఎస్ఎంఈలు గ్లోబల్ కంపెనీలతో కలిసి పనిచేస్తున్నాయని తెలంగాణ సీఎం వెల్లడించారు. ప్రజల ఆరోగ్య సమస్యల పరిష్కారం కోసం పరిశోధనలు చేస్తున్న డాక్టర్ నాగేశ్వర రెడ్డి, ఏఐజి హాస్పిటల్‌ను రేవంత్ రెడ్డి అభినందించారు. ఇంతకాలం మన మేధస్సు ఇతర దేశాల ప్రజల కోసం ఉపయోగించాం. ఇకపై మన ప్రజల మేలు కోసం ఉపయోగించాల్సిన సమయం వచ్చింది. ప్రభుత్వం నుంచి పూర్తి మద్దతు ఉంటుందని సీఎం హామీ ఇచ్చారు. డేటా గోప్యతను కాపాడుతూ, ప్రజల వైద్య సహాయం కోసం అవసరమైన డేటాను అందజేస్తామని తెలిపారు. స్కిల్ యూనివర్సిటీ, కార్పొరేషన్లు, విద్యాసంస్థలు, రీసెర్చ్ సెంటర్లతో అనుసంధానం చేస్తామన్నారు. ప్రపంచవ్యాప్తంగా పన్నులు, యుద్ధాలు, వాణిజ్య అడ్డంకులు వంటి అనిశ్చిత పరిస్థితులు కనిపిస్తున్నాయని, ఈ సమయంలో ఆవిష్కరణలకు తెలంగాణే సరైన వేదిక అని సీఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. మానవాళిని మరింత ఆరోగ్యంగా మార్చడానికి మనమందరం కృషి చేయాలని పిలుపునిచ్చారు.

## చిన్నారులకు మెరుగైన వైద్యం అందించాలి..

### అంగన్ వాడీ చిన్నారులకు ఎమ్మెల్యే సునీతా లక్ష్మారెడ్డి పరామర్శ



నర్సాపూర్: శివ్వంపేట మండలం రత్నాపూర్ గ్రామంలోని అంగన్వాడీ కేంద్రంలో అస్వస్థతకు గురైన చిన్నారులకు మెరుగైన వైద్యం అందించాలని నర్సాపూర్ ఎమ్మెల్యే సునీతా లక్ష్మారెడ్డి వైద్యులకు సూచించారు.శనివారం ఉదయం రత్నాపూర్‌లోని అంగన్వాడీ కేంద్రం పిల్లలు భోజనం చేసి మంచినీళ్లు తాగిన అనంతరం వాంతులు విరేచనాలతో తీవ్ర అస్వస్థతకు గురికావడంతో నర్సాపూర్ పట్టణంలోని ప్రభుత్వ ఏరియా దవాఖానాకు తరలించగా.. ఆదివారం ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి దవాఖానాను సందర్శించి చిన్నారులను పరామర్శించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి మాట్లాడుతూ.. చిన్నారులకు మెరుగైన వైద్యం అందించాలని వైద్యులకు సూచించారు. చిన్నారులు త్రాగే నీటిలో ఎలుక పడటం సిబ్బంది నిర్లక్ష్యాన్ని ఎత్తిచూపుతోందన్నారు. ఇప్పటికైనా చిన్నారుల ఆలానా పాలన పట్ల జాగ్రత్త వహించాలని సూచించారు. ఆమె వెంట బీఆర్ఎస్ శ్రేణులు మన్సూర్ , పబ్బ మహేష్ గుప్త , కల్లూరి హరికృష్ణ, చంద్రశేఖర్, శివకుమార్ తదితరులు ఉన్నారు.

## సుప్రీంకోర్టు తీర్పుతో వారిలో భయం మొదలైంది

ధైర్యం ఉంటే తక్షణమే తమ ఎమ్మెల్యే పదవులకు రాజీనామా చేసి, ఉప ఎన్నికలను ఎదుర్కొని గెలవాలని ఆయన సవాల్ విసిరారు. ఆదివారం శేరిలింగంపల్లి నియోజకవర్గంలో ఏర్పాటు చేసిన బీఆర్ఎస్ కార్యకర్తల విస్తృత స్థాయి సమావేశంలో ఆయన ప్రసంగించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తన 20 నెలల పాలనలో ప్రజలకు ఏం చేశారో చెప్పుకొని ఉప ఎన్నికలకు రావాలని, ప్రజాక్షేత్రంలోనే తేల్చుకుందామని కేటీఆర్ స్పష్టం చేశారు. పార్టీ ఫిరాయింపులపై సుప్రీంకోర్టు ఇటీవల ఇచ్చిన తీర్పుతో కాంగ్రెస్‌లో చేరిన ఎమ్మెల్యేలలో ఓటమి భయం మొదలైందని కేటీఆర్ అన్నారు. అందుకే వారు రాజీనామా చేసేందుకు వెనుకాడుతున్నారని ఎద్దేవా చేశారు. రాష్ట్రంలో కాంగ్రెస్ నాయకుల బ్లాక్‌మెయిల్ దందాల కోసమే 'హైడ్రా' వ్యవస్థ పనిచేస్తోందని, దాని ఆగడాల వల్ల ఒకప్పుడు దేశానికే తలమానికంగా ఉన్న హైదరాబాద్ రియల్ ఎస్టేట్ రంగం కుప్పకూలిపోయిందని ఆయన తీవ్ర ఆరోపణలు చేశారు. గతంలో బీఆర్ఎస్ ప్రభుత్వం పదేళ్లలో చేసిన అప్పు కంటే, రేవంత్ రెడ్డి కేవలం 20 నెలల కాలంలోనే ఎక్కువ అప్పులు చేశారని విమర్శించారు. అభివృద్ధి గురించి మాట్లాడే ధైర్యం రేవంత్ రెడ్డికి ఉందా అని కేటీఆర్ నిలదీశారు. గతంలో కేసీఆర్ పదేళ్ల పాలనలో తెలంగాణ అభివృద్ధి, సంక్షేమంలో పరుగులు పెట్టిందని కేటీఆర్ గుర్తుచేశారు. 2014లో గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో బీఆర్ఎస్‌కు కేవలం ఇద్దరు ఎమ్మెల్యేలు మాత్రమే ఉన్నప్పటికీ, కేసీఆర్ నాయకత్వంలో ఆరు నెలల్లోనే విద్యుత్ సమస్యను శాశ్వతంగా పరిష్కరించామని తెలిపారు. దీంతో నగరంలో ఇన్వర్టర్లు, జనరేటర్ల అవసరమే లేకుండా పోయిందన్నారు. కులం, మతం, ప్రాంతం పేరుతో రాజకీయాలు చేయకుండా హైదరాబాద్‌ను అన్ని వర్గాల ప్రజలు అన్నదమ్ముల్లా కలిసి ఉండేలా అభివృద్ధి చేశామని చెప్పారు. హిందూ, ముస్లిం, క్రైస్తవ పండుగలకు సమ ప్రాధాన్యత ఇస్తూ మతసామరస్యాన్ని కాపాడామని అన్నారు. అందుకే 2023 ఎన్నికల్లో హైదరాబాద్ ప్రజలు కాంగ్రెస్‌కు ఒక్క సీటు కూడా ఇవ్వకుండా గులాబీ జెండాకే పట్టం కట్టారని ఆయన పేర్కొన్నారు. శేరిలింగంపల్లి ఎమ్మెల్యేతో సహా పార్టీ మారిన వారంతా ప్రజల కోసం కాదని, కేవలం తమ స్వార్థ ప్రయోజనాలు, ఆర్థిక లాభాల కోసమే కాంగ్రెస్‌లో చేరారని కేటీఆర్ ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వం నిజంగా ప్రజలకు మేలు చేసి ఉంటే, ఉప ఎన్నికల్లో పోటీ చేసి గెలిచి చూపించాలని ఆయన పునరుద్ఘాటించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కేవలం టైంపాస్ మాటలు చెబుతూ, కేసీఆర్‌పైన, తనపైన కేసులు పెడతామని పిచ్చిపిచ్చిగా మాట్లాడుతున్నారని విమర్శించారు. నాయకులు పార్టీని మోసం చేసి వెళ్లినా, బీఆర్ఎస్ కార్యకర్తలు మాత్రం గులాబీ జెండాను గుండెల్లో పెట్టుకొని కాపాడుకుంటున్నారని కేటీఆర్ ప్రశంసించారు. రాబోయే రోజుల్లో బీఆర్ఎస్ సత్తా ఏంటో చూపిస్తామని ఆయన ధీమా వ్యక్తం చేశారు.

## గణేష్ మండపాలకు
# ఉచిత విద్యుత్

విద్యుత్ అందించాలన్న నిర్ణయం ఈ క్రమంలో తీసుకుందే. అనుమతి పొందిన ప్రతి మండపానికి లైటింగ్, భక్తుల రాకపోకలకు అవసరమైన విద్యుత్ వినియోగం పూర్తిగా ఉచితంగా ఇవ్వబడనుంది. భాగ్యనగర్ గణేష్ ఉత్సవ సమితి చేసిన విజ్ఞప్తిని పరిగణలోకి తీసుకుని ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకోవడం విశేషం. ఆదేశాల ప్రకారం 2025 ఆగస్టు 27 నుంచి సెప్టెంబర్ 6 వరకు జరిగే గణేష్ నవరాత్రి ఉత్సవాలు (11 రోజులు), అలాగే సెప్టెంబర్ 24 నుంచి అక్టోబర్ 2 వరకు జరిగే దుర్గామాత నవరాత్రి వేడుకలు (9 రోజులు) పూర్తిగా ఉచిత విద్యుత్‌తో కొనసాగనున్నాయి. దీని కోసం అన్ని సూపరింటెండింగ్ ఇంజినీర్లు, అకౌంట్స్ అధికారులకు స్పష్టమైన సర్క్యులర్ జారీ చేశారు. అదనంగా మండపాల నిర్వాహకులు సంబంధిత రిజిస్ట్రేషన్ స్లిప్‌లు సమర్పించాల్సి ఉంటుంది. విద్యుత్ వినియోగానికి సంబంధించిన ఖర్చు లెక్కలు ప్రొఫార్మా-1, ప్రొఫార్మా-2 రూపాల్లో సమర్పించాలని సూచనలు జారీ చేశారు. అయితే విద్యుత్ వినియోగం పెరుగుతున్న నేపథ్యంలో భద్రతా జాగ్రత్తలు మరింత కీలకంగా మారాయి. ఇటీవల రాష్ట్రంలోని కొన్ని ప్రాంతాల్లో కరెంట్ షాక్ కారణంగా విషాద ఘటనలు చోటు చేసుకున్నాయి. మండపాల్లో వైర్లు, కనెక్షన్లు సరిగ్గా అమర్చకపోవడం, రక్షణ లేకుండా ప్లగ్ పాయింట్లు వదిలేయడం వల్ల ప్రమాదాలు జరుగుతున్నాయి. కాబట్టి నిర్వాహకులు కచ్చితంగా నాణ్యమైన వైర్లు, ఎర్తింగ్ సదుపాయాలు ఏర్పాటు చేసి ఫ్యూజ్ వ్యవస్థలు తప్పనిసరిగా వాడాలని అధికారులు సూచిస్తున్నారు. భక్తులు కూడా జాగ్రత్తగా ఉండి, తడి చేతులతో విద్యుత్ పరికరాలను తాకరాదని హెచ్చరికలు జారీ చేస్తున్నారు. ప్రభుత్వం పండుగలకే కాకుండా గృహ వినియోగదారులకూ సౌకర్యాలను కల్పిస్తోంది. ప్రత్యేకంగా చిన్న కుటుంబాలకు, మధ్యతరగతి వర్గాలకు ఉపశమనం కల్పించే విధంగా 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ పథకం అమల్లో ఉన్న సంగతి తెలిసిందే. ప్రభుత్వం అమలు చేస్తున్న ఆరు గ్యారెంటీల్లో ఎక్కువగా వినియోగించుకున్న పథకం ఉచిత విద్యుత్ పథకమే.

## క్రికెట్‌కు వీడ్కోలు పలికిన పుజారా

న్యూఢిల్లీ (ప్రశ్న న్యూస్) భారత సీనియర్ క్రికెటర్ చేతేశ్వర్ పుజారా కీలక నిర్ణయం తీసుకున్నాడు. అన్ని ఫార్మాట్ల క్రికెట్ నుండి రిటైర్మెంట్ ప్రకటించాడు పుజారా. తన క్లాసికల్ టెక్నిక్, డిఫెన్స్‌కు పేరుగాంచిన పుజారా 15 ఏళ్లకు పైగా భారతదేశ టెస్ట్ బ్యాటింగ్ లైనప్‌లో కీలకపాత్ర పోషించాడు. గత కొంతకాలం నుంచి టెస్ట్ జట్టులోనూ అతడికి స్థానం దక్కడం లేదు. చివరిసారిగా పుజారా 2023 జూన్‌లో లార్డ్స్‌లో ఆస్ట్రేలియాతో జరిగిన వరల్డ్ టెస్ట్ ఛాంపియన్ షిప్ (డబ్ల్యూటీసీ) ఫైనల్‌లో భారతదేశం తరపున టెస్ట్ మ్యాచ్ ఆడాడు. టెస్టుల్లో భారత జట్టు కోసం పుజారా చేసిన కృషిని తాజా, మాజీ క్రికెటర్లు ప్రశంసిస్తున్నారు. తన తరానికి చెందిన అత్యుత్తమ టెస్ట్ బ్యాట్స్‌మెన్‌లలో ఒకరిగా పుజారా నిలిచాడు. చేతేశ్వర్ పుజారా 2008లో టీమిండియా తరఫున అరంగేట్రం చేసి అంతర్జాతీయ క్రికెట్ మొదలుపెట్టాడు. కీలక సమయంలో ఇన్నింగ్స్‌లను నిలబెట్టే సామర్థ్యం, ఒత్తిడిలోనూ పరుగులు సాధించడం ద్వారా తక్కువ సమయంలోనే గుర్తింపు పొందాడు. రాహుల్ ద్రావిడ్ తరువాత భారత మిడిలార్డర్ కు వెన్నెముకగా నిలిచాడు. అనేక చారిత్రాత్మక భారత విజయాలలో, సవాళ్లతో కూడిన విదేశీ పిచ్‌లలో అతడి ఇన్నింగ్స్ కీలక పాత్ర పోషించాయి.

### అది నిజంగా ఏమిటో మాటల్లో చెప్పలేను

తన కెరీర్‌లో, పుజారా ఆస్ట్రేలియా, ఇంగ్లాండ్ లాంటి విదేశీ గడ్డ మీద ల్యాండ్‌మార్క్ టెస్ట్ సిరీస్ విజయాలను సాధించడంలో అనేక సెంచరీలు, కీలకమైన ఇన్నింగ్స్‌లను సాధించాడు. పుజారా రిటైర్మెంట్ భారతదేశ టెస్ట్ క్రికెట్‌కు ఒక శకానికి ముగింపు పలికింది, ఇది పట్టుదల, నిబద్ధతను తరువాతి తరానికి వారసత్వంగా వదిలివెళ్తాడు.

### చేతేశ్వర్ పుజారా కెరీర్

చేతేశ్వర్ పుజారా భారత్ తరపున 103 టెస్ట్ మ్యాచ్‌లు, 5 వన్డేలలో ప్రాతినిధ్యం వహించాడు. టెస్ట్‌లలో పూజారా మొత్తం 7,195 పరుగులు చేశాడు. సుదీర్ఘ కెరీర్‌లో టెక్నిక్ బ్యాటర్ పుజారా 19 సెంచరీలు, 35 అర్ధ సెంచరీలు సాధించాడు. టెస్టుల్లో 3 డబుల్ సెంచరీలు సాధించగా, , అతని అత్యధిక వ్యక్తిగత స్కోరు 206. టీమిండియాలో అత్యంత నమ్మదగిన మిడిల్ ఆర్డర్ బ్యాటర్లలో ఒకరిగా పూజారా నిరూపించుకున్నాడు. వన్డే ఫార్మాట్‌లో పూజారాకు అంతగా అవకాశాలు రాలేదు. వన్డేల్లో కేవలం 51 పరుగులు మాత్రమే చేశాడు. టెస్ట్ క్రికెట్‌లో మాత్రం తనదైన శైలి, బ్యాటింగ్‌తో చెరగని ముద్రవేశాడు. కఠిన పరిస్థితుల్లో బ్యాటింగ్ కు దిగి జట్టు స్కోరు బోర్డును నడిపించే ఎన్నో కీలక ఇన్నింగ్స్‌లు పుజారా ఖాతాలో ఉన్నాయి. దశాబ్దంన్నరకు పైగా టీమిండియా టెస్ట్ బ్యాటింగ్ లైనప్ మిడిలార్డర్‌కు మూలస్తంభంగా నిలిచాడు. గత రెండేళ్లుగా జట్టులో చోటు దక్కించుకోలేకపోయాడు. దాంతో ఈ భారత బ్యాటర్ రిటైర్మెంట్ ప్రకటించాడు.

## విశాఖలో జనసేన
# విస్తృతస్థాయి సమావేశాలు

ఈ సమావేశాలతో క్లారిటీ రానుంది.

### సేనతో సేనాని పోస్టర్ విడుదల చేసిన నాదెండ్ల

ఈ సమావేశాలకు సంబంధించి జనసేన పార్టీ రాజకీయ వ్యవహారాల కమిటీ చైర్మన్, ఏపీ రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ "సేనతో సేనాని" కార్యక్రమం పోస్టర్‌ను ఆదివారం నాడు విడుదల చేశారు. ఈ పోస్టర్ ఆవిష్కరణతో కార్యకర్తల్లో ఉత్సాహం నెలకొంది. పార్టీ ముఖ్య కార్యక్రమాలను ఆగస్టు 28వ తేదీ నుంచి 30వ తేదీ వరకు విశాఖలో నిర్వహించాలని పవన్ కళ్యాణ్ నిర్ణయం తీసుకున్నారు.

ఈ 3 రోజులపాటు పార్టీ అంతర్గత సమావేశాలు, వ్యూహరచన చర్చలు, భవిష్యత్ దిశలో అడుగులు వేయడం వంటి అంశాలు చర్చకు వస్తాయి. విశాఖ వేదికగా జనసేన ఎమ్మెల్యేలు, కీలక నేతలతో పవన్ కళ్యాణ్ నిర్వహించనున్న కార్యక్రమాలకు "సేనతో సేనాని" అని పేరు పెట్టారు. ఈ శీర్షిక ద్వారా సైనికుడు%-%సేనాని మధ్య ఉన్న బంధాన్ని ప్రతిబింబించేలా పార్టీ భావనను ప్రజలకు చేరువ చేయాలని జనసేన భావిస్తోంది. ఆగస్టు 28వ తేదీ ఉదయం జనసేన లెజిస్లేటివ్ పార్టీ మీటింగ్ జరుగుతుంది. అనంతరం మధ్యాహ్నం పవన్ కళ్యాణ్ పార్టీ కార్యవర్గ సమావేశం నిర్వహించనున్నారు. ఈ సమావేశాల్లో ప్రస్తుత రాజకీయ పరిణామాలు, ప్రజల సమస్యలు, ప్రభుత్వ కార్యక్రమాలు, పార్టీ బలోపేతం వంటి అంశాలపై చర్చ జరగనుంది.

# బోయిన్ పల్లి మార్కెట్లో చెత్త కాంట్రాక్టులు

- 5 పటాకే మే ఏక్ నిఖిలే కిషోర్ బాయ్
- బోయిన్ పల్లి కమిటీ ముందు 3 రోజుల క్రితం టెండర్లు ఓపెన్ 6 లక్షలకు కైవసం.?
- ఫ్రూట్ మార్కెట్,బోయిన్ పల్లి మార్కెట్ చెత్త టెండర్ సొంతం చేసుకున్న కాంట్రాక్టర్
- బయో గ్యాస్ కేంద్రం సర్వీస్లో లేదు,నయా కాంట్రాక్టర్ సేవలు ఎలా ఉంటాయో
- మార్కెట్లో పాత కార్మికులే విధుల్లో ఉంటారా.? లేక కొత్తవాళ్లా.?
- పాత వాళ్ళ గౌరవ వేతనం సంగతేంటి, ఉసురు మంటూ శాపనార్థాలు పెడుతున్న తల్లులు.?
- గత ఏడాది 4.25 లకు కాంట్రాక్టు సొంతం,ఇప్పుడు 6లక్షలు పై చిలుకు కారణం
- రెండేళ్ల క్రితం సదరు కాంట్రాక్టర్ కార్మికులకు లక్షకి ఎసరు పెట్టి మాయం,మొన్న టెండర్లో దర్శనం








**కంటోన్మెంట్ (ప్రశ్న న్యూస్)** డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ కూరగాయల మార్కెట్లో నాలుగు రోజుల క్రితం "చెత్త పై టెండర్లు ఆహ్వానించిన మార్కెటింగ్ అధికారులు. వ్యవసాయ మార్కెటింగ్ శాఖ చట్టం ప్రకారం 1969.నియమ నిబంధనలకు లోబడి కాంట్రాక్టు బాధ్యతలు అప్పజెప్పుతున్నట్టు సమాచారం.కానీ గత ఏడాది చెత్త (గార్బేజ్) కాంట్రాక్టు కైవసం చేసుకున్న సదరు వ్యక్తి అక్షరాల నాలుగు లక్షల ఇరవై ఐదు వేలు.సంవత్సరం పాటు ఊడిగం చేసినా ఐదు మాసల బిల్లులు ఫైనాన్స్ డిపార్ట్మెంట్ వద్ద పెండింగ్లో ఉండడంతో చేసేది లేక అప్పులు కట్టలేక, కార్మికులకు సమాధానం చెప్పలేక ఫోన్ స్విచ్ ఆఫ్ చేసి అజ్ఞాతంలోకి వెళ్లిపోయారు. ఇక బోయిన్ పల్లి మార్కెట్ లో మూడు టెండర్లకు నోటిఫికేషన్ విడుదల చేస్తే,మొదటిది: క్యాంటిన్,రెండోవది ట్రాఫిక్, మూడవది గార్బేజ్.క్యాంటిన్ కి చెందిన నాలుగు టెండర్ అప్లికేషన్లు పోగ,నాలుగింటికి నాలుగు టెండర్లో పాల్గొన్నారు. అందులో సదరు వ్యక్తి సాగర్ యాదవ్ ఎనభై వేల పైచిలుకుకు సొంతం చేసుకున్నారు.రెండోవది ట్రాఫిక్.మూడు దరఖాస్తులు పోగ, ఒక్కరూ మాత్రమే టెండర్లో పాల్గొనడంతో రద్దు చేసిన అధికారులు.ఇక మిగిలినది గార్బేజ్.అసలు కిక్కు ఇక్కడే ఉంది.గత కొన్ని సంవత్సరాలుగా డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ కూరగాయల మార్కెట్ లో చెత్త కాంట్రాక్టు సొంతం చేసుకున్న వ్యక్తి ఒకరైతే,బినామీలతో సంవత్సరం కాలనీ నెట్టుకొస్తారు ముదిరిన మేధావులు.వీరికి తోడు మార్కెట్లో కొంతమంది అధికారులు ఉండడంతో పెట్రేగి పోతున్నారు సబ్ కాంట్రాక్టర్లు.అభం శుభం తెలియని కార్మికులకు నెలసరి గౌరవ వేతనం ఇవ్వడానికి మూడు,నాలుగు నెలల కొకసారి ఇస్తూ పెత్తనం చెలాయిస్తున్నారు. ఉదహరణకు గడిచిన రెండేళ్ల క్రితం ఓ కాంట్రాక్టర్ లక్ష పైచిలుకు కార్మికులకు మోసం చేసి చేతులు దులుపుకున్నారు.మళ్లీ ఆ ప్రబుద్ధుడే నాలుగు రోజుల క్రితం గార్బేజ్ కాంట్రాక్టు కోసం టెండర్లో పాల్గొన్నారు. ఆయనకు చెందిన రెండు లక్షల రూపాయలు "డిడి" మార్కెట్ అధికారుల వద్ద ఉంది.ఇప్పటికైనా అధికారులు కళ్లు తెరిచి రెక్కాడితే కానీ డొక్కాడని బక్కచిక్కిన బతుకులతో జీవితాన్ని లాగుతున్న ఆ మహిళ మణులకు న్యాయం చేయాలని మార్కెట్ వర్గాలు డిమాండ్ చేస్తున్నారు.ఇదింతా ఇలా ఉంటే మరో విషయం ఏమిటంటే గత ఏడాది గార్బేజ్ నాలుగు లక్షల ఇరవై ఐదు వేల కు కైవసం చేసుకున్న విషయం తెలిసిందే!ఈ సారి మాత్రం టెండర్లో భిన్నంగా రావడంతో (ఇద్దరు వ్యక్తులు 6 లక్షల పైచిలుకు,మరో ఇద్దరు 7 లక్షల పైచిలుకు)చేసేది ఏమీ లేక ఉన్నత అధికారులు సలహా సూచనలతో ముందుకు పోదామనే ఆలోచనలో మార్కెట్ సెక్రటరీ ఎం వేంకన్న, కమిటీ ఉన్నట్లు విశ్వసనీయ సమాచారం. గార్బేజ్ టెండర్ కైవసం చేసుకున్న కిషోర్.. డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ కూరగాయల మార్కెట్ లో గత నాలుగు రోజుల క్రితం గార్బేజ్ టెండర్ ప్రక్రియ పాల్గోన్న "4"వ్యక్తులు. ఇందులో గత ఏడాదికి భిన్నంగా టెండర్లో పాల్గొనడంతో అర్థం కాని మార్కెట్ అధికారులకి, సదరు ఇద్దరు వ్యక్తులు ఆరు లక్షల పైచిలుకు,మరొ ఇద్దరు ఏడు లక్షల పైచిలుకు రావడంతో ఏమిటి చిదంబర రహస్యం? కానీ గత ఏడాది ఎంత వరకు టెండర్ సొంతం చేసుకున్నరో తెలుసు అయినా కూడా సదరు నలుగురు అభ్యర్థుల వ్యవహార శైలిలో పలు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.వీరి వెనక ఎవరో అద్రుస్యశక్తి ఉండి వ్యవహారాన్ని చక్కపెడుతున్నట్లు అనుమానం.లేకపోతే నగరంలో పేరు మోసిన ఫ్రూట్ మార్కెట్,ఎన్టీఆర్ మార్కెట్లో కాంట్రాక్టు చేస్తున్న వ్యక్తి ఇప్పుడు తాజాగా డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ కూరగాయల మార్కెట్ పై గురి పెట్టడం ఏంటి,అది కూడా ఆరు లక్షల పైచిలుకుకు బరిలో ఉండడం ఏంటి ?మరో అసలైన విషయం ఏమిటంటే గార్బేజ్ టెండర్ సొంతం చేసుకుంటే బయో గ్యాస్ కేంద్రానికి సగటున ప్రతి రోజూ టన్ను వ్యర్థాలు తరలించాలి లేని పక్షంలో ఫైన్ వేయడానికి సిద్ధంగా ఉంటారు మార్కెట్ అధికారులు.కానీ గత ఆరు నెలలుగా బోయిన్ పల్లి మార్కెట్ లో బయో గ్యాస్ కేంద్రంలో ఒక సిలిండర్ పని చేయక నానారకాలుగా కాంట్రాక్టర్ని నరకయాతన పెడుతున్న విషయం వాస్తవం కాదా.ఈ విషయం తెలిసి కూడా కాంట్రాక్టర్లు ముందుకు వచ్చారంటే ఏమిటి ఆ ధైర్యం. బోయిన్ పల్లి మార్కెట్ లో సగటున ప్రతి రోజూ ఒకటి లేదా రెండు టిప్పర్ల చెత్త జవహర్ నగర్ కి తరలిస్తున్నారు.ప్రతి ఒక ట్రిప్పుకు సుమారు 2500/ నుంచి 3000/ వరకు ఖర్చుతో కూడుకున్న వ్యవహారం.నెలకు గార్బేజ్ తరలింపుకు 180000ఖర్చు. అయితే మార్కెట్లో చెత్త కార్మికులు సుమారు ఆరు మంది విధులు నిర్వహిస్తున్నారు.వీరికి గౌరవ వేతనం సుమారు 12000/ వేల రూపాయలు చెల్లిస్తున్నారు.ఆరు మందికి 72000/.జెసిబి కి నెలకు 50000/ వేలు.అదనంగా మరో ముప్పై వేల రూపాయలు ఖర్చు అవుతున్నట్లు విశ్వసనీయ సమాచారం.ఇలా మొత్తం కలిపితే మూడు లక్షల రూపాయలు పైచిలుకు ఖర్చు అవుతున్నట్లు తెలుస్తోంది. అందుకే కాబోలు గత ఏడాది కాంట్రాక్టర్లు తెలివితో 4.25/ వేలితో సొంతం చేసుకుని సేవలు అందించిన ఫైనాన్స్ డిపార్ట్మెంట్ లో కొట్టుమిట్టాడుతున్నాయి. క్యాంటిన్ 80/ వేలు..గత ఏడాది డెభ్భై వేల రూపాయలకు సొంతం చేసుకున్న సాగర్ యాదవ్.ఈ సారి కూడా ఆయననే సొంతం చేసుకోవడం పలు అనుమానాలకు దారితీస్తోంది. అసలు ఈ పెద్ద మనిషి విధులు చూస్తే హాడల్ ! అసలు మార్కెటింగ్ శాఖ అధికారులు లక్షల రూపాయలు వెచ్చించి క్యాంటిన్ కేంద్రాన్ని ఏర్పాటు చేశారు.కానీ ఈ పెద్ద మనిషి మాత్రం మార్కెట్లో నాలుగు చోట్ల కేంద్రాలు ఏర్పాటు చేసి వ్యాపారం చేస్తూ,రైతు పంపిన పంట మార్కెట్ కి వచ్చినప్పుడు వాహనాలు ఇబ్బందులు సృష్టిస్తున్న టీ స్టాల్స్.మరో విషయం ఏమిటంటే ఖరీదు దారులకు చుక్కలు చూపిస్తున్న క్యాంటిన్ కేంద్రాల నిర్వాహకులు.ఇలా సదరు వ్యక్తి ఇష్టానుసారంగా ప్రవర్తిస్తుంటే అధికారులు మాత్రం నిమ్మకు నిరెత్తన్నట్లు ప్రవర్తిస్తున్నారు.ఇప్పుడైనా మార్కెట్ అధికారులు నిద్ర లేచి మార్కెట్లో జరుగుతున్న ఇబ్బందులను చక్కదిద్దాలని మార్కెట్ వర్గాలు అంటున్నాయి. "8"నెలలు పూర్తి చేసుకున్న కమిటీ.. డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ కూరగాయల మార్కెట్ లో నూతనంగా బాధ్యతలు చేపట్టిన కమిటీ. బోయిన్ పల్లి మార్కెట్ లో జరుగుతున్న గందరగోళ సమస్యలను కనిపెట్టాలంటే అంత ఆషామాషీ వ్యవహారం కాదు.పూర్తి స్థాయిలో మార్కెట్ పై అవగాహన ఉండాలి,లేని పక్షంలో అధికారులతో నిత్యం సమావేశాలు ఏర్పాటు చేసి వారితో అనుమానాలు నివృత్తి చేసుకోవాలి,అప్పుడు కాని కొంత మేరకు పట్టు సాధించగలరు.కానీ ప్రతి సారి అభివృద్ధి అంటూ రాజకీయ నాయకుల చుట్టూ ప్రదక్షనలు చేస్తూ సమయం వృధా చేయకుండా వ్యవసాయ మార్కెటింగ్ అధికారి లేదా మార్కెటింగ్ అధికారిని సంప్రదించి పెండింగ్లో ఉన్న పనులను పూర్తి చేసుకోవాలి. అప్పుడే మీ హయాంలో అభివృద్ధి శిలఫలకాలు ఏర్పాటు అవుతాయని వ్యవసాయ నిపుణులు చెబుతున్నారు.

# బోయినిపల్లి నూతన ఎస్సైగా రమాకాంత్ బాధ్యతలు స్వీకరణ

- తండ్రి రాజయ్య తో కలిసి విధుల నిర్వహణ
- తండ్రి అడుగుజాడల్లో కొడుకు… బోయినిపల్లిలో అరుదైన ఘట్టం
- మండల ప్రజల శాంతిభద్రతలకు కృషి చేస్తా
- బోయినిపల్లి నూతన సబ్ ఇన్స్పెక్టర్ : రమాకాంత్
- ఒకే పోలీస్ ఠాణాలో తండ్రీకొడుకుల విధులు - ప్రజా భద్రతకు డబుల్ కవచం



బోయినిపల్లి (ప్రశ్న న్యూస్) "తండ్రి చూపిన మార్గమే నిజమైన ప్రేరణ" – ఈ మాటలకు నిదర్శనంగా బోయినిపల్లి పోలీస్ స్టేషన్లో ఒక అరుదైన దృశ్యం కనువిందు చేసింది. ఒకే పోలీస్ స్టేషన్లో తండ్రి–కొడుకు ఇద్దరూ పోలీస్ విధుల్లో ప్రజలకు సేవలందిస్తున్నారు. ఆదివారం రమాకాంత్ బోయినిపల్లి పోలీస్ స్టేషన్లో నూతన సబ్ ఇన్స్పెక్టర్గా బాధ్యతలు స్వీకరించారు.ఈ సందర్భంగా సిబ్బంది ఆయనకు పుష్ప గుచ్చాలు అందజేసి, ఘనంగా స్వాగతం పలికి, శుభాకాంక్షలు తెలియజేశారు. విశేషం ఏమిటంటే, ఆయన తండ్రి రాజయ్య ఇక్కడే ఏఎస్సైగా పని చేస్తున్నారు. సమాజానికి భద్రత కల్పించడమే లక్ష్యంగా తండ్రి–కొడుకు ఒకే వేదికపై సేవలు అందించడం పోలీస్ చరిత్రలో అరుదైన ఘట్టంగా నిలిచింది.ఈ సందర్భంగా ఎస్సై రమాకాంత్ మాట్లాడుతూ, "నా తండ్రి క్రమశిక్షణ, నిజాయితీ ఎప్పుడూ నాకు ఆదర్శం. అదే మార్గంలోనే నేను నడుస్తాను. మండల ప్రజల శాంతి భద్రతల కోసం కృషి చేస్తాను. చట్టాన్ని కఠినంగా అమలు చేస్తాను. నేరాలను అరికట్టడంలో ప్రజల సహకారం అవసరం" అని తెలిపారు.తండ్రి చూపిన మార్గంలో కొడుకు అడుగులు వేయడం మాత్రమే కాదు, సమాజానికి ఒకేసారి ఇద్దరూ రక్షణ కవచంలా నిలవడం బోయినిపల్లి ప్రజలకు గర్వకారణం.

# భక్తిశ్రద్ధలతో "గణపయ్య"కు పూజలు చేయాలి

## 57వ డివిజన్లో వినాయక మండప పనులను ప్రారంభించిన సిపిఐ నేతలు యూసుఫ్, రాజయ్య



కొత్తగూడెం (ప్రశ్న న్యూస్) జిల్లా కేంద్రమైన కొత్తగూడెం కార్పొరేషన్ పరిధిలోని 57వ డివిజన్లో భక్త బృందం ఏర్పాటు చేస్తున్న వినాయక మండపం పనులను మాజీ కౌన్సిలర్, సిపిఐ నేత ఎండి యూసుఫ్, గద్దం రాజయ్యలు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆదివారం డివిజన్ పరిధిలోని పోచమ్మ తల్లి ఆలయంలో ఆ ప్రాంత యువత ఆధ్వర్యంలో నిర్వహించ తలపెట్టిన వినాయక మండపానికి ఆ ఇరువురు నేతలు కర్రకు ప్రత్యేక పూజలు నిర్వహించి నిలపటం జరిగింది. ఈ సందర్భంగా మాజి వార్డ్ కౌన్సిలర్, పట్టణ 3టౌన్ ఏరియా కార్యదర్శి మహమ్మద్ యూసుఫ్ తో వినాయక మండప కార్యక్రమాన్ని నిర్వహించడం హర్షణీయమన్నారు. వినాయకుని కర్ర పూజ కార్యక్రమం తమతో పూజలు చేయించడం ఆనందంగా ఉందని మాజీవార్డ్ కౌన్సిలర్ యూసుఫ్, గద్దం రాజయ్య తెలిపారు. పిల్లలు పెద్దలు అందరూ ఎంతో ఇష్టంగా చేసుకునే పండగ వినాయకుడి పండగ అని తొమ్మిది రోజులు గణపతి పూజలను అందుకొని ప్రజలందరికీ ఆయురారోగ్యాలు అష్టైశ్వర్యాలను సమకూర్చాలని భగవంతుడిని ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో పోషమ్మ టెంపుల్ ఛైర్మెన్ గద్దం ప్రభాకర్, గద్దం సతీష్ , దాసరి కుమార్, కటుకూరి రాయాలింగు, ఇండ్ల. రామస్వామి ,పిల్లి. రామస్వామి , రాజా రామ్ , ఎరువ. శివ కుమార్ , యాకయ్య , రచ్చ. నర్సయ్య ,పెద్ద పల్లి. శంకర్ , పెద్దపల్లి. లాలయ్య , మల్లయ్య , వీరాస్వామి , సరిత , యూత్ సభ్యులు సాయి , రోహిత్, పవన్, తేజ, నరేష్, శెట్టి. నాగేష్ శంకర్, రాము, పవన్ తదితరులు పాల్గొన్నారు.

# వాట్సప్, ఈమెయిళ్లలో దూషించారన్న ఆరోపణలకు ఎస్సీ, ఎస్టీ చట్టం వర్తించదు

- అవి బహిరంగ ప్రదేశాల నిర్వచనం కిందకు రావు: హైకోర్టు

హైదరాబాద్(ప్రశ్న న్యూస్) నాలుగు గోడల మధ్య జరిగిన ఘటనలు, వాట్సప్ మెసేజ్లు, ఈమెయిళ్లు బహిరంగ ప్రదేశాల నిర్వచనం కిందకు రావని వాటిలో కులం పేరుతో దూషించారన్న ఆరోపణలకు ఎస్సీ, ఎస్టీ కేసు వర్తించదని హైకోర్టు తేల్చిచెప్పింది. చట్టం నిబంధనలతోపాటు సుప్రీంకోర్టు తీర్పుల ప్రకారం బహిరంగ ప్రదేశంలో ఘటన జరిగినపుడే ఎస్సీ, ఎస్టీ కేసు వర్తిస్తుందని, భార్యాభర్తల మధ్య నాలుగు గోడల మధ్య జరిగిన ఘటనపై ఎస్సీ, ఎస్టీ కేసు కొనసాగించడం న్యాయప్రక్రియను దుర్వినియోగం చేయడమేనంది. విడాకులు తీసుకున్న తరువాత తనపై మాజీ భర్త కె.క్రాంతికిరణ్ పెట్టిన ఎస్సీ, ఎస్టీ కేసును కొట్టివేయాలని కోరుతూ సికింద్రాబాద్కు చెందిన డి.నిరుపమ, ఆమె తండ్రి అనుపమబాబు హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. దీనిపై జస్టిస్ ఇ.వి.వేణుగోపాల్ ఇటీవల విచారణ చేపట్టారు.పిటిషనర్ల తరఫు న్యాయవాది విమల్ వర్మ వాసిరెడ్డి వాదనలు వినిపిస్తూ మొదటి భర్త నుంచి విడిపోయిన నిరుపమ కె.క్రాంతికిరణ్ను రెండో పెళ్లి చేసుకున్నారని తెలిపారు. అనంతరం అభిప్రాయ భేదాలు రావడంతో పరస్పర అంగీకారంతో విడాకులు పొందారన్నారు. వాట్సప్ మెసేజ్లు, ఈమెయిళ్ల ఆధారంగా 10 నెలల తరువాత కె.క్రాంతికిరణ్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు పిటిషనర్లపై కేసు నమోదైందని పేర్కొన్నారు. దంపతుల మధ్య వివాదంలో జరిగిన ఘటన అని… వాట్సప్ మెసేజ్లు, ఈమెయిళు బహిరంగ ప్రదేశాల నిర్వచనం కిందకు రావంటూ హితేశ్ వర్మ వర్సెస్ ఉత్తరాఖండ్ స్టేట్ కేసులో సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు ప్రకారం ఎస్సీ, ఎస్టీ కేసు వర్తించదన్నారు. వాదనలను విన్న న్యాయమూర్తి… బహిరంగ ప్రదేశంలో దూషించినట?్లు ఆధారాలు లేవని, ప్రత్యక్షంగా చూసినట్లు స్వతంత్ర సాక్షులు ఎవరూ చెప్పలేదన్నారు. దాంపత్య వివాదంతో పాటు ప్రైవేటుగా ఇంట్లో జరిగిన ఘటనపై ఎస్సీ, ఎస్టీ కేసును కొనసాగించలేమన్నారు. పిటిషనర్లపై కింది కోర్టులో ఉన్న ఎస్సీ, ఎస్టీ కేసును కొట్టివేస్తూ తీర్పు వెలువరించారు.

# కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి కి, భూపతి రాజు శ్రీనివాస్ వర్మ స్వాగతం పలికిన కోలా ఆనంద్





శ్రీకాళహస్తి(ప్రశ్న న్యూస్) తిరుపతి పర్యటనకు విచ్చేసిన కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి కిషన్ రెడ్డికి భారీ పరిశ్రమలు సహాయ మంత్రి భూపతి రాజు శ్రీనివాస వర్మ కి భారతీయ జనతా పార్టీ తిరుపతి జిల్లా అధ్యక్షులు సామంచి శ్రీనివాస్ తో కలిసి భారతీయ జనతా పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు కోలా ఆనంద్ తిరుపతి అంతర్జాతీయ రేణిగుంట విమానాశ్రయం నందు కార్యకర్తలతో కలిసి స్వాగతం పలికి ఘన సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్లు మాజీ రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు కండ్రిగ ఉమ, మహిళా మోర్చా రాష్ట్ర అధ్యక్షులు నిషిద రాజు జిల్లా ప్రధాన కార్యదర్శులు బి డి బాలాజీ, డాక్టర్ నరేష్, జిల్లా అధికార ప్రతినిధి కొండేటి గోపాల్, మండల అధ్యక్షులు తిరుమల శెట్టి నరేష్, పూజారి ప్రేమ్ కుమార్ రెడ్డి సీనియర్ నాయకులు యతేందర్ రెడ్డి రమణారెడ్డి, రాజా రాయల్, పట్టణ యువ మోర్చా అధ్యక్షులు తానికొండ భరత్ నాయుడు,మండల ప్రధాన కార్యదర్శులు ఇది సిద్దు రాయల్,యువ మార్చా సభ్యులు, గురవయ్య, ఆనంద్,వేలు ధనుష్,నాని మారి తదితరులు పాల్గొన్నారు.

# అక్రమ అరెస్టులకు భయపడేది లేదు

- ప్రజల పక్షాన మా పోరాటం ఆగదు
- రాష్ట్రంలో అప్రకటిత ఎమర్జెన్సీ అమలవుతోంది
- కాంగ్రెస్ జనహితయాత్రకు ముందే బీఆర్ఎస్ నేతలపై పోలీసుల కఠిన చర్యలు
- చొప్పదండిలో ఉద్రిక్తత
- మాజీ ఎమ్మెల్యే రవిశంకర్ అరెస్ట్

గంగాధర / చొప్పదండి (ప్రశ్న న్యూస్) కాంగ్రెస్ పార్టీ చేపట్టిన జనహిత పాదయాత్రకు ముందే చొప్పదండి నియోజకవర్గంలో ఉద్రిక్తత నెలకొంది. ఆదివారం జరగనున్న ఈ యాత్ర నేపథ్యంలో పోలీసులు భద్రతా చర్యలు ముమ్మరం చేశారు. ఈ క్రమంలో బీఆర్ఎస్ నేతలపై పెద్ద ఎత్తున అరెస్టులు కొనసాగుతున్నాయి. మాజీ ఎమ్మెల్యే రవిశంకర్ తో పాటు పలువురు మండలాధ్యక్షులను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు.జనహిత యాత్రలో పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, రాష్ట్ర ఇన్చార్జి మీనాక్షి నటరాజన్, రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ముఖ్య అతిథిగా పాల్గొననున్నారు. అలాగే మంత్రులు తుమ్మల నాగేశ్వర్ రావు, పొన్నం ప్రభాకర్, శ్రీధర్ బాబు, అడ్లూరి లక్ష్మణ్ కుమార్ తదితరులు హాజరుకానున్నారు.అరెస్టులపై రవిశంకర్ తీవ్రస్థాయిలో స్పందించారు. "అక్రమ అరెస్టులకు మేము భయపడము. రాష్ట్రంలో అప్రకటిత ఎమర్జెన్సీ అమలవుతోంది. పోలీసులే యుద్ధం చేసినట్టుగా అణచివేతను అమలు చేస్తున్నారు. ప్రభుత్వాన్ని ఎవరు ప్రశ్నించినా కేసులు మామూలయ్యాయి" అని ఆయన అన్నారు.



**తన ప్రసంగంలో రవిశంకర్ మరింత విమర్శలు చేశారు**

"గత 19 నెలల పాలనలో ఆశావర్కర్ల నుంచి నిరుద్యోగుల దాకా, విద్యార్థుల నుంచి మాజీ సర్పంచుల వరకు ఎవరూ లాఠీ దెబ్బలు తినకుండా మిగలలేదు.""మీడియా ప్రతినిధుల నుంచి సోషల్ మీడియా కార్యకర్తల వరకు కేసులు రుచి చూడని వారు లేరు." "ప్రజల సమస్యలపై పోరాటం ఆపబోము. కాంగ్రెస్ 420 హామీలు అమలు అయ్యే వరకు మా ఉద్యమం కొనసాగుతుంది.""79 ఏళ్ల స్వాతంత్రంలో ఎవరూ చేయలేని అభివృద్ధి, సంక్షేమాన్ని కేసీఆర్ ప్రభుత్వం అందించింది. బంగారు తెలంగాణ నిర్మించామంటే అరెస్టులా? మేము వెనక్కి తగ్గం" అని చొప్పదండి మాజీ ఎమ్మెల్యే రవిశంకర్ స్పష్టం చేశారు.

# అన్నం పెట్టే రైతు అడుక్కునే స్థాయికి.. కాంగ్రెస్ పాలనలో మళ్లీ పాత రోజులు

-ఎమ్మెల్యే సునీతా లక్ష్మారెడ్డి

శివ్వంపేట : దేశానికి అన్నం పెట్టే రైతును అడుక్కునే స్థాయికి కాంగ్రెస్ ప్రభుత్వం దిగజారుస్తుందని ఎమ్మెల్యే సునీతా లక్ష్మారెడ్డి ధ్వజమెత్తారు. ఆదివారం మండల కేంద్రమైన శివ్వంపేటలో మబ్బుల నుంచి యూరియా కోసం ఇటుకలు, చెప్పులు క్యూలైన్లో పెట్టి అనేక ఇబ్బందులు పడుతున్న విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే సునీతా లక్ష్మారెడ్డి అక్కడికి చేరుకొని రైతులతో మాట్లాడారు. రైతులతో అక్కడే నర్సాపూర్, తూప్రాన్ ప్రధాన రహదారిపై ధర్నాకు ఉపక్రమించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే సునీతా లక్ష్మారెడ్డి మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికలకు ముందు మార్పు రావాలి అంటూ ప్రచారం చేసి తీరా పాత రోజులలోకి నెట్టి వేసిందన్నారు. ప్రభుత్వం వద్ద ముందస్తు ప్రణాళిక లేకపోవడం వల్ల రైతులు పంటలు కాపాడుకునేందుకు నానా అవస్థలు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అప్పులు చేసి పంటలు వేసుకుంటే యూరియా సరఫరా లేక పనులన్నీ మానుకొని రోడ్డు ఎక్కాల్సిన దుస్థితి నెలకొందన్నారు.ఒక్క రైతుకు ఒక్క యూరియా సంచి ఇస్తే పంట దిగుబడి ఏవిధంగా వస్తుందని అన్నారు. రైతులు ఎన్ని అవస్థలు పడుతున్నా కనీస వసతులు మంచినీరు సైతం ఇచ్చేవారు కరువయ్యారని విమర్శించారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో రైతులకు సరైన సమయానికి ఎరువులు యూరియాను అందించిన విషయాన్ని గుర్తు చేశారు. ఇప్పుడున్న కాంగ్రెస్ ప్రభుత్వం ముందస్తు ప్రణాళిక లేక కేంద్ర ప్రభుత్వం మీద నెట్టి వేయడం, బీజేపీ నాయకులు రాష్ట్ర ప్రభుత్వం మీద నెట్టివేయడం వారికి పరిపాటిగా మారిపోయిందన్నారు.అంతకుముందు అధికారులతో మాట్లాడి మరో రెండు లోడ్ల యూరియాను అందుబాటులోకి తీసుకురావాలని లేని పక్షంలో యూరియా వచ్చేవరకు రైతుల పక్షాన బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ధర్నా నిర్వహిస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

## యూట్యూబ్ వీడియో కోసం రిస్క్.. ప్రవాహంలో కొట్టుకుపోయిన యువకుడు



ఈ రోజుల్లో సోషల్ మీడియా ప్రభావం యువతపై ఎంతగానో పెరిగిపోతోంది. ఫేమస్ కావాలనే ఉద్దేశంతో కొందరు ప్రమాదకరమైన రీతిలో రీల్స్ చేస్తూ ప్రాణాల మీదకు తెచ్చుకుంటున్నారు. తాజాగా ఓ యువకుడు కూడా తన యూట్యూబ్ ఛానెల్ కోసం వీడియో తీయాలని ప్రయత్నించి ప్రమాదంలో చిక్కుకున్న ఘటన ఒడిశాలోని కోరాపుట్ జిల్లాలో చోటుచేసుకుంది. ఒడిశాకు చెందిన సాగర్ తుడు అనే యువ యూట్యూబర్ తన స్నేహితులతో కలిసి కోరాపుట్ జిల్లాలోని డుడుమా జలపాతాన్ని సందర్శించేందుకు వెళ్లాడు. ప్రకృతి అందాలు చూసిన సాగర్ వాటిని వీడియో తీసి తన యూట్యూబ్ ఛానెల్‌లో అప్‌లోడ్ చేయాలని భావించాడు.అంతటితో ఆగకుండా, మరింత ఆకర్షణీయంగా ఉండేందుకు జలపాతానికి సమీపంలోని నీటిలోకి దిగాడు. ఈ క్రమంలో అతని స్నేహితులు వీడియో చిత్రీకరణలో ఉన్నారు. కానీ అనుకోని ఘటన ఒక్కసారిగా జరిగిపోయింది. సాగర్ నీటిలో ఉన్న సమయంలో ఊహించని విధంగా జలపాతంలో నీటి ప్రవాహం ఒక్కసారిగా పెరిగింది. బయటకు రావాలని అనుకున్న అతను ప్రవాహానికి కొట్టుకొని పోయాడు. అతన్ని కాపాడేందుకు స్నేహితులు చాలా ప్రయత్నించినా, రక్షించలేకపోయారు. వెంటనే పోలీసులకు సమాచారం అందించారు. సాగర్‌ను గల్లంతైనట్టు గుర్తించిన పోలీసులు మరియు రెస్క్యూ బృందాలు ఘటన స్థలానికి చేరుకుని శోధన చర్యలు ప్రారంభించాయి. కాగా, ఈ ప్రమాదం జరిగిన దృశ్యాలు అక్కడే ఉన్న వారు తీసిన వీడియోల ద్వారా ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి.ఇలాంటి సంఘటనలు యువతను ఆలోచనలో పడేసేలా ఉన్నాయి. సామాజిక మాధ్యమాల్లో పాపులర్ కావాలనే ఆశతో ప్రాణాలను పణంగా పెట్టడం ఆందోళనకరమైన విషయం. అప్రమత్తత లేకుండా తీసుకునే చిన్న చిన్న నిర్ణయాలు పెద్ద ప్రమాదాలకు దారితీయొచ్చు. పాపులారిటీ కన్నా ప్రాణం ముఖ్యం. సాహసాలు చేయొచ్చు కాని , అది జీవితాన్ని ముగించే స్థాయికి వెళ్లకూడదు. యువతరం ఇటువంటి చర్యలపట్ల జాగ్రత్తగా ఉండాలి. సురక్షితంగా ఉండటం కూడా ఒక విజయం అని గుర్తించాలి.

## నోయిడా వరకట్నం హత్య కేసు.. నిందితుడి అరెస్ట్.. కాలికి బుల్లెట్ గాయం



వరకట్నం కోసం కట్టుకున్న భార్యను కిరోసిన్ పోసి తగులబెట్టి చంపిన నిందితుడిని పోలీసులు అరెస్ట్ చేశారు. హత్య కేసు దర్యాప్తులో భాగంగా గాలిస్తున్న పోలీసులకు నిందితుడు విపిన్ భాటి తారసపడ్డాడు. పోలీసులు లొంగిపొమ్మని హెచ్చరించినా వినిపించుకోకుండా వారిపై దాడిచేసి పారిపోయేందుకు ప్రయత్నించాడు. దాంతో పోలీసులు అతడి కాళ్లకు గురిపెట్టి షూట్ చేశారు. నిందితుడి ఎడమ కాలులోకి బుల్లెట్ దూసుకుపోయింది. వెంటనే నిందితుడిని అరెస్ట్ చేసి చికిత్స నిమిత్తం ఆస్పత్రికి తరలించారు.పట్టుబడ్డ నిందితుడు భార్య హత్యపై ఎలాంటి పశ్చాత్తాపం వ్యక్తంచేయడం లేదు. తాను ఆమెను చంపలేదని, ఆమె ఆత్మహత్య చేసుకుందని చెబుతున్నాడు. నిత్యం కట్నం కోసం వేధించినట్లు వచ్చిన ఆరోపణలపై మీడియా ప్రతినిధులు ప్రశ్నించగా.. 'భార్యాభర్తలు అన్నప్పుడు గొడవలు ఉంటాయి' అని తేలిగ్గా రిప్లై ఇచ్చాడు. కాగా ఉత్తరప్రదేశ్‌లోని గ్రేటర్ నోయిడాలో అదనపు కట్నం కోసం నిక్కీ అనే 30 ఏళ్ల మహిళను అత్తింటి వారు కిరోసిన్ పోసి తగులబెట్టి చంపారు.కన్నకొడుకు, తోడబుట్టిన సోదరి చూస్తుండగానే ఈ ఘోరానికి పాల్పడ్డారు. ఈ ఘటన దేశవ్యాప్తంగా కలకలం రేపింది. కాగా నిక్కీని ఆమె భర్త విపిన్, అత్తింటివారు కొంతకాలంగా కట్నం కోసం తీవ్రంగా వేధిస్తున్నారు. వారి వేధింపులకు తలొగ్గి నిక్కీ కుటుంబసభ్యులు మొదట స్కార్పియో కారు కొనిచ్చారు. అయినా సరిపెట్టుకోకుండా బుల్లెట్ బైక్ కావాలని వేధించడంతో బుల్లెట్ మోటార్ సైకిల్ కూడా కొనిచ్చారు.అప్పటికీ వారి ధనదాహం తీరలేదు. ఇటీవల నిక్కీ తండ్రి కొత్తగా కొనుగోలు చేసిన మెర్సిడెస్ కారుపై వారి కన్ను పడింది. దాన్ని కూడా తమకే ఇవ్వాలని, అందుకు తండ్రిని ఒప్పించాలని నిక్కీని వేధించారు. అందుకు నిక్కీ ఒప్పుకోకపోవడంతో ఆగ్రహించారు. వేధింపులను మరింత తీవ్రం చేశారు. నిక్కీపై దాడి చేసి జుట్టు పట్టుకుని బయటకు ఈడ్చుకొచ్చారు. ఆమెపై కిరోసిన్ లాంటి ద్రావణం పోసి నిప్పంటించారు.
ఈ దారుణమంతా ఆమె ఆరేళ్ల కుమారుడు, అదే ఇంటి పెద్ద కోడలుగా ఉన్న ఆమె సోదరి కళ్ల ముందే జరిగింది. నిక్కీ సోదరి కాంచన్ మాట్లాడుతూ.. రూ.36 లక్షల కట్నం ఇమ్మంటే ఇవ్వడంలేదనే కోపంతోనే తన సోదరిని ఆమె భర్త, అత్తింటివారు కలిసి హత్య చేశారని ఆరోపించారు. ఈ ఘటనపై బాధితురాలి తండ్రి కూడా తీవ్ర ఆవేదన వ్యక్తంచేశారు. వారు అడిగినవన్నీ ఇచ్చామని, అయినా నా కూతురిని వేధించి చంపేశారని మృతురాలి తండ్రి విలపించారు.నిందితులను ఎన్‌కౌంటర్ చేసి, వారి ఇంటిపై బుల్డోజర్ చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. లేకపోతే తాము నిరాహార దీక్షకు దిగుతామని హెచ్చరించారు.

## స్వాతంత్ర్య దినోత్సవం రోజున రష్యాపై విరుచుకుపడ్డ ఉక్రెయిన్.. న్యూక్లియర్ ప్లాంట్‌పై డ్రోన్ దాడి..!



రష్యా పశ్చిమ ప్రాంతంలోని కుర్స్క్‌లోని అణు విద్యుత్ ప్లాంట్‌పై ఉక్రెయిన్ డ్రోన్లతో దాడులు చేసిందని మాస్కో ఆదివారం ఆరోపించింది. ఉక్రెయిన్ ఆదివారం 34వ స్వాతంత్ర్య వేడుకలు జరుపుకోవడం విశేషం. రాత్రి సమయంలో అనేక ఇంధన, విద్యుత్ ప్లాంట్లపై దాడులు చేసినట్లుగా రష్యన్ అధికారులు పేర్కొన్నారు. కుర్స్క్‌లోని ప్లాంట్‌లో మంటలు చెలరేగాయని.. సకాలంలోనే మంటలను అదుపులోకి తీసుకువచ్చినట్లు పేర్కొంది. ఈ దాడుల్లో ఎవరికీ ఎలాంటి గాయాలు కాలేదని పేర్కొంది. డ్రోన్ దాడిలో ప్లాంట్ ట్రాన్స్‌ఫార్మర్ దెబ్బతిందని.. రేడియేషన్ లెవల్స్ సాధారణంగానే ఉన్నాయని అధికారులు పేర్కొన్నారు. ఈ సంఘటన గురించి తమకు సమాచారం అందిందని అంతర్జాతీయ అణు ఇంధన సంస్థ తెలిపింది. అణు స్థావరాల భద్రతను అన్ని విధాలుగా నిర్ధారించాలని ఏజెన్సీ చీఫ్ రాఫెల్ మరియానో గ్రాస్సీ పేర్కొన్నారు. ఈ సంఘటనపై ఉక్రెయిన్ స్పందించలేదు. ఆదివారం రాత్రి నాటికి 95 ఉక్రెయిన్ డ్రోన్‌లను కూల్చివేసినట్లు రష్యా రక్షణ మంత్రిత్వ శాఖ పేర్కొంది. రష్యా కూడా ఉక్రెయిన్‌పై 72 డ్రోన్‌లు, ఒక క్రూయిజ్ క్షిపణిని ప్రయోగించింది.వాటిలో 48 ఉక్రెయిన్ వైమానిక దళం నాశనం చేసింది. రష్యాలోని లెనిన్‌గ్రాడ్ ప్రాంతంలోని ఉస్ట్-లుగా ఓడరేవులో మంటలు చెలరేగాయి. ఉక్రెయిన్ డ్రోన్ శకలాలు ఇక్కడి ఇంధన ఎగుమతి కేంద్రంపై పడడంతో మంటలు చెలరేగాయి. కీవ్‌లోని ఇండిపెండెన్స్ స్క్వేర్ నుంచి వీడియో సందేశంలో అధ్యక్షుడు జెలెన్స్కీ దేశ ప్రజలను ఉద్దేశించి ప్రసంగించారు. భద్రత, శాంతియుత జీవితం సాధ్యమయ్యే భవిష్యత్తును ఉక్రెయిన్ నిర్మిస్తోందని పేర్కొన్నారు. మన భవిష్యత్తు మన చేతుల్లోనే ఉందని జెలెన్స్కీ పేర్కొన్నారు. ఇటీవల జరిగిన అమెరికా-రష్యా అలాస్కా సమావేశాన్ని ప్రస్తావిస్తూ.. ప్రపంచం ఉక్రెయిన్‌ను గౌరవిస్తుందని, దానిని సమానంగా చూస్తుందని ఆయన అన్నారు. కెనడా ప్రధాన మంత్రి మార్క్ కార్నీ సైతం కీవ్‌కు చేరుకుని జెలెన్స్కీని కలిశారు. ఉక్రెయిన్‌కు నార్వే ఏడు బిలియన్ క్రోనర్ల (సుమారు 695 మిలియన్ డాలర్లు) కొత్త సైనిక సహాయాన్ని ప్రకటించింది. తూర్పు భాగంలోని డొనెట్స్క్ ప్రాంతంలోని రెండు గ్రామాలను తమ సైన్యం స్వాధీనం చేసుకుందని రష్యా పేర్కొంది.

# చిరుత మళ్లీ వచ్చింది..

# అడవిలోకి రావొద్దని అధికారుల హెచ్చరిక



రాయపోల్ : గత నెల రోజుల కిందట సిద్దిపేట జిల్లాలో దౌల్తాబాద్ మండలంలోని దొమ్మాట, గాజులపల్లి, అల్మాస్ పూర్ శివార్లో మూడుసార్లు కలకలం రేపిన చిరుత పులి తాజాగా మళ్లీ ప్రత్యక్షమైంది. చిరుత పులి సంచరించిందని అల్మాస్ పూర్ గ్రామానికి చెందిన సంతోష్, కొండాపూర్ గ్రామానికి చెందిన సంజీవులు చిరుత పులి అరుపులు వినిపించాయని దొమ్మాట ఫారెస్ట్ బీట్ ఆఫీసర్ మధులతకు ఫిర్యాదు చేశారు. చిరుత సమాచారం అందుకున్న మిరుదొడ్డి సెక్షన్ ఆఫీసర్ మల్లేశం, బీట్ ఆఫీసర్ మధులతలు చిరుత సంచరించిన స్థలాన్ని పరిశీలించి.. చిరుత పాదముద్రలను గుర్తించిన ఫారెస్ట్ అధికారులు వాటిని చిరుత అడుగులేనని ధ్రువీకరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. సంచరించిన పాదముద్రల ప్రకారం చిరుత కొండాపూర్ శివారు నుంచి ఉప్పరపల్లి, అల్మాస్ పూర్ లింగం చెరువు మీదుగా దొమ్మాట అడవిలోకి వచ్చిందన్నారు. చిరుత పులి దొమ్మాట అడవిలోనే ఉన్నదని చుట్టుపక్కల గ్రామాల ప్రజలకు తెలియజేశారు. ప్రజలు ఎవరు ఒంటరిగా వెళ్లవద్దని ఉదయం బోరు బావుల వద్దకు పొలాల వద్దకు వెళ్లే రైతులు ప్రజలు గుంపులుగా చేతిలో కర్ర పట్టుకుని వెళ్లాలని తెలిపారు. పొలాల వద్ద పశువులను ఉంచకుండా, ఇండ్ల వద్దకు తెచ్చుకోవాలని రైతులకు తెలిపారు. గొర్రెల మేకల పెంపకం దారులు ఎవరు అడవిలోకి రావద్దని సూచించారు. చిరుత జాడ కోసం దొమ్మాట అడవిలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేశామన్నారు ఫారెస్ట్ అధికారులు . దొమ్మాట, గాజులపల్లి ,అల్మాస్ పూర్, ఉప్పరపల్లి ,లింగరాజు పల్లి, కోనాయిపల్లి ,కొండాపూర్ గ్రామాల ప్రజలకు ఎవరికైనా చిరుత కనిపిస్తే వెంటనే సమాచారం ఇవ్వాలని ఫారెస్ట్ అధికారులు ప్రజలను కోరారు. కాగా ఆదివారం సాయంత్రం వరకు కూడా చిరుత పులి జాడ దొరకలేదు. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఫారెస్ట్ అధికారులు పేర్కొన్నారు. చిరుత జాడ కోసం సీసీ కెమెరాలు ఏర్పాటు చేయడం జరిగిందని వారు పేర్కొన్నారు.

## రైలు ఎక్కబోతూ పట్టాల వద్ద పడిన మహిళ..



లక్నో: స్టేషన్ నుంచి కదులుతున్న రైలు ఎక్కేందుకు ఒక మహిళ ప్రయత్నించింది. అయితే పట్టుతప్పిన ఆమె ప్లాట్‌ఫారమ్, రైలు పట్టాల మధ్య పడిపోయింది. ఆర్పీఎఫ్ సిబ్బంది అలెర్ట్‌తో ఆ రైలు ఆగింది. దీంతో ట్రాక్ పక్కన పడిన ఆ మహిళను రక్షించారు. ఉత్తరప్రదేశ్‌లోని కాన్పూర్‌లో ఈ సంఘటన జరిగింది. అయోధ్యకు చెందిన 61 ఏళ్ల మహిమా గంగ్వార్ తన భర్త రాజ్‌వీర్ సింగ్‌తో కలిసి శనివారం రాత్రి కాన్పూర్ సెంట్రల్ స్టేషన్‌కు చేరుకున్నది.కాగా, అర్ధరాత్రి 12:33 గంటలకు ప్లాట్‌ఫారమ్ 5 నుంచి కదులుతున్న భోపాల్ ఎక్స్‌ప్రెస్ ఎక్కేందుకు మహిమ ప్రయత్నించింది. హడావిడిలో అదుపుతప్పిన ఆమె ప్లాట్‌ఫారమ్, రైలు పట్టాల మధ్య జారి పడిపోయింది. ఆందోళన చెందిన ఆమె భర్త, ప్రయాణికులు కేకలు వేశారు. దీంతో ఆ రైలు వెంటనే ఆగిపోయింది.మరోవైపు ఆర్పీఎఫ్ సిబ్బంది వెంటనే అక్కడకు చేరుకున్నారు. ప్లాట్‌ఫారమ్, రైలు పట్టాల మధ్య పడిన ఆ మహిళకు ధైర్యం చెప్పారు. రైలు పట్టాల అవతల వైపునకు వెళ్లారు. భర్త సహాయంతో ఆమెను సురక్షితంగా బయటకు తీశారు. స్వల్పంగా గాయపడిన ఆ మహిళకు ప్రథమ చికిత్స అందించారు.డాక్టరైన ఆమె కొడుకుకు సమాచారం అందించడంతో అక్కడకు చేరుకున్నాడు. తదుపరి చికిత్స కోసం తల్లిని తన వెంట తీసుకుని వెళ్లాడు. కాగా, రైల్వే స్టేషన్‌లోని సీసీటీవీలో నమోదైన ఈ వీడియో క్లిప్ సోషల్ మీడియాలో వైరల్ అయ్యింది.

## రెండు వారాలుగా వర్షాన్ని సైతం లెక్కచేయకుండా.. అయినా దొరకని యూరియా




చేగుంట : పంటలకు సకాలంలో ఎరువులు అందివ్వాలన్న రైతన్న ఆశలు అడియాసలే అవుతున్నాయి. మెదక్ జిల్లా చేగుంట మండలంలో గత కొన్ని రోజులుగా యూరియా దొరకక రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.గత రెండు వారాలుగా యూరియా కోసం వర్షాన్ని సైతం లెక్కచేయకుండా ఉదయాన్నేఆగ్రోస్ సేవా కేంద్రాలు, ప్రాథమిక పరపతి సంఘాలు, ఎరువుల దుకాణాల వద్ద యూరియా కోసం పెద్ద ఎత్తున క్యూలైన్‌లో నిలబడ్డ ఎరువులు దొరకడం లేదు. ఒక ఎరువుల కేంద్రానికి 200 నుంచి 250 బస్తాలు వస్తే ఆరు, ఏడు వందల మంది వేచి చూసినా ఫలితం లేదు. ఆధార్, పట్టా పాస్ బుక్‌కు యూరియా సంచి ఇస్తున్నారు. యూరియా కోసం ఐదు నుంచి ఆరు వందల మంది రైతులు వస్తే 200 మంది రైతులకు కూడా యూరియా బస్తాలు దొరకడం లేదు. ఎరువులు దుకాణాల వద్ద పోలీసుల పహారాలో ఎరువుల బస్తాలను పంపిణీ చేస్తున్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు స్పందించి రైతులకు కావలసిన యూరియా బస్తాలను అందుబాటులో ఉంచాలని రైతులు డిమాండ్ చేస్తున్నారు.

## 'స్పైడర్ మ్యాన్' డ్రెస్‌లో బైక్‌పై వ్యక్తి స్టంట్లు.. భారీగా జరిమానా విధింపు



భువనేశ్వర్: ఒక వ్యక్తి 'స్పైడర్ మ్యాన్' తరహా దుస్తులు ధరించాడు. రోడ్డుపై వేగంగా వెళ్లడంతో పాటు బైక్‌పై స్టంట్లు చేశాడు. ట్రాఫిక్ పోలీసులు అతడ్ని అడ్డుకున్నారు. ఆ బైక్‌ను స్వాధీనం చేసుకోవడంతోపాటు భారీగా జరిమానా విధించారు. ఒడిశాలోని రూర్కెలాలో ఈ సంఘటన జరిగింది. ఆగస్ట్ 20న ఒక వ్యక్తి 'స్పైడర్ మ్యాన్' డ్రెస్ ధరించాడు. పెద్ద శబ్దంతో బైక్‌ను వేగంగా నడిపాడు. అలాగే రోడ్డుపై ప్రమాదకరంగా విన్యాసాలు చేశాడు. కాగా, ట్రాఫిక్ పోలీసులు ఆ వ్యక్తిని అడ్డుకున్నారు. అతడి బైక్‌ను స్వాధీనం చేసుకున్నారు. హెల్మెట్ ధరించకుండా మోటార్ సైకిల్ నడపడం, వేగ పరిమితిని ఉల్లంఘించడం, మోడిఫైడ్ సైలెన్సర్‌ను ఉపయోగించడం వంటి అభియోగాలపై భారీగా జరిమానా విధించారు. ఆ వ్యక్తికి రూ.15,000 మేర చలాన్ జారీ చేశారు.

## ఎవరూ అధైర్యపడొద్దు..

# వచ్చేవి మంచి రోజులు

**-మాజీ ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్ రెడ్డి**



కొల్లాపూర్ : కార్యకర్తలకు ఏ కష్టం వచ్చినా కంటికి రెప్పల కాపాడుకుంటానని.. కార్యకర్తల ప్రతీ కష్టంలో తాను తోడుగా ఉంటానని మాజీ ఎమ్మెల్యే హర్షవర్ధన్ రెడ్డి అన్నారు. కోడేరు మండల పరిధిలోని రాజాపూర్ గ్రామంలో ఇటీవల ప్రమాదంలో గాయపడిన బాధిత కుటుంబానికి మాజీ ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్ రెడ్డి అండగా నిలిచారు. ఆదివారం స్వయంగా మాజీ ఎమ్మెల్యే రాజాపూర్ గ్రామానికి వెళ్లి బాధితురాలు రాణిని వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు.
నిరుపేద కుటుంబానికి చెందిన రాణి ఆర్థిక సమస్యలతో ఇబ్బంది పడుతున్న విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్ రెడ్డి తక్షణ సహాయంగా రూ. 50 వేల రూపాయలను బాధిత కుటుంబానికి అందజేశారు. కోడేరు మండలం మైలారం గ్రామానికి చెందిన చిన్నరాముడు అనారోగ్యంతో గత కొద్దిరోజుల క్రితం మృతి చెందాడు. వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ధైర్యం చెప్పారు. అనంతరం రాజాపూర్ గ్రామంలో సాయి రెడ్డి దశదిన కర్మ కార్యక్రమంలో పాల్గొని వారి చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ధైర్యం చెప్పారు.అదే గ్రామానికి చెందిన గొల్ల గణం మలేష్ అనారోగ్యం కారణంగా మృతి చెందగా..వారి పార్థీవ దేహానికి నివాళులు అర్పించి వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. మిరపకాయల కురువమ్మ అనారోగ్యంతో మృతి చెందగా.. వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ధైర్యం చెప్పారు.ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్ రెడ్డి మాట్లాడుతూ.. నియోజకవర్గంలో రాజకీయాలకతీతంగా అనారోగ్యం బారిన పడిన ప్రతి ఒక్కరికి ఎల్ఓసి, సీఎంఆర్ఎఫ్‌ల ద్వారా కార్పొరేట్ వైద్యం అందించడం జరిగిందని గుర్తు చేశారు. నేడు వర్గంలో ఎల్‌వోసీ, సీఎంఆర్ఎఫ్‌ల ఊసే లేదన్నారు. ఆపద సమయంలో హాస్పిటల్‌లో కొట్టుమిట్టాడుతూ వైద్య ఖర్చులు భరించలేక ఎవరైనా ఎల్ఓసి, సీఎంఆర్ఎఫ్ కోసం స్థానిక ప్రజా ప్రతినిధి వద్దకు వెళితే ఆపదలో కష్టం చూడాల్సింది పోయి వచ్చిన వారు ఏ పార్టీ వారికి చెందిన వారిని ఆరా తీస్తున్నారని ఆయన విమర్శించారు. ఎవరు అధైర్యపడవద్దని వచ్చేవి మంచి రోజులని ఆశాభావం వ్యక్తం చేశారు. కల్లి బొల్లి మాటలు చెప్పి గాలివాటానా గెలిచిన వారికి ప్రజల కష్టాలు తెలియవు అన్నారు.ఎన్నికలు ఎప్పుడు వచ్చినా ఈ ప్రభుత్వానికి, ప్రజలను వేధిస్తున్న నాయకులకు గుణపాఠం చెప్పేందుకు ప్రజల సిద్ధంగా ఉన్నట్లు తెలిపారు. అధికారం ఉన్నా లేకున్నా తను నియోజవర్గంలోని ప్రతి కార్యకర్తకు కష్టాలలో ఉండే ప్రతి ఒక్కరికి తోడుగా ఉంటానని వెల్లడించారు. సహాయం చేయకున్నా పర్వాలేదు కానీ కీడు చేసేందుకు అనవసరంగా బీఆర్ఎస్ కార్యకర్తల జోలికి వస్తే సహించేది లేదని ఆయన హెచ్చరించారు. అనంతరం బీఆర్ఎస్ నాయకులు కార్యకర్తల యోగక్షేమాలను తెలుసుకున్నారు.మానవతా దృక్పథంతో ప్రజల కష్టాలను తెలుసుకొని స్పందించిన మాజీ ఎమ్మెల్యేకు బాధిత కుటుంబంతోపాటు గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు. ఎవరూ ఏ కష్టంలో ఉన్న రాజకీయాలకతీతంగా స్పందించే మనసత్వం కలిగిన గొప్ప నాయకుడు మాజీ ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్ రెడ్డి అని వారు కొనియాడారు. ఈ సందర్భంగా వారితోపాటు మాజీ ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## బీజేపీ-రాహుల్‌గాంధీ నాటకాన్ని నమ్మొద్దు.. బీహార్ ఓటర్లకు ప్రశాంత్ కిషోర్ హెచ్చరిక



బీహార్ ఓటర్ల ను ప్రతిపక్ష కాంగ్రెస్ , అధికార బీజేపీ పార్టీలు తప్పుదోవ పట్టిస్తున్నాయని ఎన్నికల వ్యూహకర్త, జన్ సూరజ్ పార్టీ అధినేత ప్రశాంత్ కిశోర్ విమర్శించారు. ఆ రెండు పార్టీలు ప్రజలు ఎదుర్కొంటున్న నిజమైన సమస్యలను వదిలేసి 'ఓట్ చోరీ ' పైనే పరస్పరం ఆరోపణలు చేసుకుంటున్నాయని మండిపడ్డారు.కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ ఆర్జేడీ సూచనల ప్రకారమే నడుచుకుంటున్నారని, బీహారీల సమస్యలపై మాత్రం ఆయన దృష్టి పెట్టడంలేదని ప్రశాంత్ కిషోర్ ఆరోపించారు. ఎన్నికల వేళ రాహుల్ గాంధీని ప్రధాని నరేంద్ర మోదీ, ప్రధాని నరేంద్ర మోదీని రాహుల్ గాంధీ పరస్పరం విమర్శించుకుంటున్నారని ప్రశాంత్ కిషోర్ చెప్పారు. అదంతా ఆ రెండు పార్టీలు ఆడుతున్న నాటకమని, ఆ నాటకం ఉచ్చులో మీరు పడొద్దని ప్రజలకు పిలుపునిచ్చారు.పేదరికం, నిరుద్యోగం, వలసలు, సరైన విద్యా సౌకర్యాలు లేకపోవడం లాంటివి బీహార్‌లో అసలైన సమస్యలని, ప్రధాన పార్టీలు ఈ సమస్యలను గాలికి వదిలేశాయని ప్రశాంత్ కిశోర్ విమర్శించారు. ప్రజల సమస్యలను పరిష్కరించేందుకే ప్రధాన పార్టీలకు ప్రత్యామ్నాయంగా తాను 'జన్ సూరజ్ పార్టీ' ని స్థాపించానని చెప్పారు.

## పెళ్లి మండపంలో పంచముఖ వినాయకుడు



శ్రీకాళహస్తి(ప్రశ్న న్యూస్) శ్రీకాళహస్తిలో కైకాల వారి పెళ్లి మండపం నందు గత 25 సంవత్సరములుగా వినాయక చవితి మహోత్సవ కార్యక్రమం కైకాల వారి సంఘం వారి ఆధ్వర్యంలో జరుపుతున్నారు ఈ సంవత్సరము పంచముఖ వినాయకుడు ప్రతిష్టిస్తున్నాము ఈరోజు స్థానిక ఎమ్మెల్యే శ్రీ బొజ్జల సుధీర్ రెడ్డి ని ఈ మహోత్సవానికి ఆహ్వానించినాము వినాయక చవితి నాడు రండి అని పై కార్యక్రమం 27.8.25 నుండి 4.9.25 వరకు జరుగును కావున ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి భక్తులు కార్యక్రమాన్ని జయప్రదం చేయవలసిందిగా కోరడమైనది. చెంబెడు మరియు 14 గ్రామాల వారు పాల్గొంటారు.

## జిల్లా కాంగ్రెస్ పార్టీ నూతన కార్యాలయం ప్రారంభం



మేడ్చల్ (ప్రశ్న న్యూస్) మేడ్చల్ సబ్ రిజిస్ట్రేషన్ కార్యాలయం పక్కన జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయాన్ని తెలంగాణ రాష్ట్ర ప్రదేశ్ కమిటీ వ్యవహారాల ఇంచార్జి మీనాక్షి నటరాజన్, పిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్, రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ చేతుల మీదుగా ప్రారంభించారు. అంతకు ముందు జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు హరివర్ధన్ రెడ్డి ఏర్పాటుచేసిన ప్రచార రథాలను మీనాక్షి నటరాజన్ ప్రారంభించారు. అనంతరం తెలంగాణ రాష్ట్ర పిసిసి అధ్యక్షులు ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్, రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ తో కలిసి కాంగ్రెస్ పార్టీ జెండాను ఆవిష్కరించారు. అనంతరం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో తెలంగాణ రాష్ట్ర పిసిసి అధ్యక్షులు ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ నరేంద్ర మోడీ ఓట్లు చోరీ చేసి నాలుగు సార్లు అధికారంలోకి వచ్చారని ఆరోపించారు. తమ పార్టీకి అనుకూలంగా లేని ఓట్లను తొలగించి పార్టీకి అనుకూలంగా ఉన్న ఓటును ఓటర్ జాబితాలో చేర్పించి లబ్ధి పొంది నాలుగు సార్లు అధికారంలోకి వచ్చారని ఆరోపించారు. నరేంద్ర మోడీ ఓట్ల చోరీ పై ప్రజలకు అవగాహన కల్పించేందుకు రాహుల్ గాంధీ చేస్తున్న పాదయాత్రకు ప్రతి ఒక్కరు మద్దతు ఇవ్వాల్సిన అవసరం ఉందని తెలిపారు. రాష్ట్రంలో గతంలో ఎన్నడు జరగనంత అభివృద్ధి సీఎం రేవంత్ రెడ్డి హయాంలో జరుగుతుందని , అభివృద్ధి, సంక్షేమం సమపాలలో ఉందని పేర్కొన్నారు.ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను నెరవేర్చేందుకు కృషి చేస్తున్నారని తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ప్రదేశ్ కమిటీ వ్యవహారాల ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్ మాట్లాడుతూ మోడీ ఓట్ల చోరీ విషయంలో ప్రజలకు అవగాహన కల్పించేందుకు రాహుల్ గాంధీ చేస్తున్న పాదయాత్రకు ప్రతి ఒక్కరూ పద్ధతి ఇవ్వాలన్నారు. ఇదేవిధంగా మేడ్చల్ మల్కాజిగిరి జిల్లాలో ఓట్ల చోరీ వ్యవహారాన్ని ప్రజలలోకి తీసుకెళ్లేందుకు ప్రచార రథాలను ఏర్పాటు చేసిన డిసిసి అధ్యక్షులు హరి వర్ధన్ రెడ్డిని అభినందించారు. రాష్ట్రంలో డిసిసి,పిసిసి కమిటీలను సమన్వయ పరిచి రాష్ట్రంలో పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్న ప్రభాకర్ ఎమ్మెల్సీ పట్నం మహేందర్రెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు హరివర్ధన్ రెడ్డి, మేడ్చల్ నియోజకవర్గం ఇంచార్జ్ తోటకూర వజ్రేష్ యాదవ్, మేడ్చల్ మాజీ ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి, కుత్బుల్లాపూర్ మాజీ ఎమ్మెల్యే కూడా శ్రీశైలం గౌడ్, కుత్బుల్లాపూర్ ఇంచార్జ్ హనుమంత్ రెడ్డి, మేడ్చల్ మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వేముల శ్రీనివాస్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు రమణారెడ్డి, మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ మర్రి దీపిక నరసింహారెడ్డి, ఇతర కాంగ్రెస్ నేతలు మాజీ కౌన్సిలర్లు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## వేములవాడలో రోడ్డు విస్తరణ పనులకు శంకుస్థాపన

**- ఆలయ అభివృద్ధి కి ప్రజా ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ**

**- ప్రభుత్వ విప్ : ఆది శ్రీనివాస్**



వేములవాడ (ప్రశ్న న్యూస్)వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయానికి మూలవాగు నుంచి రహదారి విస్తరణ పనులకు ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ శంకుస్థాపన చేశారు. రూ.6.50 కోట్లతో 80 ఫీట్ల వెడల్పుతో రహదారి నిర్మించనున్నారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ సందీప్



కుమార్ ఝా, ఎస్పీ మహేష్ బి గితే, గ్రంథాలయ సంస్థ చైర్మన్ నాగుల సత్యనారాయణ గౌడ్ పాల్గొన్నారు.ఆలయ అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ చూపుతుందని, ఇప్పటికే రూ.150 కోట్లు కేటాయించిందని ఎమ్మెల్యే తెలిపారు. రహదారి వెడల్పులో భూములు కోల్పోయిన వారికి 2013 భూసేకరణ చట్టం ప్రకారం పరిహారం చెల్లించామని పేర్కొన్నారు. త్వరలోనే రూ.76 కోట్లతో ఆలయ మొదటి దశ పనులు, రూ.35 కోట్లతో అన్నదాన సత్రం నిర్మాణం ప్రారంభిస్తామని విప్ ఆది శ్రీనివాస్ వెల్లడించారు.

# వేములవాడలో 6.5 కోట్లతో రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన

**- రాజన్న ఆలయ అభివృద్ధికి ప్రత్యేక ప్రణాళికలు**

**- వేములవాడ ను టెంపుల్ సిటీగా అభివృద్ధి చేస్తాం**

**-రాష్ట్ర ప్రభుత్వ విప్ : ఆది శ్రీనివాస్**





వేములవాడ (ప్రశ్న న్యూస్)వేములవాడ పట్టణంలో ములవాగు బ్రిడ్జి నుంచి రాజన్న ఆలయం వరకు సుమారు 6 కోట్ల 50 లక్షల రూపాయలతో రోడ్డు నిర్మాణ పనుల శంకుస్థాపన ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా, జిల్లా ఎస్పీ మహేష్ బి. గితే, జిల్లా గ్రంథాలయ చైర్మన్ నాగుల సత్యనారాయణ, ఆలయ ఈవో రాధ భాయి, మార్కెట్ కమిటీ చైర్మన్లు రొండి రాజు, చెలకల తిరుపతి, మున్సిపల్ కమిషనర్ అన్వేష్ తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ,రాష్ట్రంలో ప్రజాప్రభుత్వం ఏర్పడిన వెంటనే వేములవాడ అభివృద్ధికి ప్రత్యేక ప్రణాళికలు సిద్ధం చేశామని తెలిపారు.గతంలో ఇచ్చిన హామీలను విస్మరించిన ప్రభుత్వాల బదులు, ఇప్పుడు అభివృద్ధి క్షేత్రస్థాయిలో జరుగుతోందని అన్నారు.వేములవాడ రాజన్న ఆలయ అభివృద్ధి కోసం 150 కోట్ల రూపాయలు బడ్జెట్‌లో కేటాయించామని, త్వరలోనే 76 కోట్లతో ఆలయ అభివృద్ధి మొదటి దశ పనులు ప్రారంభం కానున్నాయని వెల్లడించారు.35 కోట్లతో అన్నదాన సత్రం నిర్మాణానికి టెండర్లు పూర్తయ్యాయని, త్వరలో పనులు మొదలవుతాయని తెలిపారు.రోడ్డుకి ఇరువైపులా డ్రైనేజీ నిర్మాణం, అధునాతన లైటింగ్ సిస్టం ఏర్పాటవుతుందని చెప్పారు. అదనంగా, భూసేకరణలో భూములు కోల్పోయిన నిర్వాసితులకు 2013 చట్టం ప్రకారం నష్టపరిహారం చెల్లించామని, వారి త్యాగాన్ని ఎల్లప్పుడూ గుర్తుంచుకుంటామని పేర్కొన్నారు.2014 ముందు రాజన్న ఆలయం ఎలా ఉంటే, గత పది సంవత్సరాల్లో కూడా అలాగే ఉందని విమర్శించారు.గత ప్రభుత్వం పెద్ద ఎత్తున వాగ్దానాలు చేసి అమలు చేయలేదని ఆరోపించారు. ప్రజా ప్రభుత్వంలో రాజన్న ఆలయాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తామని హామీ ఇచ్చారు.ప్రస్తుతం ప్రారంభించిన పనులు ప్రభుత్వం అభివృద్ధి పట్ల ఉన్న నిబద్ధతకు నిదర్శనమని తెలిపారు. త్వరలోనే వేములవాడ పట్టణాన్ని టెంపుల్ సిటీగా అభివృద్ధి చేస్తామని అన్నారు.ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున రాజన్న భక్తులు, పట్టణ ప్రజలు పాల్గొన్నారు.

## కమ్యూనిస్టు పోరాటాలకు ఊపిరి పోసిన సురవరం సేవలు చిరస్మరణీయం

**- సురవరం ఆశయ సాధనకు కృషి చేద్దాం - నాయకుల ప్రతిజ్ఞ**

**- సీపీఐ పార్టీ వేములవాడ నియోజకవర్గ ఇంచార్జ్ : కదారి రాములు**

**- వేములవాడలో సిపిఐ ఆధ్వర్యంలో సురవరం సుధాకర్ రెడ్డి కి ఘన నివాళులు**



వేములవాడ (ప్రశ్న న్యూస్) రాజన్న సిరిసిల్ల జిల్లా, వేములవాడలోని మహాలక్ష్మి వీధిలో ఉన్న భవన నిర్మాణ కార్మిక సంఘం గుమ్మి పుల్లయ్య భవన్‌లో సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో జాతీయ నాయకుడు సురవరం సుధాకర్ రెడ్డి కి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమానికి సిపిఐ వేములవాడ నియోజకవర్గ ఇంచార్జి కడారి రాములు అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా రాములు మాట్లాడుతూ, "సురవరం సుధాకర్ రెడ్డి 1998, 2004లో రెండు సార్లు నల్గొండ ఎంపీగా పనిచేశారు. 2012 నుండి 2019 వరకు సిపిఐ జాతీయ ప్రధాన కార్యదర్శిగా కీలక బాధ్యతలు నిర్వహించారు. విద్యార్థి దశలోనే ఆయన అనేక పోరాటాలు చేశారు. పేదల హక్కుల కోసం జీవితాంతం కృషి చేశారు. సురవరం ప్రతాప్ రెడ్డి ఆశయాలను కొనసాగించారు. తుదిశ్వాస వరకు ఎర్రజెండా పోరాటాలకు తన ఊపిరి అర్పించారు. ఆయన ఎత్తిన ఎర్రజెండాను మనమందరం భుజాన మోస్తూ, ఆయన అడుగుజాడల్లో నడుస్తాం" అని ప్రతిజ్ఞ చేయించారు.. ఈ కార్యక్రమంలో శ్రీరాముల నర్సయ్య, కోకపెల్లి శాంతా, పండుగ పోచమల్లు, పండుగ చంద్రయ్య, ఆకుల ఆంజనేయులు, దప్పు శ్రీను, లాల శ్రీను, దుర్గయ్య, పెంట రాజేశం తదితర సిపిఐ నాయకులు పాల్గొన్నారు.

## బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సన్నారెడ్డి దయాకర్ రెడ్డికి ఘన స్వాగతం



నెల్లూరు బ్యూరో ( ప్రశ్న న్యూస్) నాయుడుపేటలో బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సన్నారెడ్డి దయాకర్ రెడ్డికి ఘన స్వాగతం లభించింది. బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా రెండవసారి నియమితులైన సన్నా రెడ్డి దయాకర్ రెడ్డి నాయుడుపేటకు విచ్చేసిన సన్నారెడ్డి దయాకర్ రెడ్డికి బిజెపి పట్టణ అధ్యక్షులు పాపారెడ్డి రాజశేఖర్రెడ్డి ఆధ్వర్యంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు,



అభిమానులు భారీ ఎత్తున స్వాగతం పలికారు. బిజెపి జెండాలు, బ్యానర్లతో పట్టణమంతా కళకళలాడింది. ఈ సందర్భంగా పట్టణంలో భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. ముందుగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అదేవిధంగా గ్రామ దేవత పోలేరమ్మకు పూజలు నిర్వహించారు. పాత బస్టాండ్ సెంటర్ వద్ద నుంచి ప్రారంభమైన బైక్ ర్యాలీ ప్రధాన వీధుల గుండా సాగింది. ర్యాలీలో వందలాది మంది బిజెపి కార్యకర్తలు, నాయకులు పాల్గొన్నారు. సన్నారెడ్డి దయాకర్ రెడ్డి బైక్ ర్యాలీలో పాల్గొని కార్యకర్తలను ఉత్సాహపరిచారు. బిజెపి జెండాలు, నినాదాలతో ర్యాలీ అట్టహాసంగా సాగింది. పార్టీ శ్రేణులను ఉద్దేశించి సన్నారెడ్డి దయాకర్ రెడ్డి ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో ఓజిలి బిజెపి మండల అధ్యక్షులు బి. పవన్ కుమార్, మాజీ మండల అధ్యక్షులు వరప్రసాద్, కురుగొండ సొసైటీ డైరెక్టర్ రవీంద్ర రాజు, శేషయ్య, చిలమాను చేను సర్పంచ్ సాయిరాం, ఉపాధ్యక్షులు జగదీశ్, గోపాల్, గురుమస్థాన్, గోవర్ధన్, అనిల్, మనోహర్, తదితరులు పాల్గొన్నారు.

## ఎవరైనా ర్యాగింగ్ కు పాల్పడితే కఠిన చర్యలు తప్పవు

**- పోలీస్ కమిషనర్ పి. సాయి చైతన్య వెల్లడి**

**- పాఠశాలలు, కాలేజీల్లో ర్యాగింగ్‌కు పాల్పడితే తీవ్ర పరిణామాలు**



నిజామాబాద్(ప్రశ్న న్యూస్)నిజామాబాదు జిల్లాలో టౌన్ 1పోలీస్ స్టేషన్ పరిధిలో పలువురిపై కేసు నమోదు చేశారు, పాఠశాలల్లో, కాలేజీల్లో ర్యాగింగ్‌కు పాల్పడితే తీవ్ర పరిణామాలు తప్పవని నిజామాబాదు పోలీస్ కమిషనర్ పి. సాయి చైతన్య, ఐ.పి.ఎస్.స్పష్టం చేశారు. విద్యాసంస్థల పరిధిలో శాంతి భద్రతలను భంగపెట్టే రీతిలో ప్రవర్తించిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు.విద్యార్థులు ఒకరిని ఒకరు గౌరవిస్తూ, హింసకు దూరంగా ఉండాలని సూచించారు.ర్యాగింగ్‌కు గురయ్యే విద్యార్థులు తక్షణమే తమ బాధను సంబంధిత అధికారులకు లేదా పోలీసులకు తెలియజేయాలని కోరారు. టౌన్ 1 పోలీస్ స్టేషన్ కు సంబందించిన కేసు వివరాలు ఫిర్యాది అయిన గౌరవరం రాహుల్ రెడ్డి తండ్రి శ్రీనివాస్ రెడ్డి, వయసు 22 సం. కులం రెడ్డి, వృత్తి (ఏం బి బి ఎస్) స్టూడెంట్ , ప్రస్తుత నివాసం వీక్లీ మార్కెట్, నిజామాబాద్ అను నతను నిజామాబాద్ మెడికల్ కాలేజ్ లో 2021 నుండి (ఏం బి బి ఎస్) చేస్తున్నాడు. ఇతను డే కాలర్స్ గా ఉన్నందున ఇతని సీనియర్ అయిన సాయిరాం పవన్ మొదటి సంవత్సరం నుండి బూతు మాటలు ఇటుచూ ర్యాగింగ్ చేసేవారు.రాహుల్ రెడ్డి ప్రస్తుతం ఫైనల్ ఇయర్ ఇతని యొక్క సీనియర్ అయిన సాయిరాం పవన్ ఇతని యొక్క అటెండెన్స్ రిజిస్టర్ తీసుకొని ఐదు రోజులు రానట్టు రిజిస్టర్లో ఆబ్సెంట్ వేశాడు. ఈ విషయం గురించి అడిగితే నీవు ఎవడ్రా అడగటానికి అని బెదిరించాడు. ఇట్టి విషయాన్ని జూనియర్,సీనియర్స్ గా రెండు బ్యాచులుగా విడదీసి గొడవగా సృష్టించాడు, దీన్ని ఆసరాగా తీసుకొని రాబోయే గణేష్ నిమజ్జనాన్ని ఎలా నిర్వాసిస్తారో చూస్తాము అంటూ బెదిరించి, చివరకు నిన్న సాయంత్రం నాతోటి స్నేహితులతో ఫోన్ చేయించి పిలిపించి సెటిల్ చేసుకుందామని రాహుల్ రెడ్డి ని మెడికల్ హాస్టల్ కు పిలిపించినాడు,రాహుల్ రెడ్డి స్నేహితులతో కలిసి హాస్టల్ కు వెళ్లేసరికి అక్కడ సుమారు 15 మంది సీనియర్స్ ఉన్నారు. వీళ్ళు నన్ను మళ్ళీ ర్యాగింగ్ చేసే విధంగా గోడకుర్చీ, జి. ఎం.సి. సెల్యూట్ చేయించి అతని బయోడేటా పలుమార్లు చెప్పించారు, బట్టలు విప్పించి బయట తిప్పిస్తామని బెదిరించారు, స్నేహితులు ఆపడానికి మధ్య వస్తే వాళ్లను కూడా కొడతామని బెదిరించినారు. ఇదే మాదిరిగా సాయిరాం పవన్, శ్రావణ్, సాత్విక్ హృదయ పాల్,అభినవ్ పెద్ది,ఆదిత్య అనే సీనియర్స్ కలిసి రాహుల్ రెడ్డిని చేతులతో కొట్టి కాలేజీలో ఎలా ఉంటావో ఎలా తిరుగుతావో ఎలా పాస్ అవుతావో చూస్తాము అంటూ భయభ్రాంతులకు గురి చేయగా వారి నుండి తప్పించుకోని హాస్టల్ నుండి పారిపోయి ఇంటికి వెళ్లి తనకు ప్రాణ రక్షణ కల్పించగలరని దరఖాస్తు ఇవ్వగా ఇట్టి దరఖాస్తుపై కేసు నమోదు పరిచి పరిశోధన ప్రారంభించినది. భవిష్యత్తులో ఇలాంటి ర్యాగింగ్ కి ఎవరైనా పాల్పడితే వారి పైన కఠిన చర్యలు ఉంటాయని తెలియజేయడం జరుగుతుంది. కావున ఎవరైనా ర్యాగింగ్ చేస్తున్నట్లు తెలిసిన లేదా గమనించిన లేదా ర్యాగింగ్ కు సహకరించిన వారి సమాచారము దగ్గరలోని పోలీస్ స్టేషన్ వారికి లేదా డయల్ 100 కు లేదా పోలీస్ కంట్రోల్ రూమ్ నెంబర్ 8712659700 కు సమాచారాన్ని అందించగలరు.సమాచారం ఇచ్చిన వారి పేర్లు గోప్యంగా ఉంచబడును.

## చొప్పదండి ఎమ్మెల్యే సత్యం భేషరతుగా బహిరంగంగా క్షమాపణలు చెప్పాలి

**- రైతుల సమస్యలపై ప్రశ్నిస్తే అరెస్టులా?**

**- కాంగ్రెస్ వైఖరిపై బీఆర్ఎస్ ఆగ్రహం - రైతులకు అండగా ఉంటాం**

**- బూతు పురాణంలో డాక్టరేట్ అందుకున్నారా ఎమ్మెల్యే సత్యం?**

**- తన స్థాయిని విస్మరించి మాట్లాడుతున్న ఎమ్మెల్యే సత్యం**

**- ఇలాంటి ఘటనలు పునరావృతమైతే రాష్ట్రవ్యాప్తంగా ఆందోళనలు**

**- బీఆర్ఎస్ పార్టీ జిల్లా సీనియర్ నేత : అనుముల భాస్కర్**



బోయినిపల్లి (ప్రశ్న న్యూస్) రాజన్న సిరిసిల్ల జిల్లా రైతులు యూరియా కొరతతో పాటు అనేక ప్రజా సమస్యలతో ఇబ్బందులు పడుతుండగా, కాంగ్రెస్ ప్రభుత్వం ఈ సమస్యలపై స్పందించకపోవడాన్ని బీఆర్ఎస్ పార్టీ ప్రశ్నిస్తోంది. అయితే ఈ నేపథ్యంలో చోటుచేసుకున్న మరో పరిణామం పెద్ద దుమారాన్ని రేపింది.బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్,మాజీ మంత్రి, సిరిసిల్ల ఎమ్మెల్యే కల్వకుంట్ల తారక రామారావుపై చొప్పదండి శాసనసభ్యులు డాక్టర్ మేడిపల్లి సత్యం అసభ్య పదజాలంతో దూషించిన ఘటనపై బీఆర్ఎస్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. "ప్రజా సమస్యలపై చర్చించడం ఒక విషయం, కానీ ప్రజా ప్రతినిధి స్థాయిని మరిచి విచక్షణారహిత వ్యాఖ్యలు చేయడం మరో విషయం. అసభ్యకర భాష వాడడం ప్రజాస్వామ్యానికి తగదు" అని బీఆర్ఎస్ పార్టీ రాజన్న సిరిసిల్ల జిల్లా సీనియర్ నాయకులు అనుముల భాస్కర్ మండిపడ్డారు.ఈ సందర్భంగా భాస్కర్ మాట్లాడుతూ, "యూరియా కొరత వంటి సమస్యలపై కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తే,అక్రమ కేసులు పెట్టి,అరెస్టులు చేస్తారా? ఇది అంగీకారయోగ్యం కాదు.రైతులకు న్యాయం జరిగేవరకు ఉపేక్షించేది లేదని, రైతాంగానికి అండగా ఉంటామని అన్నారు.చొప్పదండి ఎమ్మెల్యే సత్యం తన స్థాయిని విస్మరించి వ్యాఖ్యానించారని, బూతు పురాణంలో డాక్టరేట్ అందుకున్నారా ఎమ్మెల్యే సత్యం అని ఎద్దేవా చేశారు. కేటీఆర్ పై పరుష పదజాలంతో మాట్లాడిన చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం వెంటనే భేషరతుగా బహిరంగంగా క్షమాపణలు చెప్పాలి. లేకపోతే బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా తీవ్ర ఆందోళనలు చేస్తాం. ఇలాంటి ఘటనలు పునరావృతం అయితే మరింత తీవ్రమైన ఉద్యమాలకు సిద్ధంగా ఉండాలి" అని అనుముల భాస్కర్ ప్రజా ప్రభుత్వాన్ని హెచ్చరించారు.



# కెరీర్‌లోనే ది బెస్ట్‌గా

యువ హీరో హవీష్ కథానాయకుడిగా నక్కిన త్రినాథరావు దర్శకత్వంలో 'నేను రెడీ' అనే సినిమా రూపొందుతున్నది. కావ్య థాపర్ ఇందులో హీరోయిన్. నిఖిల కోనేరు నిర్మాత. నిర్మాణంలో ఉన్న ఈ సినిమా నుంచి కావ్య థాపర్ పోస్టర్‌ని మేకర్స్ విడుదల చేశారు. ఈ సినిమాలోని తన పాత్ర ఆడియన్స్‌ని ఆకట్టుకుంటుందని, తన కెరీర్‌లోనే ది బెస్ట్‌గా ఈ సినిమా నిలుస్తుందని కావ్య చెబుతున్నారు. ప్రస్తుతం ఈ సినిమా షూటింగ్ శరవేగంగా జరుగుతున్నది. శ్రీలక్ష్మి, గోపరాజు రమణ, హరి తేజ, మహతి, రూప లక్ష్మి, జయవాణి, మాణిక్‌రెడ్డి, బలగం సత్యనారాయణ, రోహన్ రాయ్ తదితరులు ఇతర పాత్రలు పోషిస్తున్న ఈ చిత్రానికి కథ, మాటలు: విక్రాంత్ శ్రీనివాస్, కెమెరా: నిజార్ షఫీ, సంగీతం: మిక్కీ జె.మేయర్, నిర్మాణం: హార్నిక్స్ ఇండియా ఎల్ ఎల్ పి.

# 'పరమ్ సుందరి'లో తన పాత్రపై విమర్శలు... జాన్వీ కపూర్ స్పందన



బాలీవుడ్ యువ నటి జాన్వీ కపూర్ తన తాజా చిత్రం 'పరమ్ సుందరి' విషయంలో ఎదురవుతున్న విమర్శలపై స్పందించారు. కేరళ నేపథ్యంలో సాగే ఈ సినిమాలో మలయాళీ యువతి పాత్రలో ఉత్తరాదికి చెందిన జాన్వీ నటించడంపై సోషల్ మీడియాలో కొందరు అభ్యంతరం వ్యక్తం చేస్తున్నారు. ఈ ట్రోల్స్‌కు ఆమె తనదైన శైలిలో సమాధానమిచ్చారు. ఈ క్రమంలో తన తల్లి, దివంగత నటి శ్రీదేవిని గుర్తుచేసుకున్నారు.'పరమ్ సుందరి' సినిమా ప్రమోషన్లలో భాగంగా ఓ ఇంటర్వ్యూలో మాట్లాడిన జాన్వీ, "నేను మలయాళీ అమ్మాయిని కాదన్నది నిజమే. కానీ మా అమ్మ శ్రీదేవి కూడా మలయాళీ కాదు. అయినప్పటికీ ఆమె దక్షిణాది చిత్రాల్లో ఎంతో గొప్ప పేరు తెచ్చుకున్నారు. నాకు కేరళ సంస్కృతి అంటే ఎంతో ఇష్టం, మలయాళ సినిమాలకు నేను పెద్ద అభిమానిని" అని తెలిపారు. ఈ సినిమాలో తాను కేవలం మలయాళీగానే కాకుండా, తమిళ యువతిగా కూడా కనిపిస్తానని ఆమె స్పష్టం చేశారు. ఇది కేవలం వినోదం కోసం తీసిన చిత్రమని, ఇందులో భాగం కావడం సంతోషంగా ఉందని అన్నారు.ఇటీవల విడుదలైన 'పరమ్ సుందరి' ట్రైలర్ తర్వాత జాన్వీపై విమర్శలు మొదలయ్యాయి. "మలయాళ నటీమణులు అందుబాటులో లేరా?" అంటూ గాయని పవిత్రా మేనన్‌తో సహా పలువురు నెటిజన్లు ప్రశ్నించారు. ఈ నేపథ్యంలోనే జాన్వీ ఈ వ్యాఖ్యలు చేశారు.తుషార్ జలోటా దర్శకత్వం వహించిన ఈ చిత్రంలో సిద్ధార్థ్ మల్హోత్రా కథానాయకుడిగా నటిస్తున్నారు. కేరళకు చెందిన సుందరి దామోదరం పిళ్లై (జాన్వీ), దిల్లీకి చెందిన పరమ్ సచ్‌దేవ్ (సిద్ధార్థ్) మధ్య సాగే ప్రేమకథే ఈ సినిమా. ఆగస్టు 29న ఈ చిత్రం ప్రేక్షకుల ముందుకు రానుంది. ట్రైలర్‌లో జాన్వీ చెప్పిన "కేరళ.. మలయాళం మోహన్ లాల్, తమిళనాడు.. తమిళ్ రజనీకాంత్, ఆంధ్ర.. తెలుగు అల్లు అర్జున్" అనే డైలాగ్ బాగా ప్రాచుర్యం పొందింది.



# విజువల్ వండర్‌గా జటాధర

సుధీర్‌బాబు, సోనాక్షి సిన్హా ప్రధాన పాత్రల్లో నటిస్తున్న సూపర్ నాచురల్ మైథలాజికల్ థ్రిల్లర్ 'జటాధర'. ఈ పాన్ ఇండియా ద్విభాషా చిత్రానికి వెంకట్ కల్యాణ్, అభిషేక్ జైస్వాల్ దర్శకత్వం వహించారు. పౌరాణిక ఇతివృత్తాలతో గ్రేట్ సినిమాటిక్ ఎక్స్‌పీరియన్స్‌ని ఈ సినిమా అందివ్వబోతున్నదని మేకర్స్ చెబుతున్నారు. ఇందులో 'సితార' అనే కీలక పాత్ర పోషిస్తున్నారు నటి దివ్య ఖోస్లా. ఆమె లుక్‌ను శనివారం మేకర్స్ విడుదల చేశారు. ఈ ఏడాది మోస్ట్ అవైటెడ్ థియేట్రికల్ రిలీజుల్లో 'జటాధర' ఒకటి కానున్నదని, బౌండరీలు చెరిపేసే కాన్సెప్ట్‌తో ఈ సినిమా తెరకెక్కుతున్నదని నిర్మాతలు ఉమేష్‌కుమార్ బన్సాల్, ప్రేర్ణా అరోరా అన్నారు. దేశంలోనే ఓ మైథలాజికల్ ఎపిక్‌గా ఈ సినిమా నిలుస్తుందని మేకర్స్ చెబుతున్నారు.

# సరైన సమయంలో రాజకీయాల్లోకి వస్తా

## నారా రోహిత్ కీలక వ్యాఖ్యలు



నారా రోహిత్ పొలిటికల్ ఎంట్రీపై ఇటీవల ఏపీ రాజకీయాల్లో చర్చ జరుగుతోంది. చంద్రబాబు ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలోనే ఆయన రాజకీయాల్లోకి వస్తారనే ప్రచారం జోరుగా సాగుతోంది. ఈ నేపథ్యంలోనే నారా రోహిత్ స్పందించారు. తాను పొలిటికల్ ఫ్యామిలీ నుంచి వచ్చానని ఆయన గుర్తుచేశారు. సరైన సమయంలోనే రాజకీయాల్లోకి వస్తానని స్పష్టం చేశారు.నారా రోహిత్ నటించిన సుందరకాండ సినిమా ఈ నెల 27వ తేదీన విడుదల కానుంది. ఈ సినిమా ప్రమోషన్‌లో భాగంగా సుందరకాండ టీమ్ ఇవాళ తిరుపతిలో పర్యటించింది. ఈ సందర్భంగా పొలిటికల్ ఎంట్రీపై మీడియా అడిగిన ప్రశ్నకు నారా రోహిత్ సమాధానమిచ్చారు. సరైన సమయంలో తన పొలిటికల్ ఎంట్రీ ఉంటుందని బదులిచ్చారు. కూటమి ప్రభుత్వం సుపరిపాలన అందిస్తోందని తెలిపారు. ఇచ్చిన హామీలన్నీ అమలు చేస్తున్నారని పేర్కొన్నారు. ఇంకా ఏపీలో ఉద్యోగ అవకాశాలు రావాల్సి ఉందని చెప్పారు. నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పించడానికి సీఎం చంద్రబాబు ప్రయత్నిస్తున్నారని తెలిపారు. జూనియర్ ఎన్టీఆర్‌పై అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుబాటి ప్రసాద్ చేసిన వ్యాఖ్యలపైనా నారా రోహిత్‌ను మీడియా ప్రశ్నించగా.. దాన్ని దాటవేశారు. ఎన్టీఆర్ ఆడియో లీక్ వ్యవహారం గురించి నాకు తెలియదంటూ చెప్పుకొచ్చారు. ఇక సుందరకాండ సినిమా గురించి నారా రోహిత్ చెబుతూ.. ఈ సినిమాలో లవర్ బాయ్‌గా నటించానని తెలిపారు. ఈ సినిమాతో హీరోయిన్ శ్రీదేవి రీఎంట్రీ ఇస్తుందని.. ఆమె నటన అందరికీ నచ్చుతుందని ధీమా వ్యక్తం చేశారు.

# రూ.278 కోట్లు..

## బాక్సాఫీస్‌పై 'మహావతార్ నరసింహ' విధ్వంసం




హిందూ పురాణాల నేపథ్యంతో రూపొందిన యానిమేటెడ్ చిత్రం 'మహావతార్ నరసింహ' బాక్సాఫీస్ వద్ద భారీ విజయాన్ని సాధించింది. కన్నడలో అగ్ర నిర్మాణ సంస్థ అయిన హొంబలే ఫిల్మ్స్ నిర్మించిన ఈ చిత్రం భారతీయ బాక్సాఫీస్ వద్ద రికార్డులు సృష్టిస్తోంది. ఇటీవల విడుదలైన ఈ సినిమా కన్నడతో పాటు తెలుగులో కూడా మంచి వసూళ్లు రాబట్టింది. తాజా సమాచారం ప్రకారం, ఈ చిత్రం 278 కోట్ల రూపాయలకు పైగా వసూలు చేసి, యానిమేటెడ్ చిత్రాల చరిత్రలో సరికొత్త రికార్డును నెలకొల్పింది.

హొంబలే ఫిల్మ్స్, క్లీమ్ ప్రొడక్షన్స్ కలిసి నిర్మించిన ఈ చిత్రం జూలై 25న విడుదలైంది. హిందూ పురాణాలలోని శ్రీమహావిష్ణువు దశావతారాలను ఆధారంగా చేసుకుని ఏడు భాగాలుగా రూపొందించే 'మహావతార్ సినిమాటిక్ యూనివర్స్'లో ఇది మొదటి భాగం. ఈ చిత్రానికి అశ్విన్ కుమార్ దర్శకత్వం వహించారు. ఈ భారీ విజయం యానిమేటెడ్ చిత్రాలకు భారతదేశంలో మంచి భవిష్యత్తు ఉందని నిరూపించింది.



# అందువల్లే నేను నటిగా ఎదగగలిగాను: రెజీనా

గత 20 ఏళ్ల తన సినీ ప్రయాణాన్ని గుర్తుచేసుకుంటూ ప్రముఖ నటి రెజీనా కసాండ్రా ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. "ఇన్ని భాషల్లో విభిన్నమైన అవకాశాలు రావడం నా అదృష్టం. వెనక్కి తిరిగి చూసుకుంటే ఎంతో సంతోషంగా ఉంది. మొదట్లో నాకు సరైన మార్గదర్శకులు ఎవరూ లేరు. ఎన్నో సందేహాలు, సవాళ్లు ఎదుర్కొన్నాను. కానీ, సొంతంగా ఒక్కో విషయం నేర్చుకున్నా. నటిగా అన్ని రకాల పాత్రలు చేయాలన్నదే నా కోరిక. నన్ను ఒకే రకమైన పాత్రలకు పరిమితం చేయకపోవడం వల్లే నటిగా ఎదగగలిగాను" అని రెజీనా వివరించారు.ఇక, కథ చెప్పే విధానం నిరంతరం అభివృద్ధి చెందే ఒక కళ అని, దానికి ఎప్పటికీ కాలం చెల్లదని ప్రముఖ నటి రెజీనా కసాండ్రా అభిప్రాయపడ్డారు. కాలానికి అనుగుణంగా రాణించాలంటే కళాకారులు తమను తాము నిరంతరం కొత్తగా ఆవిష్కరించుకోవడం ఎంతో ముఖ్యమని ఆమె అన్నారు. ప్రస్తుతం 'ది వైవ్స్' అనే హిందీ సినిమా షూటింగ్‌లో పాల్గొంటున్న ఆమె, ఐఏఎన్ఎస్ వార్తా సంస్థతో మాట్లాడుతూ తన కెరీర్, రాబోయే ప్రాజెక్టుల గురించి ఆసక్తికర విషయాలు పంచుకున్నారు.ప్రముఖ దర్శకుడు మధుర్ భండార్కర్ తెరకెక్కిస్తున్న 'ది వైవ్స్' చిత్రంలో రెజీనా ఒక ముఖ్య పాత్రలో నటిస్తున్నారు. బాలీవుడ్ స్టార్ హీరోల భార్యల జీవితాల్లోని గ్లామర్‌తో పాటు, వారి కష్టాలు, తెర వెనుక వాస్తవాలను ఆవిష్కరించే కథాంశంతో ఈ సినిమా రూపొందుతోంది. ఇప్పటికే ఈ సినిమా మొదటి షెడ్యూల్ చిత్రీకరణ పూర్తయింది. ఈ చిత్రంలో రెజీనాతో పాటు మౌనీ రాయ్, సోనాలి కులకర్ణి వంటి ప్రముఖ నటీమణులు కూడా నటిస్తున్నారు.ప్రస్తుతం తాను చేస్తున్న ఇతర ప్రాజెక్టుల గురించి కూడా రెజీనా ప్రస్తావించారు. తమిళంలో 'మూకుత్తి అమ్మన్ 2' సినిమా చేస్తున్నానని, దాంతో పాటు త్వరలోనే ఒక తెలుగు-తమిళ ద్విభాషా చిత్రం కూడా మొదలుకానుందని, ఆ ప్రాజెక్ట్ కోసం తాను ఎంతో ఉత్సాహంగా ఎదురుచూస్తున్నానని తెలిపారు.

# తన ఫిట్ నెస్ రహస్యం వెల్లడించిన శిల్పా శెట్టి



యాభై ఏళ్లు దాటినా ఇప్పటికీ స్లిమ్ గా, ఆరోగ్యంగా కనిపించడం వెనకున్న రహస్యాన్ని నటి శిల్పాశెట్టి తాజాగా వెల్లడించారు. ఆహారపుటలవాట్లే ప్రధాన కారణమని తెలిపారు. బరువు తగ్గాలనే ఉద్దేశంతో చాలామంది బ్రేక్ ఫాస్ట్ మానేస్తారు కానీ తానా తప్పు చేయనని శిల్పా వివరించారు. ఉదయం నిద్రలేచిన వెంటనే ఒక గ్లాస్ గోరువెచ్చని నీటిని తాగడంతో తన దినచర్య మొదలవుతుందని తెలిపారు.ఆ తర్వాత కాసేపటికి నాలుగు చుక్కల నోనీ జ్యూస్ తీసుకుంటానని చెప్పారు. ఆపై టేబుల్ స్పూన్ కొబ్బరి నూనెతో ఆయిల్ పుల్లింగ్ తప్పనిసరి అని వివరించారు. బ్రేక్‌ఫాస్ట్ లో సీజనల్ ఫ్రూట్స్, బాదం పాలు, మ్యూజ్లీ,ఉడికించిన గుడ్లు, మధ్యాహ్న భోజనంలో నెయ్యి తప్పనిసరని శిల్పాశెట్టి వివరించారు. అయితే, తాను పాటించే ఆహార అలవాట్లు అందరికీ సరిపడకపోవచ్చని హెచ్చరిస్తూ.. వైద్యుల సలహాతోనే డైట్, ఫిట్‌నెస్ రొటీన్ మార్చుకోవాలని సూచించారు.

# వాళ్లకి నడుము, బొడ్డు పిచ్చి ఉంది..

## సౌత్ ఇండస్ట్రీపై నటి సంచలన వ్యాఖ్యలు



సౌత్ ఫిల్మ్ ఇండస్ట్రీలో హీరోయిన్ల నడుము అందాలను, బొడ్డును చూపించే 'పిచ్చి' ఉందంటూ బాలీవుడ్ నటి డైసీ షా సంచలన వ్యాఖ్యలు చేసింది. ఒక కన్నడ సినిమాలో హీరోయిన్‌గా నటించిన టైంని గుర్తు చేసుకుంటూ తన అనుభవాలను పంచుకుంది. బాలీవుడ్ కంటే సౌత్‌లో బొడ్డు, నడుమును ఎక్కువగా చూపించడం చూశానని ఆమె చెప్పింది. ముఖ్యంగా, ఒకసారి తాను కన్నడ ఛానెల్ చూస్తుండగా, అందులో ఒక నటుడు హీరోయిన్ నడుముపై పండ్లు వేసి, ఆమె నడుముని సలాడ్‌గా మార్చాడని డైసీ చెప్పుకొచ్చింది. హీరోయిన్ల నడుము, పొట్టపై కెమెరా క్లోజప్ షాట్లు ఎక్కువగా పెట్టడం అన్ని ఇండస్ట్రీల్లో సాధారణమే అయినా, సౌత్‌లో అవి చాలా ఎక్కువగా ఉంటాయని ఆమె అభిప్రాయపడింది. డైసీ షా వ్యాఖ్యలపై సోషల్ మీడియాలో విభిన్న స్పందనలు వ్యక్తమవుతున్నాయి. గతంలో నటీమణులు తాప్సీ పన్ను మరియు పూజా హెగ్డే కూడా ఇలాంటి అంశాలపై తమ అభిప్రాయాలను పంచుకున్నారు.

# తెలంగాణ అర్చకుల సమాఖ్య రాష్ట్ర స్థాయి సమావేశం



తార్నాక(ప్రశ్న న్యూస్)గ్రామీణ ప్రాంత ధూప దీప నైవేద్య అర్చకులకు ఉద్యోగ భద్రత కల్పించాలని అర్చక జేఏసీ చైర్మన్ ఉపేంద్ర శర్మ అన్నారు. తెలంగాణ అర్చక సమాఖ్య ఆధ్వర్యంలో రాష్ట్ర కార్యవర్గ సమావేశం హబ్సిగూడ లో నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన జేఏసీ చైర్మన్ గంగ ఉపేంద్ర శర్మ మాట్లాడుతూ, "ప్రతి అర్చకుడు స్వతంత్రంగా ఎదగాలన్నారు. అర్చక సంఘాల్లో బీసీ వర్గాల వారికి పెద్దపీట వేశాం అన్నారు. తెలంగాణ అర్చక సమస్యల పరిష్కారానికి అనేక న్యాయ పోరాటాలు చేసి ఫలితాలు సాధించామని గుర్తు చేశారు.. ఆదాయం ఉన్న చోట దేవాదాయ శాఖ ఉంటుందని చామత్కరించారు. ఉమ్మడి రాష్ట్రంలోఅర్చక సమస్యలపై జరిగిన పోరాటాల ఫలితంగానే దూప దీప నైవేద్యం పథకం అమలులోకి వచ్చిందని తెలిపారు. మొదట 3600 ఆలయాలకు ఈ పథకం తీసుకురాగా, వేతనాలను రూ.2,500 నుండి రూ.6,000కు, ఆ తర్వాత రూ.10,000కు పెంచడం తమ ఉద్యమ ఫలితమని గంగు ఉపేంద్ర శర్మ చెప్పారు. ఎన్నికల మేనిఫెస్టోల్లో అర్చకుల సమస్యలను చేర్చిన ఘనత తమదేనని పేర్కొన్నారు. అర్చకులకు ఇన్సూరెన్స్ పథకం తీసుకురావాలని, ఈ మేరకు ప్రభుత్వంతో సంప్రదింపులు జరుగుతున్నాయని తెలిపారు.బ్రాహ్మణుల ఆత్మగౌరవం కోసం చేసిన పలు పోరాటాలను గుర్తుచేశారు. అర్చక వెల్ఫేర్ ఫండ్ ద్వారా చిన్న అర్చకులకు ప్రయోజనం చేకూర్చామని అన్నారు. 34వ సెక్షన్ ప్రకారం ఆలయాలకు ఆదాయం పెంచే దిశగా అర్చకులు కూడా కృషి చేయాలని, సహేతుకమైన డిమాండ్లతో ముందుకు రావాలని పిలుపునిచ్చారు. దూప దీప నైవేద్యం పథకంలో కొందరు డబ్బులు వసూలు చేయడం సరికాదని అన్నారు. భక్తుల మద్దతు పొందడానికి అర్చకులు సత్సంబంధాలు కొనసాగించాలన్నారు. ఈ సమావేశంలో అర్చకుల హక్కులు, సంక్షేమం, ఆలయాల అభివృద్ధిపై పలు కీలక తీర్మానాలు చేశారు.ఈ కార్యక్రమంలో అర్చక సమాఖ్య రాష్ట్ర అధ్యక్షులు గట్టు శ్రీనివాస్ చార్యులు,వర్కింగ్ ప్రెసిడెంట్ ఆనంద్ శర్మ, డిడిఎన్ అర్చక సమాఖ్య రాష్ట్ర అధ్యక్షులు పెరంబుదూరి శ్రీకాంత్ స్వామి, వర్కింగ్ ప్రెసిడెంట్ పెన్నా మోహన్ శర్మ, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శటగోపం శ్రీనివాస్ చార్యులు, ఏడబ్ల్యూఎఫ్ సభ్యుడు జక్కాపురం నారాయణ, పూర్వ అధ్యక్షులు శ్రీనివాస్ సుదర్శన్, ముఖ్య సలహాదారు శ్రీకోటి జలందర్ లు పాల్గొన్నారు.

## భీమేశ్వర ఆలయ పనులు వేగంగా పూర్తి చేయాలి

- ప్రభుత్వ విప్,వేములవాడ ఎమ్మెల్యే : ఆది శ్రీనివాస్
- భీమేశ్వర ఆలయంలో అభివృద్ధి పనులపై సమీక్ష
- హాజరైన జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా, ఎస్పీ మహేష్ బి గీతే



వేములవాడ (ప్రశ్న న్యూస్) వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి అనుబంధ ఆలయమైన శ్రీ భీమేశ్వర ఆలయంలో అభివృద్ధి పనులు వేగంగా పూర్తి చేయాలని అధికారులను ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ ఆదేశించారు.వేములవాడ శ్రీ రాజరాజేశ్వర ఆలయ విస్తరణ పనులు చేపట్టనున్న నేపథ్యంలో భీమేశ్వర ఆలయంలో కళ్యాణ మండపం, హెూమ, వ్రత మండపం, షెడ్ నిర్మాణం, క్యూ లైన్లు, సీసీ ఫ్లోరింగ్ పనులు చేపట్టడం జరుగుతున్నది భక్తులకు దర్శనం కోసం చేస్తున్న పనులపై ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా, ఎస్పీ మహేష్ బి గితే ఆదివారం కలిసి వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయ గెస్ట్ హౌస్ లో అధికారులు, కాంట్రాక్టర్లతో సమీక్ష సమావేశం నిర్వహించారు. అంతకుముందు రాజన్న దర్శనం చేసుకోగా, ఆలయ అర్చకులు స్వాగతం పలికారు. స్వామి వారిని విప్, కలెక్టర్, ఎస్పీ దర్శించుకొని, ప్రత్యేక పూజలు చేశారు.అనంతరం విప్ మాట్లాడుతూ సమ్మక్క సారక్క జాతర వస్తున్న నేపథ్యంలో రాజన్న భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని సూచించారు. పనులు వేగవంతం చేయాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.పనులలో అలసత్వం ప్రదర్శించవద్దని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈఓ రాధాభాయి,ఆలయ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## వేములవాడలో ఘనంగా ఆర్ఎస్ఎస్ విస్తృత స్వయం సేవకుల సమ్మేళనం

- సమాజ నిర్మాణం కోసం కృషి చేయాలి - ఆరెస్సెస్ నాయకులు



వేములవాడ (ప్రశ్న న్యూస్)రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ (ఆర్ఎస్ఎస్) శతాబ్ది ఉత్సవాల సందర్భంగా, వేములవాడ ఖండ విస్తృత స్వయం సేవకుల సమ్మేళనం ఆదివారం పట్టణంలోని ఆర్య వైశ్య సత్రం వాసవి కళ్యాణ మండపంలో అంగరంగ వైభవంగా జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఆర్ఎస్ఎస్ జిల్లా సంఘచాలక్ దురిశెట్టి నిరంజన్ చారి హాజరై స్వయం సేవకులను ఉద్దేశించి ప్రసంగించారు. ప్రధాన వక్తగా కరీంనగర్ విభాగ్ సహ కార్యవాహ కొంపల రాజన్న పాల్గొని, శతాబ్ది ఉత్సవాల సందర్భంగా నిర్వహించబోతున్న వివిధ కార్యక్రమాలు, ఉత్సవాల ప్రాముఖ్యతను వివరించారు.

అలాగే, ఒక కార్యకర్తగా సమాజ సేవా దృక్పథం, శక్తివంతమైన సమాజ నిర్మాణం కోసం చేపట్టాల్సిన కార్యక్రమాలపై స్వయం సేవకులకు మార్గదర్శనం చేశారు.ఈ సందర్భంగా ఖండ కార్యవాహ కొండం పుల్లారెడ్డి మాట్లాడుతూ, "సంఘం వివిధ క్షేత్రాల్లో సేవా కార్యక్రమాలను మరింత విస్తరించేందుకు స్వయం సేవకులు కృషి చేయాలి" అని అన్నారు.ఈ సమ్మేళనంలో సంఘానికి చెందిన వివిధ విభాగాల కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ప్రత్యేక అధికారుల పాలనలో పడకేసిన పారిశుద్ధ్యం

- చెత్తను తొలగించకపోతే డెంగు జ్వరాలు వ్యాపిస్తాయి

ధర్పల్లి( ప్రశ్న న్యూస్) నిజామాబాద్ జిల్లా ధర్పల్లి మండల కేంద్రం లో ప్రత్యేక అధికారుల పాలనలో పారిశుద్ధ్యం లోపించింది మురికి కాలువల నిండా చెత్త ప్లాస్టిక్ కవర్లు పేపర్లు పేరుకపోతున్నాయి దీనికంతటికి కారణం ప్రభుత్వం స్థానిక సంస్థల ఎన్నికలు వాయిదాలు వేసుకుంటూ వస్తుంది. కాబట్టి సర్పంచ్ వార్డ్ మెంబర్లు అంటూ లేకపోవడం మూలంగా ప్రత్యేక అధికారులను ఏర్పాటు చేసి పాలన నామమాత్రం సాగుతుంది. కాబట్టి ప్రభుత్వం తొందరగా స్థానిక ఎన్నికలు నిర్వహించి వారి గ్రామాన్ని వారే అభివృద్ధి చేసుకునే లాగా



మార్గం సుమగం చేయాలని కోరుతున్నారు. ఏ పనులు చేయకుండా ఉంచుకోవచ్చు కానీ పారిశుద్ధ్యం పట్టించుకోకపోతే



మురికి కాలువలో గుంతలలో ప్లాస్టిక్ కవర్లు పేపర్లు చెత్త ఉన్నచోట దోమలు ఏర్పడి డెంగ్యూ,విష జ్వరాలు వచ్చే అవకాశం ఉంటుంది. కాబట్టి పరిశుద్ధము కచ్చితంగా చేయాలంటూ ఆందోళన వ్యక్తం చేస్తున్న గ్రామస్తులు.

# బాడీబిల్డింగ్లో భారత్ నుంచి ప్రపంచ ఛాంపియన్లు రావాలి

**సినీ నటుడు అల్లు శిరీష్**
**అన్ని ఫిట్నెస్ వేదికలతో ఎంతో ఇష్టమైనది ఐ సి ఎన్**
**యువతకు విజ్ఞప్తి శరీరాన్ని తీర్చి దిద్దుకోవడానికి స్టెరాయిడ్లు అవసరం లేదు**
**'డెక్కన్ అప్రైజింగ్ 2025' కు అపూర్వ స్పందన**




రాజేంద్రనగర్ (ప్రశ్న న్యూ స్) భారత్ నుంచి క్రికెట్లో ప్రపంచ చాంపియన్లు వచ్చినట్టే, బాడీబిల్డింగ్లో కూడా ప్రపంచ ఛాంపియన్లు రావాలని సినీ నటుడు అల్లు శిరీష్ కోరారు. శంషాబాద్లోని ఎస్ఆర్ క్లాసిక్ కన్వెన్షన్ సెంటర్ వేదికగా జరిగిన అతిపెద్ద సహజ శరీర దారుఢ్య పోటీలు 'డెక్కన్ అప్రైజింగ్ 2025' కు అపూర్వ స్పందన లభించింది. రెండు రోజుల పాటు జరిగిన ఈ పోటీలు ఆదివారం ముగిశాయి. ముఖ్య అతిథిగా



విచ్చేసిన అల్లు శిరీష్ మాట్లాడుతూ నా సోషల్ మీడియా పోస్టుల ద్వారా ఫిట్నెస్ అభిమానిగా చాలామందికి తెలుసన్నారు. అన్ని ఫిట్నెస్ వేదికలలో ఎంతో ఇష్టమైనది ఈ ఐసీఎన్ అన్నారు. భారత్లో బాడీ బిల్డింగ్ అనగానే స్టెరాయిడ్ తో బాడీ బిల్డ్ చేస్తారన్న అపోహ ఉందన్నారు. కానీ ఐసీఎన్ మాత్రం దీనికి విరుద్ధంగా నిలుస్తుందన్నారు. ఇది ప్రపంచవ్యాప్త సహజ బాడీబిల్డింగ్ పోటీ అన్నారు. ఒలింపిక్ క్రీడాకారులను పరీక్షించే వరల్డ్ యాంటీ డోపింగ్ ఏజెన్సీ ద్వారానే క్రీడాకారులను పరీక్షించనున్నారని తెలిపారు. తద్వారా విజయం ఏళ్ల తరబడి కృషి, క్రమశిక్షణ, అంకితభావానికి ఫలితంగా వస్తుందన్నారు. సహజ బాడీబిల్డింగ్ పట్ల నా ఆసక్తి మళ్లీ పెరిగిందన్నారు. నా ట్రైనర్ తరుణ్.. ఆయన ఒక ఐసీఎన్ అథ్లెట్ అన్నారు. గత ఏడాది నుంచి ఆయన మార్గదర్శకత్వంలో మళ్లీ నా శరీరాన్ని తీర్చిదిద్దుకోగలిగానని చెప్పారు. నిజమైన ఫిట్నెస్ అనేది ఎలాంటి షార్ట్కట్లు లేకుండా సాధించవచ్చనే నమ్మకం కలిగిందన్నారు. హైదరాబాద్లోనే 450కి పైగా ఐసీఎన్ అథ్లెట్లు ఉన్నారంటే ఆశ్చర్యకరంగా ఉందన్నారు. ఈ సహజ బాడీబిల్డింగ్ కమ్యూనిటీ నిరంతరం విస్తరిస్తూ ముందుకు వెళ్లాలని ఆకాంక్షించారు. యువతకు నా విజ్ఞప్తి ఒక్కటే.. శరీరాన్ని తీర్చిదిద్దుకోవడానికి స్టెరాయిడ్లు అవసరం లేదన్నారు. సరైన ఆహారం, సరైన ట్రైనర్ మార్గదర్శకత్వం, నిరంతర క్రమశిక్షణ ఉంటే అద్భుతమైన శరీరాకృతిని సాధించవచ్చన్నారు. షార్ట్కట్లు ఆరోగ్యానికి హానికరమన్నారు. ఆరోగ్యం విషయంలోఎట్టి పరిస్థితుల్లోనూ రాజీపడ వద్దన్నారు. తెలుగు రాష్ట్ర ప్రభుత్వాలకు నా మనవి ఒక్కటే.. బాడీబిల్డింగ్ను అధికారికంగా గుర్తించాలన్నారు. క్రీడాకారులకు స్పాన్సర్షిప్పు అందించాలన్నారు. ఎందుకంటే, బాడీబిల్డింగ్, పవర్లిఫ్టింగ్ క్రీడలు ఒలింపిక్స్లో గుర్తింపు పొందిన క్రీడలు అన్నారు. ఈ గుర్తింపు కూడా లేని క్రికెట్కే మన దేశంలో ఎంత ప్రాధాన్యం ఉందో అందరికీ తెలుసన్నారు. భారతదేశంలో బాడీబిల్డింగ్ తగిన గుర్తింపును లేకపోయినా, ప్రపంచ స్థాయిలో మంచి గుర్తింపు ఉందన్నారు. క్రీడాకారులకు గౌరవంతో పాటు ప్రైజ్ మనీ కూడా లభిస్తుందన్నారు. రెండు రోజుల పాటు అత్యంత ఉత్సాహంగా ఈ పోటీలు జరిగాయి. ప్రపంచవ్యాప్తంగా ఈ ఏడాది జరిగిన 70కు పైగా ఐసీఎన్ పోటీలలో ఇది అతి పెద్దదిగా నిలిచింది. ఈ ఈవెంట్కు వెల్వర్స్ ప్రెజెంటింగ్ పార్ట్నర్గా వ్యవహరించింది. దేశ, విదేశాల నుంచి వచ్చిన నాలుగు వందల మందికి పైగా క్రీడాకారులు ఈ పోటీలలో పాల్గొన్నారు. విభిన్న వయస్సు, వివిధ విభాగాలకు చెందిన వారు ఈ పోటీలో తమ ప్రతిభను ప్రదర్శించారు. బాడీబిల్డింగ్, ఫిట్ఫ్యాషన్, ఫిట్నెస్ మోడలింగ్, ట్రాన్స్ఫర్మేషన్ ఛాలెంజ్లలో పోటీ పడ్డారు. సినీ నటుడు అల్లు శిరీష్ ప్రత్యేక అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఐసీఎన్



ఇండియా, ఐసీఎన్ యూఏఈ అధ్యక్షుడు, డెక్కన్ అప్రైజింగ్ 2025 నిర్వాహకులు జే ఆచార్య మాట్లాడుతూ ఐసీఎన్ ప్రపంచంలోనే అతిపెద్ద సహజ ఫిట్నెస్, సహజ ఫిట్ఫ్యాషన్, సహజ బాడీబిల్డింగ్ వేదిక అన్నారు. క్రీడాకారుల సమాజానికి మద్దతు ఇవ్వడమే తమ లక్ష్యమన్నారు. మానిషి సామర్థ్యాన్ని గరిష్టమాకు ప్రత్యేకత ఇచ్చే అంశం మా డ్రగ్ టెస్టింగ్ విధానం అన్నారు. పాలీగ్రాఫ్ టెస్టింగ్, వరల్డ్ యాంటీ డోపింగ్ ఏజెన్సీ ప్రోటోకాల్ ప్రకారం టెస్టులు నిర్వహిస్తామని చెప్పారు. మూత్ర నమూనాలు సేకరించి అమెరికాకు పంపించి టెస్టింగ్ చేయిస్తామన్నారు. సహజ ఫిట్నెస్, సహజ ఆరోగ్యాన్ని ప్రోత్సహిస్తున్నామని తెలిపారు. భారతదేశాన్ని 'మక్కా ఆఫ్ నేచరల్ ఫిట్నెస్'గా నిలబెట్టడమే మా లక్ష్యమన్నారు. హైదరాబాద్కు ప్రపంచ ప్రమాణాలతో మాదకద్రవ్య రహిత ఫిట్నెస్ పోటీలను తీసుకు వస్తున్నామని చెప్పారు. అథ్లెట్లకు అంకితభావం, అభిరుచిని ప్రదర్శించడానికి అవకాశం కల్పిస్తూ.. కొత్త తరాన్ని ప్రేరేపించనున్నామని తెలిపారు. హైదరాబాద్లో సహజ ఫిట్నెస్, ఫిట్ఫ్యాషన్, బాడీ బిల్డింగ్లో అద్భుతమైన ప్రతిభ ఉందన్నారు. ఈసారి 400 మందికి పైగా వ్యక్తిగత అథ్లెట్లు పోటీపడుతున్నారని చెప్పారు. 950 పైగా ఎంట్రీలు వచ్చాయన్నారు. దీంతో 'డెక్కన్ అప్రైజింగ్ 2025' మా ఫెడరేషన్లో ఈ ఏడాది ప్రపంచవ్యాప్తంగా నిర్వహించిన 70కి పైగా ఈవెంట్లలోనే అతి పెద్దదిగా నిలవనుందన్నారు. ఇది సహజంగా డ్రగ్-ఫ్రీగా ఎలాంటి మందులు వాడకుండా నిర్వహించబడటం చాలా ముఖ్యమైన విషయం అన్నారు. భారత ప్రజలు ఆరోగ్యంగా, ఫిట్గా ఉండటానికి, డ్రగ్-ఫ్రీ క్రీడలను ప్రోత్సహించడానికి ఇది అత్యవసరమన్నారు. ఇది అంతర్జాతీయ స్థాయి పోటీ కావడంతో త్వరలో భారత ప్రతిభను బాలీ, దుబాయ్, ఆస్ట్రేలియా, న్యూజీలాండ్, యూరప్ మొత్తం, ఫ్రాన్స్, ఇటలీ, బెల్జియం వంటి దేశాలకు తీసుకెళ్తామన్నారు. ఈ సందర్భంగా ఐసీఎన్ ఇండియా హెడ్ జడ్జి జోయ్ కాంట్లిన్ మాట్లాడుతూ భారతదేశంలో సహజ ఫిట్నెస్, సహజ ఫిట్ఫ్యాషన్, సహజ బాడీ బిల్డింగ్ పోటీలు గత కొన్నేళ్లుగా విపరీతంగా జరుగుతున్నాయన్నారు. ఈ పోటీ ముఖ్య లక్ష్యం చిన్న వయస్సులో సహజ, డ్రగ్-రహిత ఫిట్నెస్ విలువలను అలవాటు చేయడమన్నారు. తద్వారా ఆ అలవాటు జీవితాంతం కొనసాగుతుందన్నారు. ఈ రోజులలో పిల్లలు డిజిటల్ పరికరాలపై అధికంగా మునిగిపోతున్నారని పేర్కొన్నారు. దీంతో చిన్న వయసులోనే ఊబకాయం, టైప్ 2 డయాబెటీస్ కు గురవుతున్నారని చెప్పారు. ఇలాంటి వేదిక వాళ్లకు ఆరోగ్యకరమైన జీవనశైలిని అనుసరించే అవకాశం కల్పిస్తుందని తెలిపారు.ఈ సందర్భంగా వెల్వర్స్ సహ వ్యవస్థాపకుడు ఆదిత్య మాట్లాడుతూ ఒక స్పోర్ట్స్ న్యూట్రిషన్ బ్రాండ్గా భారతదేశంలో సహజ బాడీ బిల్డింగ్కి ఒక సమగ్ర ఎకోసిస్టమ్ను నిర్మించడానికి ఐసీఎన్తో భాగస్వామ్యం కలిగి ఉన్నామన్నారు. డెక్కన్ అప్రైజింగ్ 2025కు మేమే టైటిల్ స్పాన్సర్లు అన్నారు. ఐసీఎన్ పోటీలలో పాల్గొనే అథ్లెట్ల సంఖ్య ప్రతి సంవత్సరం పెరుగుతోందన్నారు. మా లక్ష్యం భారతదేశంలో సహజ బాడీ బిల్డింగ్ను సమగ్రంగా ప్రోత్సహించడం, ఈ రంగంలో దేశం గ్లోబల్ స్థాయిలో గుర్తింపు పొందేలా చేయడమన్నారు. ఐసీఎన్ గురించి ఐసీఎన్ (ఐ కాంపిట్ నేచరల్)ను 1991లో ఆస్ట్రేలియాలో వేన్ మెక్డొనాల్డ్ స్థాపించారు. మాదకద్రవ్య రహిత ఫిట్నెస్, బాడీబిల్డింగ్కు ప్రపంచంలోనే అతిపెద్ద ఫెడరేషన్. ఇది ప్రస్తుతం 90కి పైగా దేశాల్లో కార్యకలాపాలు నిర్వహిస్తుంది. 30,000 మందికి పైగా అథ్లెట్ల సమాజాన్ని కలిగి ఉంది.

'మాదకద్రవ్య రహిత పోటీలకు అంకితం' అనే నినాదంతో ఐసీఎన్ ఫిట్నెస్ మోడలింగ్, బాడీబిల్డింగ్లో న్యాయం, నిజాయితీ, అవకాశాలకు ప్రతీకగా నిలుస్తోంది.ఐసీఎన్ ఇండియా గురించి ఐసీఎన్ ఇండియా ప్రపంచవ్యాప్తంగా వేగంగా అభివృద్ధి చెందుతున్న నేచరల్ ఫిట్నెస్ ఫెడరేషన్లలో ఒకటి. ఇది ప్రస్తుతం బెంగళూరు, గోవా, హైదరాబాద్, ఢిల్లీ, ముంబై, చెన్నై, సూరత్ తదితర పట్టణాల్లో విస్తరించుకుంటోంది. ఫిట్నెస్ సంస్కృతిని మరింత విస్తృతంగా అందుబాటులోకి తేవడానికి మామ్స్ డివిజన్ వంటి ప్రత్యేక విభాగాలను ప్రవేశపెట్టింది. త్వరలోనే పిల్లల పోటీలు (కిడ్స్ కాంపిటిషన్స్) కూడా ప్రారంభించేందుకు ప్రణాళికలు రూపొందిస్తోంది అన్నారు.

# శ్రీనగర్ కాలనీలో ఓపెన్ జిమ్ ను ఏర్పాటు చేయండి: దండు సంతోష్

ఉప్పల్ ( ప్రశ్న న్యూస్) శ్రీ నగర్ కాలనీలో ఓపెన్ జిమ్ ను ఏర్పాటు చేయాలని రామంతపూర్ డివిజన్ కార్పొరేటర్ బండారి శ్రీవాణి వెంకట్ రావు కు శ్రీనగర్ కాలనీ యూత్ అసోసియేషన్ అధ్యక్షులు దండు సంతోష్, ఉప్పల్ నియోజకవర్గం బిజెపి సీనియర్ నాయకులు వేముల వెంకట్ రెడ్డి వినతి పత్రాన్ని అందించారు. ఈ సందర్భంగా సంతోష్ మాట్లాడుతూ ఆరోగ్యమే మహాభాగ్యం అన్నట్టు ప్రతి ఒక్కరం రోజు వ్యాయామం చేయాలని తప్పనిసరిగా ఉదయం సాయంత్రం వేళలు నడవడం ద్వారా ఆరోగ్యంగా ఉంటామని శ్రీనగర్ కాలనీ ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా ఓపెన్ జిమ్ ఏర్పాటు చేయాలని స్థానిక కార్పొరేటర్ కు వినతిపత్రం అందించామని సంతోష్ తెలిపారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ సానుకూలంగా స్పందించి జిహెచ్ఎంసి అధికారులతో మాట్లాడి ప్రజల సౌకర్యార్థం శ్రీనగర్ కాలనీలో ఓపెన్ జిమ్ ఏర్పాటు చేయిస్తానని కార్పొరేటర్ తెలిపారని సంతోష్ తెలిపారు.



# కానిస్టేబుళ్లే పీఆర్ఓలు

**- ప్రెస్ నోట్ రాయరాదు, సమాచారం ఇవ్వలేరు - కమిషనర్లకు,ఎస్పీలకు పీఆర్ఓలుగా సీనియర్ జర్నలిస్టుల్ని నియమించాలి**

**- చట్టపరమైన అవగాహన, కమ్యూనికేషన్ నైపుణ్యాల లోపంతో సమాచారం వికృత రూపంలో బయటకు వెళ్తోందని వాదన**



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** తెలంగాణ రాష్ట్ర రాజధాని హైదరాబాదు కమిషనరేట్ల తో సహా పలు జిల్లాల్లో జిల్లా పోలీస్ అధికారి (ఎస్పీ)ల పీఆర్ఓ బాధ్యతలు ప్రస్తుతం కొన్ని జిల్లాల్లో కానిస్టేబుల్ స్థాయి సిబ్బంది నిర్వహిస్తున్నందున, మీడియాకు వెళ్లే సమాచారం అసంపూర్ణంగా, అస్తవ్యస్తంగా సాంకేతికంగా తక్కువ స్థాయిలో ఉండటం వల్ల ప్రజలకు స్పష్టమైన సమాచారం చేరడం లేదని పలు జర్నలిస్టు సంఘాలు అభిప్రాయపడ్డాయి. "ఫోర్త్ ఎస్టేట్‌కు సరైన, సమగ్ర సమాచారం అందేలా చూడటం ప్రభుత్వ–పోలీసు యంత్రాంగం బాధ్యత. దీని కోసం పూర్తి స్థాయి జర్నలిజం ప్రావీణ్యం ఉన్న నిపుణుల్ని పీఆర్ఓలుగా పెట్టాలి" అని తెలంగాణ జర్నలిస్టుల సంక్షేమ సంఘం నాయకులతో పాటు పలు జర్నలిస్టు సంఘాలు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాయి. జర్నలిజం పైన కనీస అవగాహన లేని వాళ్ళు కూడా పిఆర్వోలుగా నియమించబడడంతో ఒక ప్రెస్ నోట్ కూడా రాయలేని పిఆర్ఓ లను నియమించి ఎవరికి ఉపయోగమని దానివల్ల జర్నలిస్టులకు తీవ్ర ఇబ్బందులు కలుగుతున్నాయని పేర్కొన్నారు. జర్నలిజం చదివి అనుభవం ఉన్నవాళ్లు చాలామంది ఉన్నారు వాళ్ళని అవుట్సోర్సింగ్ పద్ధతిలో నియమించుకుంటే సరైన సమాచారం ఇస్తారని పేర్కొన్నారు.

### సమస్య ఎక్కడుంది.?

జర్నలిస్టు సంఘాల అభిప్రాయం ప్రకారం, పీఆర్ఓలుగా ఉన్నవారిలో చాలామంది చట్టాలు,పోలీసు మాన్యువల్,దర్యాప్తు ప్రక్రియల సాంకేతిక పదజాలంపై సరైన పట్టు లేకపోవడం వల్ల సంఘటనల టైమ్‌లైన్, సెక్షన్లు, అధికారిక స్థితిగతులపై స్పష్టత రాకపోవటం,అత్యవసర పరిస్థితుల్లో (అక్సిడెంట్లు, లా %డ% ఆర్డర్, సైబర్ క్రైమ్) సమయోచిత బులెటిన్లు లేక ఆలస్యంగా వివరాలు రావటం, వాస్తవాల నిర్ధారణ (ఫ్యాక్ట్–చెక్) లోపించి అపార్థాలు పుట్టటం వంటి సమస్యలు ఎదురవుతున్నాయని కొంతమంది పిఆర్ఓ లు సమాచారం కోసం జర్నలిస్టులు ఎన్ని ఫోన్లు చేసినా ఎత్తరని అసలు అందుబాటులో ఉండరని వెల్లడించారు. దీని ప్రభావం మీడియా విశ్వసనీయతతో పాటు పోలీసుశాఖపై ప్రజల నమ్మకంపైనా పడుతోందని వాదిస్తున్నారు. గతంలో ప్రతి పోలీస్ స్టేషన్ లో జరిగిన సంఘటనలపై ప్రెస్ నోట్ లేదా ప్రెస్ మీట్ ఇచ్చేవారని ప్రస్తుతం పోలీసు శాఖలో ఈ పద్ధతి పూర్తిగా కనుమరుగైందని ఏదో ఒక పెద్ద సంఘటన అయితే తప్ప ప్రెస్ మీట్ పెట్టే పరిస్థితి లేకపోవడంతో సమాజానికి సరైన సమాచారం వెళ్లడం లేదు.

### ప్రతిపాదిత పరిష్కారం..

జర్నలిస్టు సంఘాలు ప్రభుత్వం ముందుంచిన కీలక సూచనలు ఇలా ఉన్నాయి. ఔట్‌సోర్సింగ్ ద్వారా నియామకాలు కమిషనరేట్లలో డిస్ట్రిక్ట్ ఎస్పీ కార్యాలయానికి పీఆర్ఓ/కమ్యూనికేషన్స్ ఆఫీసర్‌గా సీనియర్ జర్నలిజం చదివిన జర్నలిస్టులను కాంట్రాక్టు ఆధారంగా నియమించాలి.

### ప్రావీణ్య పరీక్షలు..

జర్నలిజం నేపథ్యంలో రాత, ఎడిటింగ్, న్యూస్‌రూమ్ వర్క్‌ఫ్లో, మీడియా నైతిక విలువలు, చట్టాల ప్రాథమిక అవగాహన (ఉదా: సంబంధిత క్రిమినల్ ఏర్పాటు చట్టాలు, సైబర్ నిబంధనలు)పై పరీక్షలు నిర్వహించి మెరిట్ ఆధారంగా ఎంపిక చేయాలి. జిల్లాల అవసరాన్ని బట్టి తెలుగు–ఆంగ్లంలో సులభంగా అర్థమయ్యే డైలీ బులెటిన్లు,ఇన్సిడెంట్ అప్‌డేట్లు, ప్రెస్ నోట్లు విడుదల చేసే బాధ్యత స్పష్టంగా నిర్వచించాలి.

### ట్రైనింగ్ - ప్రోటోకాల్..

ఎంపికైన పీఆర్ఓలకు పోలీస్ ప్రాసీజర్లు, డేటా ప్రైవసీ, మైనర్స్/సెన్సిటివ్ కేసుల రిపోర్టింగ్ గైడ్‌లైన్స్‌పై ప్రత్యేక శిక్షణ ఇవ్వాలి.

మానిటరింగ్ - బంచ్‌మార్క్స్ ప్రచురిత బులెటిన్ల సమయానుకూలత, ఖచ్చితత్వం, మీడియా ఫీడ్‌బ్యాక్ వంటి సూచికలతో పనితీరు అంచనా వేయాలి.

లైజన్ మోడల్.. ఎస్పీ కార్యాలయంలో ఒక పోలీస్ లైజన్ ఆఫీసర్ ఒక జర్నలిస్టు పీఆర్ఓ కలిసి పని చేసే 'హైబ్రిడ్' విధానం అమలు చేసి,ఆపరేషనల్ సమాచారం%–%పబ్లిక్ కమ్యూనికేషన్ మధ్య సమతౌల్యం పాటించాలి.

### సమగ్రత - ఖచ్చితత్వం..

కేసుల పురోగతిపై క్లియర్ టైమ్‌లైన్లు, సెక్షన్లు, అధికారిక స్థితి మీడియాకు స్పష్టంగా చేరుతుంది.

తప్పుడు ప్రచారాల నియంత్రణ వదంతులు, క్లిక్బైట్‌లను తగ్గించే వేగవంతమైన అధికారిక అప్‌డేట్లు అందుతాయి.

### పోలీసు-మీడియా సంబంధాలు బలోపేతం..

పరస్పర నమ్మకం పెరిగి చట్టసమ్మత సమాచార ప్రవాహం స్థిరపడుతుంది.పౌర విమర్శనాత్మక హక్కుకు తోడ్పాటు ప్రజలు నమ్మదగ్గ సమాచారంతో నిర్ణయాలు తీసుకునే అవకాశాలు మెరుగౌతాయి.

కానిస్టేబుల్ స్థాయి సిబ్బంది స్థానిక పరిస్థితులపై నేరాలమీద అవగాహన కలిగి ఉండటం కూడా వాస్తవమే, అందుకే సంఘాలు 'పూర్తి భర్తీ' కాకుండా, సహకార మోడల్ పోలీసు లైజన్‌తో కలిసి పనిచేసే జర్నలిస్టు పీఆర్ఓలనే వ్యవహారికంగా అనుకూలమని సూచిస్తున్నాయి. అంతేకాక, విచారణకు భంగం కలిగించకుండా విడుదల చేయగల/చేయరాని సమాచారం కోసం స్పష్టమైన ఎస్ఓపీలు ఉండాలని స్పష్టం చేస్తున్నారు.

### ప్రభుత్వాన్ని కోరేదేమిటి.?

- హోం శాఖ, డీజీపీ కార్యాలయం,ఐఅండ్‌పీఆర్ విభాగం ప్రతినిధులు, జర్నలిస్టు సంఘాలతో సంయుక్త కమిటీ ఏర్పాటు
- డ్రాఫ్ట్ గైడ్‌లైన్స్ తయారు చేసి జిల్లాల నుంచి అభిప్రాయాలు సేకరణ
- ఒకటి– రెండు జిల్లాల్లో పైలట్ ప్రాజెక్ట్ అమలు చేసి ఫలితాల ఆధారంగా రాష్ట్రవ్యాప్త రోల్‌అవుట్
- నియామకాల్లో మెరిట్, పారదర్శకత, కాంట్రాక్టు నిబంధనల్లో స్పష్టత కల్పించాలనే డిమాండ్
- జర్నలిస్టు సంఘాలు "సమాచార స్పష్టత ప్రజాస్వామ్య ఆరోగ్యం. నైపుణ్యంతో కూడిన పీఆర్ఓ వ్యవస్థ స్థాపనతో పోలీసు వ్యవస్థపై ప్రజల విశ్వాసం మరింత దృఢపడుతుంది" అని పేర్కొంటూ ఈ ప్రతిపాదనలను ప్రభుత్వం సానుకూలంగా పరిగణించాలని జర్నలిస్ట్ సంఘాలు కోరుతున్నాయి.

## గణేష్ మండపాలకు, దుర్గామాత మండపాలకు

# ఉచిత విద్యుత్

## చీఫ్ ఇంజనీర్, తెలంగాణ విద్యుత్ శాఖ

హైదరాబాద్(ప్రశ్న న్యూస్) ఉచిత విద్యుత్ ఆదేశాలు జారీ చేసిన తెలంగాణ విద్యుత్ శాఖ, టి జి ఎస్ పి డి సి ఎల్.తెలంగాణ వ్యాప్తంగా గణేష్ మండపాలకు 2025 ఆగస్టు 27 వ తేదీ నుండి 2025 సెప్టెంబర్ 6 వ తేదీ వరకు, దుర్గామాత మండపాలకు 2025 సెప్టెంబర్ 24 వ తేదీ నుండి 2025 అక్టోబర్ 2 వ తేదీ వరకు ఉచిత విద్యుత్ అందిస్తున్నట్టు తెలంగాణ విద్యుత్ శాఖ చీఫ్ ఇంజనీర్ ఆదేశాలను జారీచేశారు.భాగ్యనగర్ గణేష్ ఉత్సవ సమితి డిమాండ్ మేరకు తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా గణేష్ మండపాలకు, దుర్గామాత మండపాలకు ఉచిత విద్యుత్ ఇవ్వడానికి అంగీకరించిన రాష్ట్ర ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలిపారు.భక్తులు తగు జాగ్రత్తలు పాటిస్తూ మండపాల ఏర్పాట్లు చేయాలని తెలిపారు.

## పిల్లల ఆహార విషయంలో రాజీ వద్దు

# మన బిడ్డల లాగే చూడండి



శ్రీకాళహస్తి(ప్రశ్న న్యూస్) వసతి గృహంలో పిల్లలను మన బిడ్డలు లాగే చూడండి బొజ్జల బృందమ్మ హెచ్చరిక వసతి గృహాల్లో ఉన్న పిల్లలను మన పిల్లలు లాగే చూసుకోవాలే కానీ ఏదో వారికి వండామా వడ్డించామా అన్న ధోరణితో వ్యవహరిస్తే చర్యలు తప్పదని ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి మాతృమూర్తి బొజ్జల బృందమ్మ హెచ్చరించారు. ఆదివారం రేణుగుంట లోని బీసీ వసతిగృహంతో పాటు విమానాశ్రయంలో ఉన్న గురుకుల పాఠశాలలో కూడా ఆమె ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు.ఈ సందర్భంగా గురుకుల పాఠశాలలో విద్యార్థులకు వండిన ఆహారాన్ని పరిశీలించిన ఆమె ఆగ్రహం వ్యక్తం చేశారు. విద్యార్థుల విషయంలో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, రాష్ట్ర ప్రభుత్వం ఏమాత్రం రాజీ పడకుండా పరిపూర్ణమైన ఆరోగ్యకర ఉత్పత్తులను అందిస్తున్నాయని, అయితే నిర్వాహకులు నాణ్యతతో కూడిన వంట వండియడంలో ఎందుకు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని నిలదీశారు. మరొకమారు తాను ఇక్కడికి ఏదో ఒక రోజు తనిఖీకి వస్తానని అప్పుడు కూడా ఆహారం ఇలానే ఉంటే తీవ్రమైన చర్యలు తప్పదని హెచ్చరించారు.పిల్లలకు మంచి ఆహారం అందించడంలో కూటమి ప్రభుత్వం వెనకడుగు వేయదని తెలిపారు. ఈ కార్యక్రమంలో రేణిగుంట పట్టణ అధ్యక్షుడు మహబూబ్ బాషా, నాయకులు బాబు, రవి, కన్నన్ రెడ్డి, దినేష్, మేరీ, జయ సుమన్,తదితరులు పాల్గొన్నారు.

# జీతం ఇక్కడ.. వైద్యం అక్కడ

**ప్రభుత్వ వైద్యుల ప్రైవేటు మోజు**

**ప్రభుత్వ జీతం.. ప్రైవేట్ వైద్యం**

**విధుల్లోకి వస్తున్నారు**

**ప్రైవేట్ హాస్పిటల్ లో కనిపిస్తున్నారు..**

**అత్యవసర వైద్యం.. అందనంత దూరం..!**

**సర్కారీ జీతం తీసుకుంటున్నా.. వైద్యుల ధ్యాసంతా 'ప్రైవేటు'పైనే**







**నెల్లూరు బ్యూరో( ప్రశ్న న్యూస్ )** ప్రభుత్వ వైద్యులకు ప్రైవేట్ ప్రాక్టీస్ వ్యసనంగా మారిందన్న ఆరోపణలు వస్తున్నాయి. వైద్యో నారాయణ హరి అంటూ.. అలనాటి నుంచి డాక్టర్లను దైవంగా భావి స్తారు. మానవీయతకు మారుపేరుగా డాక్టర్లను అభి వర్ణిస్తారు. అలాంటి వైద్యులు తమ వృత్తి ధర్మాన్ని విస్మరిస్తూ మానవీయ కోణాలను చెరిపేస్తూ కాసుల కోసం కక్కుర్తి పడి వైద్య వృత్తిని పక్కా వ్యాపారంగా మార్చేస్తున్నట్లు ఆరోపణలు లేక పోలేదు.ప్రభుత్వ ఆసుపత్రులలో పేదలకు మెరుగైన వైద్య సేవలు అందించాలనే ఉన్నత ఆశయంతో, ప్రభుత్వం ఆసుపత్రులలో అన్ని మౌలిక వసతులు కల్పించడమే కాకుండా, ప్రజలకు ప్రభుత్వ వైద్యంపై నమ్మకం కలిగేలా వైద్యులు మరియు వైద్య సిబ్బంది వ్యవహరించాలని ఆకాంక్షిస్తోంది. అయితే, నాయుడుపేటలోని సామాజిక ఆరోగ్య కేంద్రంలో విధులు నిర్వహిస్తున్న కొందరు వైద్యులు ప్రభుత్వ ఆశయాలకు విరుద్ధంగా వ్యవహరిస్తూ, ప్రభుత్వ వైద్యాన్ని నిర్లక్ష్యం చేసి, ప్రైవేటు ప్రాక్టీసుకే ప్రాధాన్యతనిస్తున్నారు. "ప్రభుత్వ వైద్యం వద్దు, ప్రైవేటు ప్రాక్టీసే ముద్దు" అన్నట్లుగా వ్యవహరిస్తున్నారు. ఈ వారం ఆదివారం నాడు, పెళ్లకూరు మండలం చిలుకూరు జాతీయ రహదారిపై జరిగిన రెండు మోటార్ సైకిళ్ళ ఎదురెదురు ఢీకొన్న దుర్ఘటనలో చిలుకూరు వడ్డీపాలెం గ్రామానికి చెందిన చమర్తి కిష్టయ్య అనే వ్యక్తి దుర్మరణం చెందగా, తొట్టంబేడు మండలం కొమ్మనగుంట గ్రామానికి చెందిన రోశయ్య అనే వ్యక్తికి తీవ్ర గాయాలయ్యాయి. గాయపడిన రోశయ్యను చికిత్స నిమిత్తం నాయుడుపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అయితే, అక్కడ విధుల్లో ఉండి వైద్య సేవలు అందించాల్సిన వైద్యులు విధులకు గైర్హాజరై, తమ ప్రైవేటు ప్రాక్టీసులలో నిమగ్నమై ఉన్నారు. దీంతో, గాయపడిన రోశయ్యకు సకాలంలో చికిత్స అందక, బాధితుల కుటుంబ సభ్యులు తీవ్ర ఇబ్బందులకు గురయ్యారు. వైద్యుల కోసం గంటల తరబడి వేచి చూడాల్సిన దుస్థితి ఏర్పడింది. స్థానిక మీడియా ప్రతినిధులు ఆసుపత్రికి చేరుకుని, క్షతగాత్రుల వివరాలు సేకరిస్తున్నారనే సమాచారం అందుకున్న వైద్యుడు, ఆలస్యంగా తన కారులో ఆసుపత్రికి చేరుకుని, తూతూమంత్రంగా వైద్య సేవలు అందించారు. ఈ వైద్యుడు గతంలో కూడా ఇదే విధంగా వ్యవహరించి, ఆసుపత్రికి వచ్చిన రోగులకు ఇబ్బందులు కలిగించారనే ఆరోపణలు ఉన్నాయి. నాయుడుపేట సామాజిక ఆరోగ్య కేంద్రానికి ప్రతిరోజూ ప్రమాదంలో గాయపడిన వ్యక్తులు వస్తుంటారు. కొందరు వైద్యుల నిర్లక్ష్య వైఖరి కారణంగా, సకాలంలో వైద్య సేవలు అందిస్తున్న ఇతర వైద్యులకు కూడా చెడ్డపేరు వస్తోందని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ప్రైవేటు ప్రాక్టీసులో మునిగి తేలుతున్న ప్రభుత్వ వైద్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని, ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందేలా చూడాలని స్థానికులు అధికారులను కోరుతున్నారు. వైద్యులు తమ వృత్తి ధర్మాన్ని గుర్తుంచుకుని, ప్రజలకు సేవ చేయాలని, ప్రభుత్వ ఆసుపత్రులను నిర్లక్ష్యం చేయరాదని ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు. ప్రభుత్వం కూడా ఈ విషయంలో తక్షణమే స్పందించి, తగిన చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. ప్రజల ఆరోగ్యం విషయంలో ఎలాంటి నిర్లక్ష్యం పాటించరాదని, ప్రభుత్వ ఆసుపత్రులను మరింత సమర్థవంతంగా నిర్వహించాలని ప్రజలు అభిప్రాయపడుతున్నారు.

# మట్టి వ్యర్థాల చాటున కబ్జా

## పట్టించుకోని రెవెన్యూ అధికారులు



**శ్రీకాళహస్తి(ప్రశ్న న్యూస్)** కబ్జా రాయుళ్లు కొత్త తరహా పద్ధతుల్లో కబ్జాలు చేయడం ప్రారంభించారు. తొట్టంబేడులో కొత్తరకం కబ్జాలు శ్రీకాళహస్తి కి కూతవేటు దూరంలో ఉన్న తొట్టంబేడు రెవెన్యూ పరిధిలో ఈదులగుంట చెరువు సగభాగం కబ్జా కు గురైంది. అయితే మిగిలి ఉన్న కొద్ది భూ భాగం భూ బకాసురులు కొత్త రకం తరహాలో కబ్జాలు చేస్తున్నారు.ఇందులో భాగంగా ట్రాక్టర్లు సాయంతో మట్టి వ్యర్థాలను గుట్టల గుట్టలుగా నింపి కొద్ది రోజులు గడిచిన తర్వాత చదును చేయడానికి సిద్ధంగా ఉన్నారు.అయితే ఈ విషయంపై పత్రికల్లో వచ్చినప్పటికీ అధికారులు నిమ్మకు నీరుతున్నట్లు వ్యవహరిస్తున్నారు. మట్టి రోడ్డును ఆనుకొని భూ కబ్జాల పర్వం ప్రారంభమైంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం ఈ ఒక్క ప్లాటు మాత్రమే కాదు దాదాపు 20 ప్లాట్లు ఈ రోడ్డును హానికొని ఉన్న చెరువు భూ– భాగం మొత్తం కబ్జాకు గురవుతుందని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. జిల్లా స్థాయి అధికారులు ప్రజా ప్రతినిధులు ఈ కబ్జాను అడ్డుకొని ఈదుల గుంటలో మిగిలి ఉన్న చెరువును కాపాడాలని స్థానికులు కోరుతున్నారు.

Printed, Published & Owned by "Gouti Bala Sai Tilak" and Published at H.No : 8-2-293/82/10/80, Womens Co-operative Housing Society, Road No - 7, Jubilee Hills, Hyderabad - 500033, Telangana State. Printed at "Gowrish Offset Printers". H.No : 3-4-353, Barkatpura, Hyderabad-500027. Telangana State. Editor : "Vempati Vijay Kumar". "RNI No: TELTEL/2021/80267". Email : prajaprashna@gmail.com. Cell No : 9494055588